RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



12 జూన్ 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:11

# కాళేశ్వరం విచారణకు హాజరైన కేసీఆర్

## 50 నిమిషాల పాటు వన్ టూ వన్ ప్రశ్నలు



హైదరాబాద్, జూన్ 11 కాళేశ్వరంపై మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ విచారణ ముగిసింది. కేసీఆర్‌ను వన్ టు వన్ విచారించిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. పలు కీలక వివరాలను అడిగి తెలుసుకుంది. మధ్యాహ్నం 12గంటలకు మొదలైన కేసీఆర్ విచారణ.. 50 నిమిషాల పాటు కొనసాగింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై కేసీఆర్‌కు కమిషన్ పలు కీలక ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంలో మాజీ సీఎం కేసీఆర్ విచారణ పూర్తి అయింది. దాదాపు 50 నిమిషాల పాటు ఈ ఆయన్ని కమిషన్ విచారించింది. అనుమానం ఉన్న వివిధ అంశాలపై ప్రశ్నించింది. ఉదయం 11 గంటలకు బీఆర్కే భవన్‌లో జరిగే పీసీ ఘోష్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. ఆయన్ని కమిటీ హాల్‌లోకి తీసుకెళ్తే తనకు వేరుగా విచారించాలని రిక్వస్ట్ చేశారు కేసీఆర్. ఆయన అభ్యర్థనను ఘోష్ అంగీకరించారు. మిగతా నాయకులను బయటకు పంపేశారు. కేసీఆర్‌ను ఓ రూమ్‌లో ఉంచి ప్రశ్నలు అడిగినట్టు సమాచారం అందుతోంది. జలుబు ఉందని అందుకే తాను గట్టిగా మాట్లాడలేనని కేసీఆర్ చెప్పారని సమాచారం. ఎక్కువ మంది ఉన్న హాల్‌లో విచారిస్తే తన మాట సరిగా వినిపించకపోవచ్చని కూడా వివరించారు. ఆయన అభ్యర్థనను మన్నించిన పీసీఘోష్ కమిషన్ ఒంటరిగా ప్రత్యేక రూమ్‌లో విచారించేందుకు ఓకే చెప్పింది. విచారణ సందర్భంగా తన వెంట తెచ్చుకున్న కీలకమైన డాక్యుమెంట్స్‌ను కూడా కేసీఆర్ అధికారులకు వివరించారని తెలుస్తోంది. విచారణ అనంతరం కేసీఆర్ మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. కారు డోరులో నిలబడి.. కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేశారు. నేరుగా హైదరాదాద్ లోని బీఆర్కే భవన్ నుంచి ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కు కేసీఆర్ పయనమయ్యారు. కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికే అనుమతిచ్చిన కమిషన్.. మాజీమంత్రులు, ఎమ్మెల్యేలను బయటకు పంపించారు. కోర్టు హాల్‌లో కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతించింది. విచారణలో జస్టిస్ ఘోష్, కమిషన్ కార్యదర్శి మురళీధర్ కలిసి కేసీఆర్ ను ప్రశ్నించారు. కాగా.. బీఆర్కే భవన్‌లో విచారణకు హాజరైన రెండో మాజీ సీఎంగా కేసీఆర్ నిలిచారు. గతంలో జస్టిస్ శ్రీరాములు కమిషన్ ముందు దివంగత మాజీ సీఎం ఎన్టీఆర్ హాజరయ్యారు. మల్లెల బాజ్జీపై హత్యాయత్నం కేసులో విచారణను ఎదుర్కొన్నారు ఎన్టీఆర్.. మాజీ సీఎం హోదాలో ఎన్టీఆర్ తర్వాత? ఃఖీఐ భవన్‌లో న్యాయవిచారణ ఎదుర్కొన్న రెండో సీఎంగా కేసీఆర్ నిలిచారు. మొదట ఓపెన్ కోర్టులో కేసీఆర్ బహిరంగ విచారణ జరుగుతుందని అంతా భావించినా? ఆరోగ్యరీత్యా వన్ టు వన్ విచారణ కోరారు కేసీఆర్. ఆయన విజ్ఞప్తిని అంగీకరించిన జస్టిస్ ఘోష్ కమిషన్? కేసీఆర్‌తో పాటు లోపలికి 9 మందికి అనుమతించింది. అయితే, చివరగా హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, పద్మా రావు గౌడ్, బండారి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలకు లోపలికి అనుమతించారు. ఇక, కాంగ్రెస్ సర్కార్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు ఃఖీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖఖీ.. కాళేశ్వరం తెలంగాణలో కాకుండా.. ఇంకెక్కడ కట్టినా కేసీఆర్‌కు అత్యున్నత పురస్కారం దక్కేదన్నారు కేటీఆర్. చిల్లర రాజకీయాలు చేసే పార్టీలు ఉన్నచోట కాకుండా, ఇంకెక్కడైనా కడితే.. గొప్ప గౌరవం దక్కేదన్నారు. తెలంగాణను కోటి ఎకరాల మాగాణిగా మార్చేందుకు ప్రయత్నించిన కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు రాజకీయకుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. కమిషన్ విచారణలో నిజాలన్నీ నిగ్గుతేలుతాయన్న కేటీఆర్.. ఈ పార్టీలకు ప్రజలకు తగిన బుద్ధి చెబుతాయని స్పష్టం చేశారు. మొత్తానికి కాళేశ్వరం కమిషన్ విచారణలో చివరి ఘట్టం ముగిసినట్టు కనిపిస్తోంది. ఇప్పటి వరకు 114 మందిని విచారించిన కమిషన్ 115వ వ్యక్తిగా కేసీఆర్‌ను ప్రశ్నించింది. ప్పటికే హరీష్ రావు, ఈటలను విచారించిన కమిషన్ .. కేసీఆర్‌ను కూడా విచారించడంతో? జస్టిస్ ఘోష్ కమిషన్ టాస్క్ కంప్లీట్ అయినట్టు తెలుస్తోంది. జులై నెలాఖరుతో గడువు ముగుస్తుండటంతో.. ఇక కమిషన్ కమిషన్ తుది నివేదిక ఇచ్చే అవకాశం ఉంది. కరెక్టుగా 11గంటలకు బీఆర్కే భవన్‌కు చేరుకున్నారు కేసీఆర్.. పదిగంటల తర్వాత ఎర్రవల్లి వ్యవసాయక్షేత్రం నుంచి బయల్దేరిని కేసీఆర్? భారీ కాన్వాయ్‌గా హైదరాబాద్ బయలు దేరగా, ఆయనకు మద్దతుగా గులాబీ దండు వెంట నడిచింది. 12గంటలకు విచారణ ప్రారంభం కాగా? సరిగ్గా ఒక గంటల తర్వాత? బీఆర్కే భవన్ వెలుపలకు వచ్చారు. ఇక, కేసీఆర్ విచారణ సందర్భంగా? ఆసక్తికర పరిణామం జరిగింది. ఇటీవల తండ్రికి లేఖరాసి వివాదం రేపిన ఎమ్మెల్సీ కవిత? తొలిసారిగా కేసీఆర్‌ను కలిశారు. భర్తతో కలిసి ఎర్రవెల్లి ఫామ్‌హౌస్‌కి వెళ్లిన ఎమ్మెల్సీ కవిత కేసీఆర్‌ను కలిశారు. ఇప్పటికే కేసీఆర్‌కి నోటీసులు నిరసిస్తూ ఇందిరాపార్క్ దగ్గర ధర్నాచేసిన కవిత..ఇవాళ ఫామ్‌హౌస్‌కి వెళ్లి కేసీఆర్‌ను కలవడం ఆసక్తి రేపుతోంది.

### పల్లా రాజేశ్వర రెడ్డికి పరామర్శ

విచారణ అనంతరం కేసీఆర్ నేరుగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించేందుకు ఆసుపత్రికి వెళ్లారు. ఉదయం ఎర్రవల్లి ఫామ్ హౌస్‌లో బాత్రూమ్‌లో రాజేశ్వర్‌రెడ్డి జారిపడ్డారు. ఈ ఘటనలో ఆయన కాలు విరిగినట్టు తెలుస్తోంది. వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే ఆయన్ని కవిత పరామర్శించి వచ్చారు. విచారణ అనంతరం కేసీఆర్ ఆసుపత్రికి వెళ్లారు. రాజేశ్వర్‌రెడ్డిని పరామర్శించారు.

# ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం

*గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ*

*తమపై ఉన్న నమ్మకం వల్లే... ఈ కార్యక్రమానికి విశేష స్పందన అంటూ ఉద్ఘాటన*



హైదరాబాద్, ప్రజా ప్రభుత్వంలోనే ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయని తెలంగాణ రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని గాంధీ భవన్ లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖ హాజరయ్యారు. సామాన్య ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై మంత్రి సురేఖకి పలు సమస్యలపై దరఖాస్తులు, ఫిర్యాదులు అందజేశారు. దాదాపు 110 సమస్యలు మంత్రి దృష్టికి వచ్చాయి. వాటిని ఆమె అక్కడికక్కడే పరిష్కరించారు. అనంతరం ఆమె మీడియా మాట్లాడుతూ... తమపై, తమ ప్రభుత్వంపై ఉన్న నమ్మకం వల్లే... ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తుందని మంత్రి సురేఖ ఉద్ఘాటించారు. ప్రధానంగా ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, ఫించన్లు, రాజీవ్ యువ వికాసం, రెవెన్యూ, తదితర సమస్యలపై ప్రజలు దరఖాస్తులు వచ్చినట్టు చెప్పారు. దరఖాస్తులకు స్వీకరించినప్పుడు మంత్రి సురేఖ ప్రజలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరంగల్, సిద్దిపేట, సంగారెడ్డి, హైదరాబాద్ అధికారులతో పాటు ఇతర పోలీసు అధికారులకు వెంటనే ఫోన్ చేసి వాటిని పరిష్కరించాలని మంత్రి ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 110 దరఖాస్తులను మంత్రి ప్రజల నుంచి స్వీకరించగా, అందులో దాదాపు అన్ని సమస్యలు మంత్రి పరిష్కరించారు. ప్రజా ప్రభుత్వం ప్రజల కోసమే ఉన్నదని మంత్రి సురేఖ వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం... ప్రజల ఆకాంక్షల మేరకు నడుచుకుంటుందన్నారు. రాష్ట్ర ప్రజలిచ్చిన ఈ అవకాశాన్ని తాము సద్వినియోగం చేసుకుంటున్నామని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ అందరి సమస్యలు పరిష్కరిస్తూ ముందుకు పోతున్నారని... తాము గత పాలకుల్లా నిరంకుశంతో ఉండబోమని చెప్పారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్యయుతంగా వ్యవరిస్తుందని, మహాత్మా జ్యోతిబాపూలే భవన్ తో పాటు జిల్లాల్లో ప్రజా వాణి ద్వారా ప్రజల వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులు స్వీకరించిట్టు చెప్పారు.

**ఎరువుల కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల**

వార్తా 2 లో

# భూ భారతి చట్టం ద్వారా ప్రతి ఒక్కరికి న్యాయం. అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా బలం) జూన్ 11** : రాష్ట్రంలోని నిరుపేద రైతుల భూ సమస్యలను పరిష్కరించడానికే రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని, ఈ చట్టం ద్వారా ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

బుధవారం గోవిందరావుపేట మండల కేంద్రం లోని రైతు వైదిక లో మంత్రి సీతక్కతో పాటు ఎంపీ బలరాం నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, ఎస్పీ డాక్టర్ శబరీష్ పాల్గొన్న కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని భూభారతి చట్టం రెవిన్యూ అవగాహన సదస్సు నిర్వహించారు.

భూ సమస్యల గురించి రైతులను మంత్రి అడిగి తెలుసుకున్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు తెచ్చిన ధరణి చట్టంతో రైతులు అనేక ఇబ్బందులకు గురయ్యారని, పేద రైతులకు న్యాయం జరగకుండా పెద్ద రైతులకు న్యాయం జరిగిందని అన్నారు. నూతనంగా ప్రవేశపెట్టిన ఈ చట్టంలో ప్రతి సమస్యను పరిష్కరించడానికి వీలు కల్పించడం జరిగిందని, అర్హులైన వారందరికీ అండగా ఉండేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. ప్రతి రైతుకు న్యాయం చేయడానికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని, అధికారులు తప్పు చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ వ్యవసాయం సాగు చేసుకుంటున్న ప్రతి రైతుకు పట్టాలు అందించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అనేక అంశాలతో భూ భారతి చట్టాన్ని పొందుపరిచారని, చట్టం అమలుపై రాష్ట్రంలోని నాలుగు మండలాలను పైలెట్ ప్రాజెక్టులుగా తీసుకొని విజయవంతం చేశారని అన్నారు. రాష్ట్రంలోని రైతులందరికీ భూములపై హక్కులు పొందడానికి చట్టం ఎంతగానో దోదపడుతుందని అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, రైతులు సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# నాగలి దున్నిన మంత్రి పొన్నం ప్రభాకర్..



**హుస్నాబాద్ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి:** హుస్నాబాద్ నియోజకవర్గం పందిళ్ళ గ్రామంలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా నాగలి దున్నిన మంత్రి పొన్నం ప్రభాకర్..

పందిళ్ళ లో ఏరువాక సందర్భంగా మాందాటి వెంకట్ రెడ్డి పొలంలో ఎడ్ల తో నాగలి దున్ని రైతులతో కలిసి పెసర విత్తనాలు చల్లిన మంత్రి పొన్నం ప్రభాకర్ .

కార్యక్రమంలో పాల్గొన్న సిద్దిపేట గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, ఆర్డీవో,వ్యవసాయ శాఖ అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు

మంత్రి పొన్నం ప్రభాకర్

ఏరువాక పౌర్ణమి సందర్భంగా రైతు సోదరులకు శుభాకాంక్షలు

ఈరోజు రైతులు దుక్కి దున్ని విత్తనాలు వేస్తారు..

రైతులు ఒక్క గుంట కూడా బీడు లేకుండా వరి, మొక్కజొన్న , ఆయిల్ ఫాం ఇతర ఏదైనా పంటలు వేయాలి

రైతులు ఎక్కడ ఖాళీ జాగా బీడు లేకుండా చూడాలి

రైతులకు ప్రభుత్వం ఉచిత విద్యుత్, సాగునీరు, పెట్టుబడి సహాయం, మద్దతు ధర అందిస్తున్నాం.

రైతులకు ఏ ఇబ్బంది లేకుండా రైతుల సంక్షేమం కోసం కట్టుబడి ఉండే ప్రభుత్వం మాది

ఏరువాక పౌర్ణమి సందర్భంగా తెలంగాణ రైతాంగానికి శుభాకాంక్షలు..

ఈసారి మంచి వర్షాలు పాడి పంటలతో ఉండాలి తెలంగాణ రాష్ట్రం దేశంలో ఉత్పత్తులు ఎగుమతి చేసే రాష్ట్రంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్న..

అందుకు రైతుల శ్రమ ప్రకృతి సహకారం అవసరం..

హుస్నాబాద్ నియోజకవర్గం లో అన్ని రాజకీయ మిత్రులు అధికారులు ఎక్కడ ఖాళీ స్థలం లేకుండా చూసుకోవాలి

విత్తనాలు వేసుకునే శక్తి లేని వారికి మా కార్యాలయాన్ని సంప్రదించండి..

మేము విత్తనాలు అందిస్తాం..మీరు ఖాళీ జాగా లేకుండా పంటలు వేయాలి

మొన్ననే హుస్నాబాద్ లో మూడు రోజుల పాటు రైతు మహోత్సవం కార్యక్రమం జరిగింది.

ఈ ప్రాంత రైతాంగానికి వ్యవసాయ విధానాలు పద్ధతులు పై మూడు రోజుల కాన్ఫరెన్స్ జరిగింది..

పంటలు ,యాంత్రీకరణ తదితర అంశాలపై రైతులు అవగాహన చేసుకున్నారు..

రైతులు అందరికీ శుభాకాంక్షలు

ప్రజాబలం

12 జూన్ 2025 గురువారం

## సాగు ఇక ముందుకు సాగేనా?

ప్రపంచంలో సాగు విఫలించడం చేత ఏర్పడే ఆహార కొరత వల్ల సంభవించే కరువుల గురించి బైబిల్ వృత్తాంతాలు, భారతీయ సాహిత్యం, పురాతన గ్రంథాల్లో మనం వింటున్నాం. వీటిని ప్రాచీన ప్రజలు దైవిక శిక్షలుగా, పాప పరిణామాలుగా పరిగణించేవాళ్లు. ఇవి అప్పటి పౌరసమాజం జీవన విధానాన్ని ప్రభావితం చేసేవి. ఆధునిక ప్రపంచంలో కరువులకు అనేక కారణాలున్నాయి. అందులో ప్రధానంగా రాజకీయ ఉద్రిక్తతలు, ప్రకృతి వైపరీత్యాలు, ఆర్థిక అసమానతలు, వనరుల కోసం పోటీ లాంటివి కీలక విషయాలు. కాగా, వీటికి మించి, అంతర్రాష్ట్ర విచ్ఛిన్నాలు, చట్టపాలన లేకపోవడం, ఉగ్రవాద గ్రూపులు విస్తృతంగా పెరగడంతో యుద్ధాలు, సాయుధ పోరాటాలు కరువులకు దారితీస్తున్నాయి. అయితే, ఆధునిక ప్రపంచంలో యుద్ధాలు, సాయుధ పోరాటాల స్వభావం గణనీయంగా మారిపోయింది. సాంకేతిక పురోగతి వల్ల ప్రాణాంతక ఆయుధాలు, సైబర్ దాడులు, డ్రోన్ లాంటి ఆయుధీకరణతోపాటు జీవాయుధాలు వినియోగంతో యుద్ధాల లక్ష్యాలు మారిపోయాయి. బయోటెర్రరిజంతో మానవులు, పశువులు, పంటలకు హాని కలిగించడానికి లేదా చంపడానికి ఉపయోగించే విషపూరిత పదార్థాలు లేదా వ్యాధులు వ్యాప్తి చేసి దేశ ఆర్థిక పరిస్థితులను దెబ్బతీసి దేశాన్ని కరువులోకి నెట్టే ప్రమాదం ఉంది. వ్యవసాయాన్ని నాశనం చేయడానికి జీవసంబంధమైన ఏజెంట్లను ఉద్దేశపూర్వకంగా ఉపయోగించడాన్ని 'ఆగ్రో టెర్రరిజం/ వ్యవసాయ ఉగ్రవాదం' అని పిలుస్తారు.ఇటీవల ఒక చైనా పరిశోధకుడు ప్రమాదకరమైన పంటలను నాశనం చేసే శిలీంధ్రాన్ని అమెరికాలోకి అక్రమంగా రవాణా చేసేందుకు ప్రయత్నస్తుండగా పట్టుబడంతో వ్యవసాయ- ఉగ్రవాదం మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఉగ్రవాదం, ఆర్థిక పోటీ మారుతున్న నేపథ్యంలో వ్యవసాయంపై దాడులు పెరిగే ప్రమాదం ఉంది. దేశంలో సాగు చేస్తున్న పంటలను లక్ష్యంగా చేసుకొని పంటలను తీవ్ర నష్టానికి గురి చేయడానికి దీనిని ఉపయోగించవచ్చు. వ్యవసాయ ఉగ్రవాదంతో వ్యవసాయ రంగంపై ( %ఖస్త్రతీఅఎబశ్రీబతీఖశ్రీ ఎవషీశీతీ%) ప్రత్యక్ష లేదా పరోక్షంగా దాడుల చేసి దేశ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడానికి పన్నాగాలు పడే అవకాశం ఉంది. ఆగ్రో టెర్రరిజం అన్నది ప్రపంచంలో కొత్త కాదు పురాతన కాలం నుండి అంటు సూక్ష్మజీవులు లేదా జీవసంబంధమైన విష పదార్థాలను యుద్ధంల్లో ఉపయోగిచారు. 660 బిసి, అస్సిరియన్లు శత్రువుల నీటి వనరులను కలుషితం చేయడానికి రై ఎర్గోట్ (క్లావిసెప్స్ పర్పురియా) కలిగిన మైకోటాక్సిన్‌ను ఉపయోగించారు. 20వ శతాబ్దంలో, మొదటి ప్రపంచ యుద్ధం సమయంలో జర్మన్లు శత్రువుల గుర్రాలకు హాని కలిగించేందుకు గ్లాండర్‌లను (బురో?ల్డేరియా మల్లె), ఆంత్రాక్స్ (బాసిల్లస్ ఆంత్రాసిస్), ఆహార ధాన్యపు పంటలపై శిలీంధ్రాలను ఉపయోగించారని ఆరోపణలున్నాయి. రెండవ ప్రపంచా యుద్ధ సమయంలో మొదట్లో జపాన్‌లో వరి పంటను నాశనం చేయాలని అమెరికా ప్రణాళిక వేసిందని, కానీ తరువాత జపాన్‌ను లొంగిపోయేలా అణుబాంబును ఉపయోగించాలని నిర్ణయించుకుంది ఆరోపణలున్నాయి. వ్యవసాయమే జీవనాధారంగా ఉన్న మన దేశంలో సుమారుగా 156.06 మిలియన్ హెక్టార్ల వ్యవసాయ యోగ్యమైన భూమితో ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయ యోగ్యమైన భూమిని కలిగి ఉంది. దేశవ్యాప్తంగా మొత్తం పంట విస్తీర్ణం 219.16 మిలియన్ హెక్టార్ల (2022) కాగా, 2023-24లో దేశంలో మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తి 3322.98 లక్షల మెట్రిక్ టన్నులు. 2024- 25 ఆర్థిక సర్వే ప్రకారం, దేశ జనాభాలో సుమారుగా 45.8 శాతం ప్రజలు వ్యవసాయ రంగంమీద ఆధారపడి జీవనోపాధి కొనసాగిస్తున్నారు. అందువల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం వెన్నెముకగా నిలుస్తుంది. ఈ విధంగా సస్యశ్యామలంగా సాగుతున్న దేశ వ్యవసాయ రంగా అభివృద్ధికి అగ్రి టెర్రరిజం అనేది గొడ్డలి పెట్టువంటిది.

మానవ ఆరోగ్యానికి హాని కల్గించే బయోవార్ కంటే వ్యవసాయ ఉగ్రవాదం అమలు చేయడానికి చాలా సులభం. ఎందుకంటే శత్రువుల లక్షాలైనా వ్యవసాయ భూములు విస్తీర్ణంలో చాలా పెద్దవిగా, పేలవమైన నిఘా కలిగి ఉంటాయి. మన దేశంలో కేవలం వరి, గోధుమలు కలిపి దాదాపుగా 80 మిలియన్ల హెక్టర్లలో (2022 -23) పండిస్తున్నారు. ఈ విధంగా ఏక పంటల సంస్కృతి ఉన్న దేశంలో వ్యవసాయ ఉగ్రవాద కార్యకలాపాలకు మరింత సులభతరమవుతుంది. అంతేకాకుండా, పంటల్లో ఒకసారి స్థాపించబడిన వ్యాధి కారకాలు/ తెగుళ్లు నిర్మూలించడం కష్టం. ఫలితంగా వరుస పంటలపై తీవ్ర ప్రభావం చూపుతుంది. అదే విధంగా, భారతదేశం 15,106.7 కి.మీ భూ సరిహద్దును, ద్వీపభూభాగాలతో సహా 7,516.6 కి.మీ తీరప్రాంతాన్ని కలిగి వుండడం వల్ల వ్యవసాయ ఉగ్రవాదానికి పాల్పడడానికి మరింత సులభమవుతుంది. ఈ తరుణంలో దేశ వ్యవసాయ రంగాన్ని శత్రువు మూకల దాడులను నుండి కాపాడి దేశప్రజలకు సరిపడా ఆహార భద్రతా కల్పించడానికి సరైన జీవభద్రతా చాలా అవసరం. మన దేశంలో జీవభద్రతను కాపాడుకోవడానికి భారత వ్యవసాయ పరిశోధన మండలి (ఐసిఎఆర్), రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయాలు (ఎస్ఎయుఎస్), రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల వ్యవసాయ విభాగాలు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్‌జిఒఎస్), గుర్తింపు పొందిన ప్రైవేట్ సిబ్బంది మొదలైన అంతర్ -ప్రభుత్వ సంస్థల చేత అతిపెద్ద మొక్కల సంరక్షణ నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. డైరెక్టరేట్ ఆఫ్ ప్లాంట్ ప్రొటెక్షన్, క్వారంటైన్, స్టోరేజ్ (డిపిపిక్యూ %ఱ%ఎస్) అనేది భారతదేశ జాతీయ మొక్కల రక్షణ సంస్థ (ఎన్‌పిపిఒ), డిపిపిక్యూ %ఱ% ఎస్ ద్వారా దేశంలో సురక్షితమైన వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, ఫైటోసానిటరీ తనిఖీ, చికిత్స, ధ్రువీకరణ మొదలైన వ్యవసాయ వస్తువుల ఎగుమతికి సంబంధించిన అన్ని ఫైటోసానిటరీ బాధ్యతలను ఇది చేపడుతుంది.

అదే విధంగా, దేశంలో 'విధ్వంసక కీటకాలు %ఱ% తెగుళ్ల చట్టం- 1914 ద్వారా పంటలకు విధ్వంసం కలిగించే లేదా హాని కలిగించే కీటకాలు, శిలీంధ్రాలు లేదా ఇతర తెగులు ప్రవేశించకుండా నిరోధించడం. అంతేకాకుండా భారతదేశం ఎఫ్ఎఒ అంతర్జాతీయ మొక్కల రక్షణ సమావేశం (ఐపిపిసి)లో సంతకం చేసిన సభ్యదేశం. అందుకనుగుణంగా, ప్లాంట్ క్వారంటైన్ (భారతదేశంలోకి దిగుమతి నియంత్రణ) ఆర్డర్, 2003 ప్రకారం ద్వారా దేశం మొత్తం మీద 46 ఓడరేవులు, 24 విమానాశ్రయాలు, 24 ల్యాండ్ కస్టమ్ స్టేషన్లు సహా మొత్తం 94 ఎంట్రీ పాయింట్లతోపాటు, 77 ఇన్‌ల్యాండ్ కంటైనర్ డిపో/ కంటైనర్ ఫ్రైట్ స్టేషన్లు, 11 విదేశీ పోస్టాఫీసుల్లో మొక్కలు/ మొక్కల పదార్థాల ప్రవేశానికి నోటిఫై చేయబడ్డాయి. వీటి ద్వారా దేశంలోకి ఎగుమతి, దిగుమతి చేయబడుతున్న వ్యవసాయ ఉత్పత్తు ఫైటోసానిటరీ సర్టిఫికేషన్ కూడా అంతర్జాతీయ మొక్కల రక్షణ సమావేశం (ఐపిపిసి)- 1951 ప్రకారం చేపడుతున్నారు. అంతర్జాతీయ స్థాయిలో జీవసంబంధమైన ఆయుధాలను నియంత్రించడానికి బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్ (బిడబ్ల్యుసి) -1972 ఏర్పాటు చేయ్యబడింది. బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్ ప్రకారం సభ్యదేశాలు జీవాయుధాలను అభివృద్ధికి, ఉత్పత్తికి, నిల్వచేయడానికి, సంపాదించడానికి లేదా వాడకాన్ని సమగ్రవంతంగా నిషేధిస్తుంది. 2025 నాటికి, బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్‌లో 189 దేశాలు ఈ ఒప్పందాన్ని ఆమోదించాయి, దానికి కట్టుబడి ఉన్నాయి. భారతదేశం 1973లో బయోలాజికల్ వెపన్స్ కన్వెన్షన్‌పై సంతకం చేసి జీవ, విష ఆయుధాల అభివృద్ధి పూర్తిగా నిషేధించడానికి మద్దతు తెలిపింది. అయితే, ఈ ఒప్పందంపై సంతకం చేసినప్పటికీ, కొన్ని దేశాలు జీవసంబంధ ఆయుధ సామర్థ్యాలను అభివృద్ధి చేస్తూనే ఉన్నాయని ఆరోపణలున్నాయి, అందులో 1990ల ప్రారంభంలో సోవియట్ యూనియన్, 1980 లో ఇరాన్- ఇరాక్ యుద్ధం సమయంలో ప్రధాన ఆహార పంటలపై దాడి చేయడానికి వివిధ రకాల జీవసంబంధ ఆయుధ సామర్థ్యాలను కలిగి వున్నాయని అనేక రకాల కథనాలు వెల్లడించాయి. ఈ తరుణంలో వ్యవసాయ ఉగ్రవాదాన్ని నివారించడానికి నిఘా, భద్రత, బలమైన అత్యవసర ప్రతిస్పందనను అనుసంధానం చేసే బహుముఖ విధానం అవసరం. అందుకు దేశవ్యాప్తంగా వ్యాధి కారకాలు, తెగుళ్ల డేటాబేస్‌లను అభివృద్ధి చేసి స్పష్టమైన కమ్యూనికేషన్ విధానాల ద్వారా దేశంలోనే అన్ని ప్రవేశ ద్వారాలకు సమాచారాన్ని చేకూర్చి అధునాతన సాంకేతిక విధానాల చేత కఠినమైన పరిశుభ్రత ప్రోటోకాల్‌లను పాటించడం ద్వారా వ్యవసాయ ఉగ్రవాదాన్ని అరికట్టి దేశ వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవచ్చు.

# ఎరువుల కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రి తుమ్మల

**కేటాయించిన లక్ష్యానికన్న తక్కువగా సరఫరా చేసిన కంపెనీ ప్రతినిధులపై ఆగ్రహం**

**అన్ని మండలాల్లో రైతుల అవసరాల తగ్గట్టుగా ఎరువులు అందుబాటులో ఉంచుకోవాలి**

**జిల్లా వారిగా కేటాయించిన ఎరువులను, ఆ జిల్లాలలోనే పంపిణీ చేసేలా కంపెనీలు జాగ్రత్త వహించాలి**

**౦-కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని అధికారులకు ఆదేశం.**



కంపెనీలు తమకు ఇచ్చిన లక్ష్యానికన్న తక్కువగా సరఫరా చేసిన కంపెనీల మరియు జూన్ నెలకు కావల్సిన ఎరువులను కలిపి జులై లోగా సరఫరా చేయాలని ఎరువుల కంపెనీల ప్రతినిధులను వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుగారు ఆదేశించారు. ఈ రోజు సచివాలయంలో మార్క్ ఫెడ్ అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు మరియు ఎరువుల కంపెనీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించిన మంత్రి తుమ్మల, ఏప్రిల్ నెలలో 1.70 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులకు గాను 1.22 లక్షల మెట్రిక్ టన్నులు, మే నెలలో 1.60 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 0.87 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేయడంపై కంపెనీ ప్రతినిధులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూన్ నెలకు కేటాయించిన 1.70 లక్షల మెట్రిక్ టన్నులతో పాటు ఇప్పటివరకు తక్కువగా సరఫరా చేసిన 1.21 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను జూలై నెలలోగా సరఫరా చేయాలన్నారు. ఒకవేళ కేటాయించిన ఎరువులను సరఫరా చేయని పక్షంలో అట్టి కంపెనీలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా జిల్లావారిగా కేటాయించిన ఎరువులను, ఆ జిల్లాలలోనే పంపిణీ చేసేలా కంపెనీలు కూడా జాగ్రత వహించాలని సూచించారు.

రాష్ట్రంలోని అన్ని మండలాలలో రైతుల అవసరాలకు తగ్గట్టు ఎరువుల ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వ్యవసాయశాఖ డైరెక్టర్ మరియు మార్క్ ఫెడ్ ఎండి గారిని మంత్రి తుమ్మల ఆదేశించారు. ప్రతి జిల్లాలోను కేవలం ఈ నెలకు సరిపడ ఎరువులనే కాకుండా, వచ్చే నెలకు సరిపడ ఎరువులను కూడా ముందస్తుగానే జిల్లా కేంద్రంలో నిల్వ ఉండే విధంగా చర్యలు తీసుకోవలన్నారు. రోజువారి కొనుగోళ్లను కూడా నిరంతరం పర్యవేక్షించాలని, ఒకవేళ డీలర్లు %ఙజూశీం% ద్వారా అమ్మకాలు జరపకపోతే, ఆయా మండలాలలో ఉన్న నిల్వలు తెల్సుకొనే అవకాశం ఉండదని, కనుక అటువంటి డీలర్లు, వారికి ఎరువులు సరఫరా చేసే కంపెనీలపై వెంటనే చర్యలు తీసుకోవల్సిందిగా డైరెక్టర్ గారిని ఆదేశించారు. ఈ సమావేశంలో 9 ఎరువుల కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ, మార్క్ ఫెడ్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విత్తన కంపెనీల ప్రతినిధులతో మంత్రి సమీక్ష

తదుపరి వివిధ విత్తన కంపెనీ ప్రతినిధులతో సమీక్ష నిర్వహించిన మంత్రివర్యులు, జిల్లాల వారిగా అన్ని రకాల విత్తనాల లభ్యత, కొనుగోళ్ల వివరాలను తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ, వరిలో సన్న రకాల విత్తనాలు, సివిల్ సప్లై వారు కొనుగోలుకు అనువుగా ఉన్నటువంటి రకాల లభ్యతపై ముఖ్యంగా దృష్టి సారించాలని, డైరెక్టర్ గోపి గారికి సూచించారు. డైరెక్టర్ గోపిగారు మాట్లాడుతూ, గౌరవ మంత్రివర్యులు గారి ఆదేశాలతో అన్ని రకాల విత్తనాలను ముందస్తుగానే సిద్ధం చేసుకున్నామని, 1.37 కోట్ల ఎకరాలకు సరిపడ వరి విత్తనాలు, ముఖ్యంగా సన్న రకాలు 24 లక్షల క్వింటాళ్ళు, దొడ్డు రకాలు 10 లక్షల క్వింటాళ్ళు విత్తనాలు, మొక్కజొన్న 6 లక్షల ఎకరాలలో సాగవుతుందని అంచనా వేసి 30 లక్షల క్వింటాళ్ళ విత్తనాలను, కందులు 44 వేల క్వింటాళ్ళు, పత్తి 98 వేల క్వింటాళ్ళ (2,17,77,778 ప్యాకెట్లు) సోయాచిక్కుడు 32 వేల క్వింటాళ్ళ విత్తనాలను ముందస్తుగానే సిద్ధం చేసుకున్నామని తెలిపారు. అదేవిధంగా కల్తీ విత్తనాల విషయంలో గౌరవ మంత్రిగారి ఆదేశాల మేరకు పోలీసు శాఖ వారితో టాస్క్ ఫోర్స్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటికే 13 జిల్లాలలో 46 కేసులు పెట్టి 111 మందిని అరెస్ట్ చేయడం జరిగిందని, 323.2 క్వింటాళ్ళ కల్తీ విత్తనాలను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా గౌరవ మంత్రివర్యులు మాట్లాడుతూ కల్తీ విత్తనాల విషయంలో చాలా కఠినంగా వ్యవహరించాలని, అదేవిధంగా సీడ్ ఉత్పత్తి చేసే కంపెనీలను కూడా సీడ్ చట్టం పరిధిలోకి తెచ్చి, విత్తనోత్పత్తి రైతులు నష్టపోయిన సందర్భాలలో ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లోపు సీడ్ యాక్ట్ ముసాయిదా సిద్ధం చేయాల్సిందిగా సెక్రటరీ రఘునందన్ గారికి సూచించారు. వచ్చే నెలలో మిర్చి విత్తన కంపెనీలు, నర్సరీల నిర్వాహకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో అన్ని రకాల విత్తన కంపెనీ ప్రతినిధులు, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహోద్యమంలా వనమహోత్సవం!

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**౦-పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణతో పాటు వన మహోత్సవం 2025 పోస్టరు ఆవిష్కరించిన మంత్రి**



హైదరాబాద్‌: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టదలిచిన వనమహోత్సవం కార్యక్రమాన్ని ఫారెస్టు డిపార్ట్‌మెంటు అధికారులు మహోద్యమంలా తీసుకొని ముందుకు వెళ్లాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ చెప్పారు. వృక్షో రక్షిత రక్షితః నినాదాన్ని బలంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని ఆమె పునరుద్ఘాటించారు. వన మహోత్సవం-2025 పోస్టరు బుధవారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఆవిష్కరించారు. పోస్టరు ఆవిష్కరణలో తెలంగాణ అటవీ ప్రధాన సంరక్షణాధికారిణి (%ూజజీ ఎశీటు%) డాక్టర్ సువర్ణ, సీసీఎఫ్ ప్రియాంక వర్గీస్, సోషల్ ఫారెస్టు రామలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... ఏదాది తలపెట్టబోయే వనమహోత్సవ కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చూడాలన్నారు. అన్నివర్గాల వారు ఈ బృహత్తర కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. నాటిన ప్రతీ మొక్కను బతికించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. నాటిన మొక్కలకు నీటి సదుపాయం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పండ్ల మొక్కలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లాల్లో జూన్, జూలై, ఆగస్టు మాసాల్లో మొక్కలు నాటేందుకు ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. 2024 సంవత్సరం డిపార్ట్‌మెంటువారీగా, డిస్ట్రిక్ వారీగా రాష్ట్రవ్యాప్తంగా 20.02 కోట్ల మొక్కలు నాటాలని ప్రణాళికలు వేసుకోగా... 19.04 కోట్లు నాటినట్లు మంత్రి సురేఖ గుర్తు చేశారు. 95 శాతం మేరకు అంచనాలు రీచ్ అయినట్టు వెల్లడించారు. ఈ సారి 100 శాతం మనం పెట్టుకున్న టార్గెట్ రీచ్ కావాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి గ్రామంలో వన నర్సరీల ద్వారా మొక్కలు పెంచి అదే గ్రామంలో నాటించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గతంలో ఎదురైన అనుభవాలు, తప్పిదాలు పునరావృత్తం కాకుండా అవసరమైన జాగ్రత్తలను అధికారులు తీసుకోవాలన్నారు. ప్రతీ ఇంటికి మొక్కలు ఇచ్చి నాటేందుకు ప్రోత్సహించాలని చెప్పారు. ప్రజలు అడిగిన మొక్కలను అందజేయడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు.

ఇండ్లలో ప్రధానంగా పెంచే గులాబీ, మందార, సీతాఫలం, జామ, ఉసిరి, అల్ల నేరేడు, మునగ, కానుగ, తులసి, ఈత మొక్కలతో పాటు పలు ఔషద మొక్కలు, పూల మొక్కలను సిద్ధం చేయాలని ఆదేశించారు. పూల మొక్కలను ప్రభుత్వ స్థలాలు, రహదారులకు ఇరువైపులా, పొలం, చెరువు గట్టు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థలు, పరిశ్రమలు, కమ్యూనిటీ కేంద్రాలు, వైద్య శాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలల ఆవరణల్లో నాటేందుకు ప్రణాళిక రూపొందించాలని మంత్రి సురేఖ ఆదేశించారు. గతం కంటే ఈసారి మాన్ సూన్ ముందే వచ్చిందని... ఈ నేపథ్యంలో అందరూ సన్నద్ధంగా ఉండాలన్నారు. ఏ ఏరియాలో ఎటువంటి చెట్లు నాటాలో గుర్తించి ఆ విధంగా ముందుకు వెళ్ళాలని మంత్రి సూచించారు. ఈ దఫా వనమహోత్సవంలో ఈత, తాటి, వేప, చింత, కుంకుడు మొక్కలు నాటించాలన్నారు. పెద్ద ఎత్తున మొక్కలు నాటిన వారికి గుర్తించి ప్రోత్సాహకాలు ఇవ్వాలని మంత్రి సురేఖ అధికారులను ఆదేశించారు. మొక్కల పెంపకంలో ప్రత్యేకంగా కృషి చేసిన వారికి పలు విధాలుగా గుర్తింపు ఇవ్వాలని అటవీ శాఖ ఉన్నతాధికారులకు చెప్పారు.

## తత్కాల్ రైలు టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి

న్యూ ఢిల్లీ జూన్ 11 :.కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. తత్కాల్ రైలు టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసింది. ఆధార్ అథెంటికేషన్ చేసిన యూజర్లు మాత్రమే జులై ఒకటో తేదీ నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్, యాప్ ద్వారా తత్కాల్ టికెట్లను బుక్ చేసుకోగలుగుతారని రైల్వే మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. జులై 15 నుంచి తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్ ఓటీపీ తప్పనిసరని పేర్కొంది. ఈ మేరకు మంత్రిత్వశాఖ జారీ చేసిన ప్రకటనలో సిస్టమ్ జనరేటెడ్ ఓటీపీ ధ్రువీకరించిన తర్వాత మాత్రమే తత్కాల్ టికెట్లు భారతీయ రైల్వేల కంప్యూటరైజ్ పీఆర్ఎస్ (ప్యాసింజర్ రిజర్వేషన్ సిస్టమ్) కౌంటర్లు, ఏజెంట్ల ద్వారా బుకింగ్ కోసం అందుబాటులో ఉంటాయని పేర్కొంది.ఈ ఓటీపీ బుకింగ్ సమయంలో వినియోగదారులు ఇచ్చిన మొబైల్ నంబర్‌కు సిస్టమ్ ద్వారా పంపబడుతుందని పేర్కొంది. జులై 15 నుంచి ఈ విధానం అమలులోకి వస్తుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. తత్కాల్ బుకింగ్ విండో తొలి అర్ధగంటలో భారతీయ అధీకృత టికెటింగ్ ఏజెంట్లు రైలు టికెట్లను బుక్ చేసుకునేందుకు అనుమతి ఉండదని సర్క్యులర్‌లో పేర్కొంది. అగంటల అఆస్యంగా టికెట్లు బుక్ చేసుకోవచ్చని పేర్కొంది. ఏసీ రైలు టికెట్ల బుకింగ్ ఉదయం 10 గంటలకు తత్కాల్ టికెట్ల బుకింగ్ ఓపెన్ అవుతుందగా.. ఏజెంట్లకు ఉదయం 10.30 గంటలకు నుంచి.. నాన్ ఏసీ టికెట్ల ఉదయం 11 గంటలకు బదులుగా.. 11.30 గంటల నుంచి బుక్ చేసేందుకు అనుమతి ఉంటుందని చెప్పింది. ఈ మేరకు అన్ని జోనల్ రైల్వేలకు సమాచారం ఇవ్వాలని రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సెంటర్ ( జ=ూ), ×=జజ ని మంత్రిత్వశాఖ ఆదేశించింది. ఈ మార్పులను సాధారణ ప్రజలపై వివిధ మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించింది.వాస్తవానికి భారతీయ రైల్వేలో తత్కాల్ టికెట్లకు విపరీతమైన డిమాండ్ ఉన్నది. అత్యవసర సమయాల్లో ప్రయాణాలు చేసే వారి కోసం రైల్వేశాఖ తత్కాల్ టికెట్లను తీసుకువచ్చింది. అయితే, పలువురు దళారులు, బుకింగ్ ఏజెంట్లు దుర్వినియోగం చేస్తున్నట్లు రైల్వేశాఖ గుర్తించింది. టికెట్ల యూజర్లకు దక్కకుండా క్షణాల్లోనే కోటా ముగుస్తుండటంతో రైల్వేశాఖ ఈ విషయంలో దృష్టి సారించింది. ఇందులో భాగంగా దళారులు, ఏజెంట్లకు అడ్డుకట్ట వేసేందుకు కొత్తగా నిబంధనలు తీసుకువచ్చింది. ఇందులో భాగంగా ఆధార్‌ను తప్పనిసరి చేయడంతో పాటు ఆధార్ ఓటీపీ వెరిఫికేషన్ ప్రక్రియ అమలులోకి తీసుకువచ్చింది

# సామాజిక మాధ్యమాల్లో రెచ్చగొట్టే పోస్టులు చేయరాదు

## -మందమర్రి ఎస్సై శివనీతి రాజశేఖర్




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ జూన్ 11** సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, దుష్ప్రచారం ఇతరుల మనోభావాలు దెబ్బతీసే విధమైన పోస్టులు పెట్టే వారిపై చట్ట ప్రకారం చర్యలుతీసుకుంటామని పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్ హెచ్చరించారు. ఎస్సై మాట్లాడుతూ రాజకీయంగాను, కుల, మత, ప్రాంతీయంగాను ప్రజల భద్రతకు, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవిగా ఉన్న వాటిని సామాజిక మాధ్యమాలలో షేర్ చేసిన చట్టప్రకారం తీవ్రమైన చర్యలు ఉంటాయని తెలిపారు. సామాజిక మాధ్యమాలు అయిన పేస్ బుక్, ట్విట్టర్, ఇనస్టాగ్రామ్, వాట్సప్ గ్రూపులలో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా, ఒక వర్గానికి కించపరిచే విధంగా ఉన్న, తమకు తెలియని వీడియోలు, ఫోటోలు పోస్టులు చేసిన, వాటిని ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆ గ్రూపు అడ్మిన్ నీ బాధ్యుడిగా చేస్తూ, ఫార్వర్డ్ చేసిన వారిపైన కేసులు నమోదు చేయబడుతాయి అని తెలిపారు. సామాజిక మధ్యమాలను మంచి పనులకు తప్ప వేరే రకంగా వినియోగించే వాళ్లపైన ప్రత్యేకంగ నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. సోషల్ మీడియాలో ఇతరులు పెట్టిన పోస్టులను ఫార్వర్డ్ చేసేవారు గమనించి చేయాలని సూచించారు.

# పిల్లల సంక్షేమం కోసం “అమ్మ మాట అంగన్వాడీ బాట”

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్







**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11 :** పిల్లల సంక్షేమం కోసం ప్రభుత్వం “అమ్మ మాట అంగన్వాడీ బాట” కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం బూరుగుపల్లి గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళ-శిశు ,దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి రౌఫ్ ఖాన్, మండల ప్రత్యేక అధికారి కల్పన,తహశిల్దార్ సదానందంతో కలిసి ఎగ్ బిర్యానీ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ప్రభుత్వం పిల్లల సంక్షేమం దృష్ట్యా అంగన్వాడీ కేంద్రాలలో వారానికి 2 సార్లు ఎగ్ బిర్యానీ అందించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు తమ సమీపంలో అంగన్వాడీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం పిల్లలకు సకాలంలో పౌష్టికాహారం అందించాలని, పిల్లల వయస్సులకు అనుగుణంగా అవసరమైన టీకాలు అందించాలని తెలిపారు. ప్రతి రోజు పిల్లలకు వ్యాయామం అలవాటు చేయాలని, గర్భిణులు,బాలింతలు తీసుకోవలసిన జాగ్రత్తలపై వివరించాలని తెలిపారు. పిల్లలలో శారీరక, మానసిక ఎదుగుదలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ లోపం ఉన్న పిల్లలను గుర్తించి పౌష్టికాహారం, అవసరమైన మందులు అందించి వారిని సాధారణ స్థితికి తీసుకువచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలకు బాల్యం నుండి ఆంగ్లము,తెలుగు, హిందీ బాషలు తెలుసుకునేలా అంగన్వాడీ టీచర్లు ఆటలు,పాటలు, కథలను బోధించాలని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా చేరిన పిల్లలతో అక్షరాభ్యాసం చేయించి, పిల్లలతో కలిసి భోజనం చేశారు. మండల కేంద్రంలో నిర్మితమవుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు. అనంతరం కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం, వసతిగృహాలను సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల12వ తేదీ నుండి విద్యా సంవత్సరం పున:ప్రారంభం అవుతున్న దృష్ట్యా పూర్తి స్థాయి ఏర్పాట్లతో పాఠశాలలను సిద్ధం చేయాలని, విద్యార్థినుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని తెలిపారు. తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,శుద్ధమైన త్రాగునీటిని అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పాఠ్య పుస్తకాలు,ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని,ఈ విద్యా సంవత్సరం విద్యార్థుల హాజరు శాతంతో పాటు ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేలా సమిష్టిగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి మధుసూదన్, మండల విద్యాధికారి గోపాల్రావు,సి.డి.పి.ఓ. మనోరమ,ఎ.సి.డి.పి.ఓ. శ్రావణి,సూపర్ వైజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాల ప్రారంభం

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11 :** రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగ అభివృద్ధి దిశగా అనేక కార్యక్రమాలు చేపడుతుందని,ఇందులో భాగంగా ఈ నెల 12వ తేదీన జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల,జూనియర్ కళాశాలను ప్రారంభించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల ప్రారంభోత్సవ ఏర్పాట్లను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు,ఆదిలాబాద్ టి.జి.ఇ.డబ్ల్యు.ఐ.డి.సి. కార్యనిర్వాహక అభియంత ఎ.అశోక్ కుమార్,జి.సి.సి. చైర్మన్ కొట్నాక తిరుపతి,జిల్లా అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 10 కోట్ల 20 లక్షల రూపాయల డి.ఎం.ఎఫ్.టి,సి.ఎస్.ఆర్,ఎస్.డి.ఎఫ్. నిధులతో భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు,కళాశాలలలో విద్యార్థులకు సకాల సదుపాయాల నడుమ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు / అధ్యాపకులచే గుణాత్మక విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల భవన ప్రారంభోత్సవం సందర్భంగా సంబంధిత అధికారులకు కేటాయించిన విధులు సమర్ధవంతంగా నిర్వహించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి అంజయ్య, జిల్లా విద్యాధికారి యాదయ్య,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్,లక్షెట్టిపేట,హాజీపూర్ మండలాల తహశిల్దార్లు దిలీప్కుమార్,శ్రీనివాస్ దేశ్పాండే,లక్షెట్టిపేట మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే బీజేపీ,బీఆరెస్ పార్టీలు సంబరాల్లో మునిగిపోవడంవిచిత్రంగా ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 11 :** కాంగ్రెస్ ఎమ్మెల్యేకు మంత్రి పదవి వస్తే బీజేపీ,బీఆరెస్ పార్టీలు సంబరాల్లో మునిగిపోవడం విచిత్రంగా ఉందని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. బుధవారం మెయిన్ రోడ్ చౌరస్తా లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచిర్యాల లో బీజేపీ, బీఆరెస్ రెండు పార్టీలు మిలాఖత్ అయ్యాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మంత్రి అయితే ఆరెండు పార్టీలు తెగ సంతోషించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మంచిర్యాల నియోజక వర్గానికి నేనే మంత్రి నేనే రాజు అని స్పష్టం చేశారు. ఎవరి జోక్యం ఇక్కడ అవసరం లేదని సూచించారు. డిసెంబర్ నాటికి విస్తరణ పనులు మంచిర్యాల లోని ప్రధాన వీధుల సుందరీకరణ పనులు త్వరలో ప్రారంభమవుతాయని చెప్పారు. వర్షాల ఆకటంకం లేకపోతే డిసెంబర్ నాటికి రోడ్ల విస్తరణ,భూగర్భ మురికి కాలువల నిర్మాణాలు పూర్తవుతాయని తెలిపారు. రోడ్లు విస్తారంగా ఉంటేనే భావితరాలకు అభివృద్ధి ని అందించిన వారం అవుతామన్నారు. కొంత మందికి రోడ్ల విస్తరణ లో నష్టం జరిగినా తర్వాత కాలంలో వ్యాపారాలు ఊపందుకుంటాయని తెలిపారు. విశ్వనాథ ఆలయం దుకాణాల సముదాయం కూల్చి వేతకు అనుమతి లభించిందని గురువారం ఉదయం కూల్చివేతలు ఉంటాయని తెలిపారు. వేంపల్లి లో ఐటీ పార్కుకు ఆమోద ముద్రపడిందని చెప్పారు. ఆటోనగర్,పరిశ్రమలు ఏర్పాటు తో అభివృద్ధి తో పాటు స్థానికులకు ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యాన్ని ఇటుక బట్టీల్లో కాల్చవద్దు !

అంతర్జాతీయ కార్మిక సంస్థ నిర్వచనం ప్రకారం, బాలల్ని ఉపాధులు లేదా ఉద్యోగాల ఉచ్చులో బంధించి వారి బాల్యాన్ని, శక్తియుక్తులను, గౌరవాన్ని, సంపూర్ణ ఎదుగుదలను, శారీరక మానసిక ఆరోగ్యాన్ని హరింపజేసే లేదా నలిపి వేసే ప్రయత్నాలను బాల కార్మిక వ్యవస్థ అని అంటాం. అంతర్జాతీయ, జాతీయ చట్టాలు, నియమనిబంధనలకు వ్యతిరేకంగా పిల్లలను (5 నుంచి 17 ఏండ్ల లోపు) కార్మికులుగా మార్చి వారి బంగారు భవితను బుగ్గిపాలు చేయడాన్ని బాల కార్మిక దురాచారం అని అర్థం చేసుకోవాలి. ప్రపంచవ్యాప్తంగా నేటికీ 160 మిలియన్ల బాల కార్మికుల బతుకులు ఉపాధుల పేరుతో బుగ్గిపాలు అవుతున్నాయి. వీరిలో వయస్సు 5 - 11 ఏండ్ల లోపు ఉన్న బాలలు 48 శాతం, 12 - 14 ఏండ్ల వారు 28 శాతం, 15 - 17 ఏండ్ల లోపు పిల్లలు 24 శాతం ఉండడం గమనించారు. ఆఫ్రికాలో 20 శాతం బాలలు, ఏసియా పసిపిక్‌లో 7 శాతం, అమెరికన్లు 11 శాతం, యూరోప్-సెంట్రల్ ఆసియాలో 4 శాతం, అరబ్ ప్రాంతాల్లో 3 శాతం బాల కార్మికులు నమోదు అవుతున్నారు. ప్రపంచ బాల కార్మికుల్లో దాదాపు 56 శాతం మధ్య ఆదాయ దేశాల్లోనే ఉండడం ఆశ్చర్యంగా ఉన్నది. బాల కార్మిక వ్యవస్థను రూపు మాపడంలో భారత్ కొంత ప్రగతిని సాధించినప్పటికీ మరింత దృష్టిని కేంద్రీకరించవలసిన అవసరం ఏర్పడుతున్నది. 2011 వివరాల ప్రకారం, 5 - 14 ఏండ్ల లోపు బాల కార్మికులు 43.53 లక్షల ఉన్నారని, 2001లో వీరి సంఖ్య 1.26 కోట్లు ఉండేదని గమనించాలి. పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక-ఆర్థిక సమస్యలతో బాల కార్మిక వ్యవస్థ ప్రధానంగా ముడిపడి ఉంటుంది. భారత బాల కార్మికులు అధికంగా వ్యవసాయం, నిర్మాణ రంగం, ఇటుక బట్టీలు, బాణాసంచా తయారీ కేంద్రాలు, కార్పెట్ పరిశ్రమ, మైనింగ్, రెస్టారెంట్లు లాంటి రంగాల్లో మగ్గుతున్నారు. భారత రాజ్యాంగం ప్రకారం 14 ఏండ్ల లోపు పిల్లలను చట్టవ్యతిరేకంగా పనిలో పెట్టుకోవడం లేదా ప్రమాదకర పరిస్థితుల్లో బతుకులను గడపడం చట్టవ్యతిరేకమని తెలుపుతున్నది. బాల కార్మిక దురాచారాన్ని రూపుమాపడానికి 1986 బాల కార్మిక చట్టం, 2017 బాల కార్మిక చట్ట సవరణ, 1987లో బాల కార్మికుల జాతీయ పాలసీ లాంటివని తేవడం, అమలు పరచడం జరుగుతున్నది. ఐరాస-అంతర్జాతీయ కార్మిక సంస్థ(ఐఎల్ఓ)-యూనిసెఫ్‌ల చొరవతో ప్రతి ఏట 12 జూన్న “ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ( వరల్డ్ డే అగెనిస్ట్ చైల్డ్ లేబర్)”ను పాటించడం ఆనవాయితీగా మారింది. ఈ వేదికగా బాల కార్మిక దురాచారాన్ని కట్టడి చేయడం, అవగాహన కల్పించడం, కఠినంగా చట్టాలు అమలు చేయడం, బాలలకు/కుటుంబాలకు సరైన సహాయాలు అందించడం లాంటివి జరుగుతున్నాయి. 2025 ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినం ఇతివృత్తంగా “ప్రగతి స్పష్టమే కాని ఇంకా చేయాల్సింది ఉంది : బాలకార్మిక దురాచార నిర్మూలన వేగం పెంచుదాం” అనబడే అంశాన్ని తీసుకున్నారు. బాలలు చదువుకోవడం, ఆడు కోవడం, సురక్షిత బాల్యం కొనసాగడానికి మాత్రమే అవకాశం కల్పించాలని కుటుంబ పెద్దలు తెలుసుకోవాలి. పిల్లల శ్రమను దోపిడీ చేయడం, చిన్నారి చేతులకు/దేహానికి/మనస్సుకు గాయాలు చేయడం, బాలల బంగారు భవిష్యత్తును ఆదిలోనే తుంచేయడం అమానవీయం, ఆక్షేపణీయం అని నినదించాలి. బాల కార్మిక దురాచార నిర్మూలనకు సవాళ్లుగా పేదరికం, నిరక్షరాస్యత, తల్లితండ్రుల నిరుద్యోగం, ఆర్థిక ఇబ్బందులు, విద్యకు దూరంగా ఉండడం, సామాజిక కట్టుబాట్లు, చట్టాల అమలులో నిర్లక్ష్యం, సామాజిక అంగీకారం, ప్రలోభ యాజమాన్యాలు, అవగాహన లోపం, పౌర సమాజ నిశ్శబ్దం లాంటివి అడ్డుగా నిలుస్తున్నాయి. బాల కార్మిక వ్యవస్థను రూపుమాపడానికి తీసుకోవలసా చర్యల్లో పేదరిక నిర్మూలన, తల్లితండ్రులకు ఉద్యోగ ఉపాధుల కల్పన, పాఠశాలల అందుబాటు, అక్షరాస్యత/అవగాహన పెంచడం, సామాజిక భద్రత కల్పించడం, ప్రభుత్వాలు/పౌర సమాజం/అంతర్జాతీయ సంస్థల సమైక్య కృషి, విద్యపై పెట్టుబడులు పెంచడం, నైపుణ్యాల వృద్ధి, వయోజనులకు ఉద్యోగ కల్పన లాంటివి నిత్యం కొనసాగాలి. బాలల ఆరోగ్య సంరక్షణ, పిల్లల గౌరవాన్ని కాపాడడం, విద్య అవకాశాలు కల్పన, ఆటపాటల కొనసాగింపుకు గట్టి కృషి జరగాలి. ప్రమాదకర పరిస్థితుల్లో పని చేస్తున్న బాలల మనసులకు పడుతున్న తూట్లు, విరుగుతున్న ఎముకలు, శ్వాస ఇబ్బందులు, శారీరక గాయాలు, విష రసాయనాల దుష్ప్రభావాలు, ఆందోళనలు, మానసిక ఒత్తిడి, భావోద్వేగ సమస్యలు, సామాజిక-శారీరక-మానసిక ఎదుగుదల సమస్యలు, చిన్నారుల శ్రమ దోపిడీ లాంటివి బాల్యాన్ని చిదిమేయడం నేటి డిజిటల్ యుగంలో సహితం జరగడం సోచనీయం. ఇప్పటికైనా బాల కార్మిక దురాచారాన్ని ప్రపంచం నుంచి పాతాళానికి తరిమేద్దాం, బాలలకు పూర్తి స్వేచ్ఛనిద్దాం.

# వైసీపీలో జాయినింగ్స్ కు గ్రీన్ సిగ్నల్

గుంటూరు, జూన్ 11, వైసీపీలో రాజీనామాలు చేసే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నట్లు కనిపిస్తుంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది పూర్తయిన నేపథ్యంలో ఇప్పటికే వెళ్లాల్సిన నేతలు వెళ్లిపోయారు. రాజ్యసభ సభ్యులు నలుగురు వెళ్లిపోగా, శాసనమండలి సభ్యులు మాత్రం ఆరుగురు వరకూ వెళ్లిపోయారు. శాసనసభకు ఎన్నికయిన పదకొండు మందిలోనూ, లోక్ సభకు ఎన్నికైన ముగ్గురిలోనూ ఏ ఒక్కరూ పార్టీని వీడలేదు. వీరంతా పార్టీని అంటిపెట్టుకునే ఉన్నారు. ఏదైనా రాజీనామాలు ఉంటే మొదటి ఏడాదిలోనే ఉంటాయి. ఇక ఏడాది సమయం పూర్తి కావడంతో పాటు వైసీపీ కి కొంత అనుకూల వాతావరణం ఏర్పడుతుందన్న సంకేతాలు కనిపిస్తుండటంతో ఇక రాజీనామాలు దాదాపు ఆగినట్లే అనుకోవాలి. ఒకరకంగా చూసుకుంటే కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత టీడీపీ నుంచి రాజీనామాలు లేవు. అయితే తాజాగా రాజంపేట టీడీపీ నేత సుగవాసి సుబ్రహ్మణ్యం రాజీనామా చేయడంతో ఒకింత ఆ పార్టీకి షాక్ తగిలినట్లయింది. అధికార పార్టీకి ఏడాదిలోనే రాజీనామాలు మొదలవ్వడం, వైసీపీకి రాజీనామాలు ఆగిపోవడంతో ఒకింత ఫ్యాన్ పార్టీ అధినేత ఊపిరి పీల్చుకున్నారు. కూటమిలో మూడు పార్టీల నేతల మధ్య సఖ్యత లేకపోవడంతో పాటు నియోజకవర్గాల్లో విభేదాలు తీవ్ర స్థాయిలో ఉండటంతో లోకల్ గా ఉండే వైసీపీ నేతలు కూడా తమ ఆలోచనను మార్చుకున్నారని చెబుతున్నారు. నిన్న మొన్నటి వరకూ అవసరమైతే కూటమిలోని ఏ పార్టీలోనైనా చేరేందుకు సిద్ధమయ్యేందుకు ప్రయత్నించిన వైసీపీ నేతలు ఇప్పుడు పార్టీని వీడే ఆలోచనను మార్చుకున్నారు. వీడిన నేతలు... పైగా గత ఎన్నికలకు సమయంలో టిక్కెట్లు రాని కొందరు పార్టీని వీడి కొందరు వెళ్లిపోయారు. చివరి నిమిషంలో టిక్కెట్ కోసం కాంగ్రెస్ వంటి పార్టీల్లో చేరి పోటీ చేసి చేతులు కాల్చుకున్నారు. ఓటమి పాలయిన తర్వాత తిరిగి వైసీపీలోకి చేరేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని తెలిసింది. ముందుగా జిల్లా పార్టీ అధ్యక్షులతో టచ్ లోకి వెళ్లిన నేతలు జగన్ అనుమతి కోసం ఎదురు చూస్తున్నారని తెలిసింది. వచ్చే ఎన్నికలకు తాము పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని, తమకు ఉన్న ఆర్థిక బలంతో పాటు అనుచరుల బలం, ఓటు బ్యాంకు విషయాన్ని కూడా గుర్తు పెట్టుకోవాలని కొందరు నేతలు జిల్లా స్థాయి నేతలను అప్రోచ్ అవుతున్నట్లు సమాచారం. జగన్ గ్రీన్ సిగ్నల్ కోసం... అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ నుంచి గ్రీన్ సిగ్నల్ అందకపోవడంతో చేరికలు ఇంకా మొదలు కాలేదని వైసీపీ సీనియర్ నేతలు చెబుతున్నారు. జగన్ అన్ని నివేదికలు చూసిన తర్వాత వారిలో కొందరి చేరికలకు అంగీకరించే అవకాశముందని తెలిసింది. ఇందులో రాయలసీమకు చెందిన నేతలు కొందరున్నారని చెబుతున్నారు.

# సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు

విజయవాడ, జూన్ 11, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేసవి సెలవుల అనంతరం బడులు ప్రారంభమైన తొలిరోజే విద్యార్థులకు 'సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లు' పంపిణీ చేసేందుకు కూటమి సర్కార్ ఏర్పాట్లు చేస్తుంది. జూన్ 12న స్కూళ్లు పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులకు కిట్లు అందించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. జూన్ 20లోపు పంపిణీ పూర్తి చేయాలని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించింది. ఈ కిట్‌లో ఒక్కో విద్యార్థికి పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనిఫాం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ అందించనున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు పిక్టోరియల్ డిక్షనరీని ఇవ్వనున్నారు. ఇప్పటికే దాదాపు 95 శాతం పాఠ్యపుస్తకాలు మండల కేంద్రాలకు చేరాయి. జూన్ 1వ తేదీ నుంచే ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభంకావడంతో ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఇప్పటికే నోట్‌బుక్‌లు, పాఠ్యపుస్తకాలను విద్యాశాఖ అందించింది.ప్రతి విద్యార్థికి అందించే విద్యార్థి మిత్ర కిట్‌పై ప్రభుత్వం సగటున రూ.2,279 ఖర్చు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులకు మొదటి సెమిస్టర్‌కు 1,67,81,374 పాఠ్యపుస్తకాలు అవసరం కానున్నాయి. వీటిలో ఇప్పటి వరకు దాదాపు 1,60,11,028 పుస్తకాలు ఆయా జిల్లా కేంద్రాలకు పంపించడం జరిగింది. అక్కడి నుంచి మండలాలకు 1,59,24,360 చేరాయి. అక్కడి నుంచి పాఠశాలలకు అన్ని వస్తువులు కలిపి కిట్‌గా అందించనున్నారు.2025-26 విద్యా సంవత్సరానికి 35,94,774 మంది విద్యార్థులకు కిట్లు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి రూ.953.71 కోట్లు ఖర్చు కానుంది. 1 నుంచి 8 తరగతుల విద్యార్థులకు ఏకరూప దుస్తులకు కుట్టుకూలి కింద రూ.120 అందిస్తారు. ఇక 9, 10 తరగతుల వారికి రూ.240 చెల్లించనున్నారు. ఏకరూప దుస్తులను ఈ ఏడాది సరికొత్త రంగులో అందించనున్నారు. ఆలివ్ గ్రీన్ ప్యాంట్-గౌను, లైట్ ఎల్లో, గ్రీన్ చారల చొక్కా అందించనున్నారు. ఇక ఆరో తరగతి విద్యార్థులకు ఆంగ్లం-ఆంగ్లం-తెలుగు ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీలు అందించనున్నారు.

# రాజీనామాలకు ఆమోదం ఎప్పుడు...

విజయవాడ, జూన్ 11, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాటయి ఏడాది కావస్తుంది. వైసీపీ అధికారం కోల్పోవడంతో అనేక మంది నేతలు పార్టీకి రాజీనామా చేశారు. అధికార పార్టీలోకి చేరిపోయేందుకు సిద్ధమవుతున్నారు. అందులో ప్రధానంగా ఎమ్మెల్సీలు చాలా మంది ఇప్పటికే వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేశారు. అయితే వారు గత కొంత కాలం నుంచి రాజీనామాలు ఆమోదించాలంటూ శాసనమండలి ఛైర్మన్ కు మొరపెట్టుకుంటున్నారు. అయితే ఇంత వరకూ రాజీనామాలు ఆమోదం పొందలేదు. మరొక వైపు రాజీనామా చేసిన ఎమ్మెల్యేలు అధికార పార్టీలో చేరేందుకు కూడా దారి రెడీ కాలేదు. రాజీనామా చేసిన వారిలో కొందరిని ఇంకా పార్టీలో చేర్చుకోలేదు. పోతుల సునీత ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. అయితే ఆమె రాజీనామాను శాసనమండలి ఛైర్మన్ ఆమోదించలేదు. అదే సమయంలో పోతుల సునీతను టీడీపీలో కూడా చేర్చుకోలేదు. పోతుల సునీతను పార్టీలోకి చేర్చుకోవద్దంటూ సొంత పార్టీ నేతల నుంచే అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. నాడు అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్ పై విమర్శలు చేసిన పోతుల సునీతను పార్టీలోకి ఎలా చేర్చుకుంటారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సూటిగానే ప్రశ్నించారు. కేవలం శిరీష మాత్రమే కాదు టీడీపీ నేతలు, కార్యకర్తల నుంచి కూడా పెద్దయెత్తున విమర్శలు సోషల్ మీడియాలో కనపడటంతో ఆమెను పార్టీలోకి తీసుకోలేదు. ఒక కడప జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, శానమండలి డిప్యూటీ ఛైర్మన్ జకియా ఖానమ్ కూడా పార్టీకి, తన పదవికి రాజీనామా చేశారు. జకియా ఖానమ్ రాజీనామా కూడా ఇంత వరకూ శాసనమండలి ఛైర్మన్ ఆమోదం పొందలేదు. తిరుమలలో టిక్కెట్ల కుంభకోణంలో ఆరోపణలు ఎదుర్కొనడంతో జకియా ఖానమ్ ను టీడీపీ దూరం పెట్టింది. జనసేనలో చేరాలనుకున్నప్పటికీ అది కుదరలేదు. చివరకు జకియా ఖానమ్ బీజేపీలో చేరి కూటమి పార్టీలో కుదరుగా ఉండే ప్రయత్నం చేసింది. జకియా ఖానమ్ రాజీనామా ఆమోదం పొందితే అది బీజేపీకి దక్కే అవకాశముంది. ఎందుకంటే తమ పార్టీకి చెందిన నేత రాజీనామాతో ఖాళీ అయిన స్థానాన్ని తమకు ఇవ్వాలని కమలనాథులు పట్టు బట్టే అవకాశముంది. రాజీనామాలు ఆమోదం పొందక... ఇక మరో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ కూడా వైసీపీతో పాటు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. ఆయన టీడీపీ నేతలతో భేటీ అయ్యారు. అధికారికంగా మాత్రం టీడీపీలో చేరలేదు. కానీ మర్రి రాజశేఖర్ రాజీనామాను కూడా ఆమోదించలేదు. వైసీపీ ఎమ్మెల్సీలుగా ఉన్న కర్రి పద్మశ్రీ, పోతుల సునీత, బల్లి కల్యాణ చక్రవర్తి, జయ మంగళ వెంకట రమణ, మర్రి రాజశేఖర్, జకియా ఖానంలు తమ పదవులకు రాజీనామాలు చేశారు. అయితే వీరిలో ఎవరి రాజీనామాలు ఆమోదం పొందకపోవడంతో వీరు ఏ పార్టీలో ఉన్నారన్నది ఇంకా అర్థం కాకుండా ఉంది. మండలి ఛైర్మన్ వీరిని మరొకసారి విచారించిరాజీనామాలుఆమోదిస్తారని చెబుతున్నా ఏడాదికాలంపూర్తిఅవుతున్నాకొత్తవారికి అవకాశం ఇవ్వాలన్న కూటమి పార్టీలకు కుదరడం లేదు. రాజీనామాలు ఆమోదం పొందితే వీరి స్థానంలో కొత్త వారికి అవకాశాలు వస్తాయి. అందుకోసం చాలా మంది ఎదురు చూస్తున్నారు. కానీ రాజీనామాలు మాత్రం ఆమోదం పొందడం లేదు.

# 10 మంది డేంజర్ లోనే...

విశాఖపట్టణం, జూన్ 11,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఎమ్మెల్యేలపై చేస్తున్న సర్వేలలో షాకింగ్ విషయాలు బయటపడుతున్నాయట. చాలా మంది ఎమ్మెల్యేలు ప్రజల్లో వ్యతిరేకత ఎదుర్కొంటున్నారని సర్వేల ద్వారా స్పష్టమయిందంటున్నారు. జనసేన నుంచి గత శాసనసభ ఎన్నికల్లో 22 మంది ఎమ్మెల్యేలు గెలిచారు. పోటీ చేసిన అన్ని చోట్ల విజయం సాధించారు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రయిక్ రేట్ సాధించిన జనసేన వచ్చే ఎన్నికల్లో ఇంకా ఎక్కువ స్థానాల్లో పోటీ చేయాలని భావిస్తుంది. అయితే ఎన్నికయిన ఎమ్మెల్యేల్లో దాదాపు పది నుంచి పదిహేను మంది పై తీవ్ర వ్యతిరేకత ఉందని పవన్ కల్యాణ్ నిర్వహించిన సర్వేలో స్పష్టమయిందని చెబుతున్నారు. ఆ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల పనితీరు సక్రమంగా లేదన్న రిపోర్టులు పవన్ కు చేరాయట. అలాగే సరుకులు ఇవ్వాలంటూ ప్రజాసమస్యలను పరిష్కరించడంలో... కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు కావడంతో వారు ప్రజామస్యలను పరిష్కరించడంలో వెనకబడి ఉండటమే కాకుండా అవినీతి ఆరోపణలు కూడా ఎదుర్కొంటున్నారని తెలిసి పవన్ నివ్వెరపోయారు. పవన్ కల్యాణ్ ఏరి కోరి నిజాయితీని ప్రధాన అంశంగా తీసుకుని గత ఎన్నికల్లో అభ్యర్థులను ఎంపిక చేశారు. కూటమి హవాలో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేలు అయిన వారికి అవినీతి చేయడం కూడా పెద్ద చేతకావడం లేదని, నేరుగా వారే చేతులు చాస్తుండటంతో ప్రజల్లో పలుచనగా మారిపోయారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. ఇందులో మహిళ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని తెలిసింది. దీంతో పాటు కూటమిలోని పార్టీ నేతలు కూడా సహకరించకపోతుండటంతో మరింత పరిస్థితి అద్వాన్నంగా తయారైందన్న నివేదికలు అందాయని తెలుస్తోంది. ఉత్తరాంధ్ర జిల్లాకు చెందిన ఒక ఎమ్మెల్యే కు భారీగా ఆస్తులున్నాయి. ఎన్నికలకు ముందే ఆర్థికంగా స్థిరపడిన కుటుంబమే అయినా ప్రతి పనికీ పర్సంటేజీలు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయట. ఆ నియోజకవర్గంలో తొలిసారి జనసేన జెండా ఎగరడాన్ని టీడీపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో ఎమ్మెల్యేపై ఏ చిన్న అవకాశమొచ్చినా టీడీపీ, బీజేపీ నేతలే ఆ ఎమ్మెల్యేలు తమ అనుచరులతో సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెడుతూ బద్నాం చేయడానికి ప్రయత్నిస్తున్నారని తెలిసి పవన్ ఒకింత ఆశ్చర్యపోయారట. దీంతో పాటు నియోజకవర్గంలో నామినేటెడ్ పదవుల విషయంలోనూ కూటమి పార్టీల నేతల మధ్య తలెత్తిన మనస్పర్థలు మరింత ఎమ్మెల్యే ప్రతిష్టను దిగజార్చేలా చేస్తున్నాయట.. ఇక గోదావరి జిల్లాలకు చెందిన ఒక ఎమ్మెల్యే పై కూడా ఆరోపణలు అధికంగా వచ్చాయి. తొలినాళ్లలో మంచి పేరు తెచ్చుకుని పవన్ దృష్టిలో పడిన ఆ ఎమ్మెల్యే చేతివాటం మామూలుగా లేదంటున్నారు. ప్రతి పనికీ పర్సంటేజీ దండుకుంటున్నారని తెలిసింది. తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన యువకుడయిన ఆయన తన అనుచరులతో బెదిరింపులకు దిగుతూ కాంట్రాక్టర్ల నుంచి బెదిరించి మామూళ్లు వసూళ్లు చేస్తున్నారన్న సమాచారం సర్వేలో తేలింది. దీంతో వచ్చే ఎన్నికల్లో ప్రస్తుతం ఉన్న ఇరవై రెండు మంది ఎమ్మెల్యేలలో పది నుంచి పన్నెండు మంది ఎమ్మెల్యేలకు టిక్కెట్ దొరకడం కూడా కష్టమన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమవుతుంది. వారి స్థానంలో కొత్తవారిని ఎంపిక చేసే అవకాశాలున్నాయన్న టాక్ పార్టీలో గట్టిగా వినిపిస్తుంది.

## బూతు పురాణం ఆగేదెప్పుడు

విజయవాడ, జూన్ 11, అదేదో సినిమాలో జూనియర్ ఎన్టీఆర్.. బాబాయ్ బూతు అంటూ చెవులు మూసుకుంటాడు.. తట్టుకోలేక ఇబ్బంది పడుతుంటాడు.. గుర్తొచ్చింది కదా. ఇప్పుడు ఏపీ రాజకీయాలు కూడా అలానే ఉన్నాయి. అత్యంత దారుణంగా ఉన్నాయి. ప్రతిపక్షం, అధికార పక్షం ఏమాత్రం తగ్గకుండా బూతులు వాడటంలో పీహెచ్ డీ చేశాయి.ఇటీవల ఓ ఛానల్లో అమరావతి గురించి చర్చ జరిగినప్పుడు.. డిబేట్ ప్యానెల్ లో ఉన్న ఓ జర్నలిస్టు నెత్తి మాసిన వ్యాఖ్యలు చేశారు. అడవులుగా మాట్లాడారు. ఆ తర్వాత అది రాజకీయంగా దుమారాన్ని రేపింది. ఒక రకంగా అధికార పార్టీకి అనుకొని ఆయుధాన్ని ఇచ్చింది. ఇంకేముంది ఆంధ్రప్రదేశ్లో మంటలు మండటం మొదలైంది. కొంత కాలంగా సరైన అవకాశం కోసం ఎదురుచూస్తున్న కూటమి ప్రభుత్వం.. ఈ అవకాశాన్ని సక్రమంగా వినియోగించుకున్నది. ప్రతిపక్ష వైసిపి మీద దుమ్మెత్తి పోస్తోంది. ఇక ఈ వ్యవహారంలోకి రాజధానికి భూములు ఇచ్చిన మహిళా రైతులు ప్రవేశించడంతో వివాదం మరింత పెరిగింది. అది ఏకంగా సాక్షిలో పనిచేసే సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టుకు దారితీసింది. ఇక అప్పటినుంచి ఏపీలో రాజకీయ రచ్చ మరింత పెరిగిపోయింది.. ఇది ఎక్కడదాకా దారితీస్తుందో తెలియదు కానీ.. ఇప్పటికైతే మంటలు బీభత్సంగా మండేస్తున్నాయి.వైసీపీ అనుబంధ ఛానల్ లో వచ్చిన వ్యాఖ్యల నేపథ్యంలో.. కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పని చేస్తుంది అనే ఓ చానల్లో డిబేట్ పెట్టారు. ఈ డిబేట్ లో రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి మాట్లాడారు.. ఇటీవల జరిగిన పరిణామాలను, ఇతర విషయాలను విషయాలను ఆ డిబేట్ నిర్వహించే జర్నలిస్ట్ ప్రస్తావించగా.. రేణుకా చౌదరి ఆగ్రహంతో ఊగిపోయారు. చాలా కాలం తర్వాత మీడియా ముందుకు వచ్చిన ఆమె తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.. అసలు జగన్ పుట్టగానే విజయమ్మ గొంతు నులిమి చం×× ఉంటే పీడ పోయేదని వ్యాఖ్యానించారు.. అయితే ఆమె చేసిన వ్యాఖ్యలను డిబేట్ నిర్వహించే జర్నలిస్టు ఖండించినప్పటికీ.. అప్పటికే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. దీనిని వైసిపి అనుకూల సోషల్ మీడియా విభాగం తెగ ప్రచారం చేస్తోంది. నాడు కొమ్మినేని శ్రీనివాసరావు డిబేట్ నిర్వహిస్తుంటే ఎవరో చేసిన వ్యాఖ్యలను తమ పార్టీకి ఆపాదించారని.. తమ పార్టీ నాయకుడిని విమర్శిస్తున్నారని.. ఇప్పుడు మరి కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేసే ఛానల్ లో రేణుకా చౌదరి ఈ తీరుగా వ్యాఖ్యలు చేశారు.. ఈ లెక్కన చంద్రబాబుకు కూడా వాటిని ఆపాదించాలా? అంటూ వైసీపీ నాయకులు ప్రశ్నిస్తున్నారు."ప్రజా సమస్యలను ప్రస్తావించినందుకు ఇబ్బంది పెడుతున్నారు. ఇచ్చిన హామీలను అమలు ఎందుకు చేయడం లేదని ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు.. టీవీలలో చర్చ వేదికలు నిర్వహిస్తుంటే అరెస్టులు చేస్తున్నారు.. ఒకరకంగా హక్కుల హననానికి పాల్పడుతున్నారు. అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. ఏదో ఒక మాట నోరు జారి అన్నందుకు విపరీతంగా ప్రచారం చేస్తున్నారు. మరి ఇప్పుడు మీ అనుకూల చానల్స్ లో ఇలాంటి డిబేట్ నిర్వహిస్తే దాన్ని ఏమనుకోవాలి.. ఏకంగా గొంతు నులిమి.. అని వ్యాఖ్యలు చేస్తే వాటిని ఎలా చూడాలి.. ఇంత దారుణంగా ప్రవర్తిస్తున్న మీ మీద ఎటువంటి చర్యలు తీసుకోవాలి.. అధికారంలో ఉన్న కాబట్టి ఏదైనా చెల్లిపోతుంది అనుకుంటున్నారా..









# క్రికెట్ లవర్స్ కు గుడ్ న్యూస్

విశాఖపట్టణం, జూన్ 11, విశాఖపట్నం వాసులకు గుడ్ న్యూస్.. మరీ ముఖ్యంగా ఉత్తరాంధ్రలోని క్రికెట్ అభిమానులకు ఇది పండగలాంటి వార్తనే చెప్పొచ్చు. ఎందుకంటే ప్రపంచకప్ మ్యాచులను వీక్షించే అవకాశం దక్కనుంది. అది కూడా ఒకటీ రెండు కాదు. ఏకంగా ప్రపంచకప్ మ్యాచ్‌లను ఐదింటిని చూసే అవకాశం దక్కింది. త్వరలోనే మహిళల వన్డే ప్రపంచకప్ 2025 జరగనున్న సంగతి తెలిసిందే. 2025 మహిళల వన్డే ప్రపంచకప్ మ్యాచ్‌ల కోసం ఐసీసీ ఇటీవల వేదికలను ఖరారు చేసింది. అందులో విశాఖపట్నం కూడా ఉంది. ఈ నేపథ్యంలోనే విశాఖపట్నంలోని ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో మహిళల ప్రపంచకప్‌కు సంబంధించి ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి. ఈ విషయాన్ని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని (కేశినేని శివనాథ్) వెల్లడించారు.ఐదు ప్రపంచకప్ మ్యాచ్‌లతో పాటుగా ఒక వన్డే మ్యాచ్‌కు విశాఖపట్నం ఆతిథ్యం ఇవ్వనున్నట్లు కేశినేని చిన్ని వివరించారు. ఈ క్రమంలోనే విశాఖపట్నం స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దనున్నట్లు వెల్లడించారు. మరోవైపు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో క్రికెట్ గ్రౌండ్లు నిర్మించేందుకు ఏసీఏ ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. తొలివిడతగా కర్నూలు, నెల్లూరులో క్రికెట్ స్టేడియాల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు వివరించారు. అలాగే త్వరలోనే ఆంధ్రా ప్రీమియర్ లీగ్ నిర్వహణ కోసం ఏసీఏ ప్రణాళికలు రచిస్తోందని తెలిపారు.45 రోజుల్లోనే విశాఖపట్నం స్టేడియాన్ని ఆధునీకరించామని.. ఈ ఏడాదిలో రెండు ఐపీఎల్ మ్యాచ్‌లను కూడా నిర్వహించినట్లు కేశినేని శివనాథ్ గుర్తు చేశారు. స్టేడియం అప్‌గ్రేడ్ మీద బీసీసీఐ, ఐసీసీ కూడా సంతృప్తి వ్యక్తం చేసిందన్నారు. దీంతోనే విశాఖపట్నంలో మహిళల ప్రపంచకప్ మ్యాచ్‌లు నిర్వహించేందుకు బీసీసీఐ నుంచి అనుమతి వచ్చినట్లు తెలిపారు. దీర్ఘకాలిక ప్రణాళికల్లో భాగంగా అమరావతిలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఇందుకోసం ప్రభుత్వాన్ని 65 ఎకరాల భూమిని కోరినట్లు కేశినేని శివనాథ్ వెల్లడించారు. అమరావతి స్పోర్ట్స్ సిటీలో ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియం నిర్మించనున్నట్లు వెల్లడించారు. అలాగే జిల్లా క్రికెట్ సంఘాలకు అందించే గ్రాంటును కూడా 20 లక్షల నుంచి రూ.40 లక్షలకు పెంచినట్లు ఏసీఏ అధ్యక్షుడు కేశినేని చిన్ని వివరించారు.

# మణిపూర్ లోమళ్లీ మంటలు

ఈశాన్య రాష్ట్రం మణిపూర్ మళ్లీ మండుతోంది. మెయితీ తెగకు చెందిన అరంబాయ్ తెంగోల్ వర్గం కీలక నేత కానన్ సింగ్‌తో పాటుగా మరి కొందరిని శనివారంనాడు అరెస్టు చేయడంతో మరోసారి ఘర్షణలు మొదలయ్యాయి. కానన్ సింగ్‌కు మెయితీలలో గట్టి పట్టు ఉంది. అయితే మణిపూర్ హింసాకాండలో పాత్ర ఉందన్న ఆరోపణలతో ఆయనను అరెస్టు చేశారు. కానన్ సింగ్‌ను అరెస్టు చేసినందుకు నిరసనగా ఆందోళనకారులు ఆదివారం రోడ్లపైకి వచ్చి పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగారు. నిషేధాజ్ఞలను సైతం లెక్కచేయకుండా ఆందోళనలు చేశారు. తమ నాయకుడిని విడుదల చేయాలంటూ కొందరు వంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మాహుతి చేసుకుంటామని బెదిరించారు. దీంతో ముందు జాగ్రత్త చర్యగా ఇంఫాల్ లోయలోని ఐదు జిల్లాల్లో ఇంటర్నెట్ సేవలను రద్దు చేశారు. కొన్ని చోట్ల కర్ఫ్యూను సైతం విధించారు.మరోవైపు మణిపూర్‌లో తాజా హింసాకాండపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఢిల్లీలో రెండు రోజులుగా అధికారులతో ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహిస్తున్నారు. కేంద్రం పిలుపు మేరకు మణిపూర్ మాజీ ముఖ్యమంత్రి బీరెన్ సింగ్ అమిత్‌షాతో చర్చలు జరపడం కోసం సోమవారం ఢిల్లీకి హుటాహుటిన బయలుదేరి వెళ్లారు. అయితే మణిపూర్ అల్లర్లు ఇప్పటికిప్పుడు మొదలైనవి కావు. గత రెండేళ్లుగా అక్కడ కుకీ గిరిజనులు, మైదాన ప్రాంతానికి చెందిన మెజారిటీ మెయితీల మధ్య ఘర్షణలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ అల్లర్లలో 260 మందికిపైగా మరణించారు. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. వీరిలో చాలా మంది ఇప్పటికీ శరణార్థి శిబిరాల్లోనే తలదాచుకుని ఉన్నారు. కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం సొంతపార్టీ ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ ప్రభుత్వాన్ని రద్దు చేసి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించినా పరిస్థితులు కొలిక్కి రాలేదు.కేంద్ర హోం శాఖ మాజీ కార్యదర్శి అజయ్ కుమార్ భల్లాను గవర్నర్‌గా నియమించడంతో రాష్ట్రంలో శాంతి నెలకొంటుందని అందరూ భావించారు. గత ఫిబ్రవరిలో రాష్ట్రపతిపాలన అమలులోకి వచ్చాక రాష్ట్రం కాస్త శాంతించినట్లు కనిపించినా ఇప్పుడు మళ్లీ హింసాకాండ మొదలైంది. మైదాన ప్రాంతాలకు చెందిన మెజారిటీ మెయితీ తెగ తమకు కూడా గిరిజన హోదా కల్పించాలని గత కొన్నేళ్లుగా ఆందోళన చేస్తూ వస్తున్నారు. దీన్ని కొండ ప్రాంతాలకు చెందిన కుకీ తెగ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మెయితీలకు గిరిజన హోదా కల్పించినట్లయితే తమ ప్రాంతాలపై వారి ఆధిపత్యం మొదలవుతుందని, తమ ఉనికికే ప్రమాదం ఏర్పడుతుందనేది వారి భయం. అయితే మెయితీలకు గిరిజన హోదా కల్పించాలని రాష్ట్రప్రభుత్వానికి సిఫార్సు చేస్తూ 2023 మేలో మణిపూర్ హైకోర్టు తీర్పునివ్వడం అగ్నికి ఆజ్యం పోసినట్లయింది.ఒక్కసారిగా రాష్ట్రం అగ్నిగుండంగా మారింది. మెయితీ తెగకు చెందిన గ్రామాలపై కుకీలు దాడి చేయడం, కుకీలకు చెందిన మహిళలను మెయితీ వర్గం ప్రజలు చెరబట్టడం, పలువురు హత్యకు గురికావడంతో మణిపూర్ అంతటా ఉద్రిక్తత నెలకొంది.కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం తమ పార్టీకే చెందిన బీరెన్ సింగ్ ప్రభుత్వంపై ఎలాంటి చర్యలు తీసుకోకపోగా పరోక్షంగా ఆయనకు మద్దతుగా నిలిచింది. విపక్షాలన్నీ బీరెన్ సర్కార్‌ను తప్పించాలని డిమాండ్ చేసినా కేంద్రం పట్టించుకోలేదు. ఇంత జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఒక్కసారి కూడా మణిపూర్‌లో పర్యటించి అక్కడి ప్రజలకు భరోసా కల్పించలేదు. పైగా ప్రతిపక్షాలకు చెందిన నేతలు మణిపూర్‌లో పర్యటించడానికి యత్నిస్తే అడ్డుకోవడానికి అన్ని రకాల ప్రయత్నించారు. అయితే రానురాను పరిస్థితి చేయిదాటి పోతోందని భావించిన కేంద్రం చివరికి బీరెన్ సింగ్‌ను పదవినుంచి తప్పించినప్పటికీ రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయకుండా సుప్త చేతనావస్థలోనే ఉంచింది రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడితే మళ్లీ బిజెపి ప్రభుత్వాన్ని గద్దెనెక్కించాలన్నది కేంద్రం ఉద్దేశంగా కనిపిస్తోంది. ఇటీవల మణిపూర్‌కు చెందిన పలువురు బిజెపి ఎంఎల్ఎలు ఢిల్లీలో అమిత్ షాను కలిసి రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పడమే దీనికి నిదర్శనం. మణిపూర్ ఉద్రిక్తతలను కేంద్రం ఇప్పటికీ శాంతిభద్రతల సమస్యగానే చూస్తుండడం విచారకరం. రాష్ట్రంలో రెండు బలమైన తెగల మధ్య కొనసాగుతున్న హింసాకాండకు శాశ్వతంగా ముగింపు పలికే దిశగా చర్యలు చేపట్టకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కేంద్ర హోంశాఖ కార్యదర్శిగా పని చేసిన భల్లాకు రాష్ట్రంలోని పరిస్థితులపై స్పష్టమైన అవగాహన ఉంది.కూడా రాష్ట్రంలో శాంతిని నెలకొల్పే బాధ్యతను పూర్తిగా ఆయనకు అప్పజెప్పింది. అయితే గవర్నర్‌గా బాధ్యతలు స్వీకరించి నాలుగు నెలలు గడిచినప్పటికీ భల్లా ఇరువర్గాలతో శాంతి చర్చలకు ప్రయత్నం చేయకపోవడం ఆశ్చర్యకరం.మరోవైపు గత రెండేళ్ల కాలంలో దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పర్యటించిన ప్రధాని మణిపూర్‌లో ఒక్కసారి కూడా పర్యటించకపోవడంపై రాజకీయ పార్టీలేకాక మేధా వివర్గాలు కూడా విమర్శలు గుప్పిస్తున్నాయి. దేశానికి ప్రధానిగా అన్ని రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడాల్సిన మోడీ సరిహద్దు రాష్ట్రమైన మణిపూర్‌ను మాత్రం ఎందుకు నిర్లక్షం చేస్తున్నారనేది ఎవరికీ అంతుబట్టని విషయంగా మారింది. చిన్న రాష్ట్రమైనా సరిహద్దు రాష్ట్రంగా దీనికి ఎంతో ప్రాధాన్యత ఉంది. సుదీర్ఘ కాలం శాంతిభద్రతల సమస్య కారణంగా రాష్ట్రంలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడింది. ప్రజలు సైతం అభద్రతా భావంతోనే రోజులు వెళ్లదీస్తున్నారు. ఈశాన్య రాష్ట్రాలన్నీ కూడా చాలా సున్నితమైనవని అందరికీ తెలిసిందే. ఈ దృష్టానైనా మణిపూర్ జాతుల సమస్యకు వీలైనంత త్వరలో ఓ శాశ్వత పరిష్కారాన్ని కనుగొనడం అత్యవసరం. ప్రపంచ స్థాయి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్న ప్రధాని మోడీకి ఈ సమస్యను పరిష్కరించడం పెద్ద కష్టమేమీ కాదు. అందుకు కావలసింది సంకల్పమే. అది జరగనంత కాలం మణిపూర్ రావణకాష్ఠం లాగా రగులుతూనే ఉంటుంది.

# అమెరికాలో లూటీ...

లాస్ ఏంజిల్స్, జూన్ 11, (న్యూస్ పల్స్) అగ్రరాజ్యంలోని లాస్ ఏంజెల్స్ ప్రాంతంలో ప్రస్తుతం గొడవలు జరుగుతున్నాయి. అక్కడ పరిస్థితి ఏమాత్రం బాగోలేదు. ప్రజలు వీధుల్లోకి వచ్చి గొడవలు చేస్తున్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు.. ఇప్పటి అక్కడ భారీ స్థాయిలో నష్టం చోటుచేసుకుంది. కార్యాలయాలు మూతపడ్డాయి. ప్రభుత్వం అత్యవసర పరిస్థితిని విధించింది. పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు. అయినప్పటికీ నిరసనకారులు ఆగడం లేదు. ఇక కొన్నిచోట్ల నిరసనకారులు విధ్వంసాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా షాపింగ్ మాల్స్ లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. గుంపులుగా వెళ్లి లూటీలు చేస్తున్నారు. ఆ దారుణానికి సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో విపరీతంగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా శ్వేత దేశంలో స్థిరపడిన ఇతర దేశస్తులు ఈ వీడియోలను సోషల్ మీడియాలో ప్రముఖంగా ప్రచారం చేస్తున్నారు. మొత్తంగా చూస్తే అమెరికాలో కూడా అత్యంత అధ్వానమైన పరిస్థితులు ఉన్నాయని తెలుస్తోంది.పిల్లిని ఒక గదిలో బంధిస్తే.. దానిపై దాడికి పాల్పడితే అది ఒక్కసారిగా ప్రతి దాడి చేసినట్టు.. లాస్ ఏంజిల్స్ లో కూడా పరిస్థితి అలానే ఉంది. అక్కడ ప్రజలు నిర్బంధించడంతో వారిలో ఆగ్రహం కట్టలు తెంచుకున్నది. ప్రభుత్వంపై తిరుగుబాటు మొదలైంది. పోలీసులపై దాడులు చేసే స్థాయికి దిగజారింది. అయితే కొంతమంది నిరసనకారులు సహనం కోల్పోయి అడ్డగోలుగా విధ్వంస కార్యక్రమాలు చేపడుతున్నారు. దుకాణాలలో లూటీలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ ఆస్తులకు నష్టం చేకూర్చుతున్నారు. అందువల్లే అక్కడ పోలీసులు కర్ఫ్యూ విధిస్తున్నారు.షాపింగ్ మాల్స్ మూసివేసినప్పటికీ దొడ్డి దారిన వెళ్తున్న నిరసనకారులు వాటిలో ఉన్న సామాగ్రి.. డబ్బులు దొంగిలిస్తున్నారు. అయితే ఈ తరహా దారుణాలు గత రెండు రోజుల వ్యవధిలో పెరిగిపోయాయని గ్లోబల్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. ప్రపంచానికి నాగరికత నేర్పామని గొప్పలు చెప్పే అమెరికాలో ఇటువంటి దారుణాలు చోటు చేసుకోవడం నిజంగా ఆశ్చర్యకరంగా ఉందని అంతర్జాతీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. అమెరికా కూడా ఒక సాధారణ దేశమేనని.. దానిని ప్రత్యేకంగా చూడాల్సిన అవసరం లేదని వారు ఉటంకిస్తున్నారు. " అమెరికాలో కూడా అంత గొప్పగా పరిస్థితి లేదు. ఇప్పటికే ట్రంప్ ఆధ్వర్యంలో అక్కడ ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.. రోజురోజుకు ప్రజలలో ఆగ్రహం పెరుగుతోంది. ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు ప్రపంచ వ్యాప్తంగా ప్రభావాన్ని చూపిస్తున్నాయి. ముఖ్యంగా ప్రపంచ దేశాలలో అమెరికా పరపతిని తగ్గిస్తున్నాయి.. ఇది ఎక్కడదాకా వెళ్తుందో తెలియదు. ఇప్పటికైతే జరుగుతున్న దారుణాలు విపరీతమైన పరిణామాలకు కారణమవుతున్నాయి. ఇదంతా చూస్తుంటే బాధ కలుగుతుందని" నెటిజన్లు సోషల్ మీడియాలో పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కారానికి అమెరికా అధికార ప్రభుత్వం చొరవ తీసుకోవాలని వారు సూచిస్తున్నారు.

# కేసీఆర్ వెంట్రుక కూడా పీకలేరు



హైదరాబాద్, జూన్ 11 శేశ్వరం లాంటి ప్రాజెక్టును వేరే దేశాల్లో కట్టిఉంటే గొప్పగా కీర్తించి సత్కారాలు చేసే వాళ్లను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అభిప్రాయపడ్డారు. కానీ కుసంస్కారం, కుళ్లు రాజకీయాలు ఉన్న భారత్‌లో ఇలాంటివి ఆశించడం అత్యాశే అవుతుందన్నారు. కేసీఆర్‌ను ఎలాగైనా ఇరికించాలన్న కుట్రతో బీజేపీ, కాంగ్రెస్ కలిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగా 45 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే ప్రాజెక్టును ఇలా బద్నా చేసేందుకు కుయుక్తులు పన్నారని అన్నారు. రెండు రోజుల క్రితం హరీష్‌రావు ఇచ్చిన ప్రజంటేషన్ చూసి ఉంటే కచ్చితంగా కాళేశ్వరం ప్రాజెక్టుపై పూర్తి అవగాహన వచ్చేది అని అన్నారు కేటీఆర్. ఉన్న అనుమానాలు, అపోహలను క్లియర్ చేసేలా ఆ ప్రజంటేషన్ ఉందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టును కేబినెట్ ఆమోదంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేశారు. ఒక ప్రాజెక్టు కట్టాలని, ఎంత డబ్బులు పెట్టాలనే, ఎన్ని ఎకరాలకు నీళ్లు ఇవ్వాలనే విషయాలు గురించి ఆలోచించి ప్రభుత్వాలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటాయని అన్నారు. ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను అమలు పరచాల్సింది ప్రభుత్వ యంత్రాంగమని తెలిపారు. ఇందులో దాచడానికి దాపరికం ఏం లేదన్నారు. ఈ దేశంలో మాత్రం ఇదిగో పులి అంటే అదిగో తోక అన్నట్టు మారిపోయిందన్నారు కేటీఆర్. మేడిగడ్డపై ఏదో జరిగిందని ఓ నాయకుడు అంటే అవును జరిగిపోయిందని మరో వ్యక్తి మాట్లాడుతున్నారన్నారు. రాజకీయ ప్రయోజనాలు ఎక్కువైపోయి బీజేపీ, కాంగ్రెస్ ఒకరినొకరు కాపాడుకునే పనిలో ఉన్నారని ఆరోపించారు. కాళేశ్వరం వల్ల జరిగిన మంచి ప్రజలకు తెలుసన్నారు కేటీఆర్. ఎంత విస్తీర్ణంలో వ్యవసాయం జరిగిందో లెక్కలు చెబుతున్నాయని పేర్కొన్నారు. ఎంత దిగుబడి వచ్చిందో కూడా ప్రజలకు బాగా తెలుసు అన్నారు. ఇదంతా మంత్రివర్గ నిర్ణయమని ఈటల రాజేందర్ కూడా చెప్పారని గుర్తు చేశారు. ఈ నిర్ణయంలో ప్రతి మంత్రి భాగమై ఉన్నారని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి అక్రమాలు జరగలేదని స్పష్టం చేశారు. ఇంత ప్రాజెక్టును అత్యంత వేగంగా పూర్తి చేసిన వ్యక్తిగా కేసీఆర్‌కు వేరే దేశాల్లో అయితే పురస్కారం ఇచ్చే వాళ్లు అని అన్నారు కేటీఆర్. భారత దేశంలో ఈ మధ్య నాలుగేళ్ల కాలంలో ఇలాంటి ప్రాజెక్టును పూర్తి చేసిన ప్రాజెక్టు అసాధ్యమన్నారు. నర్మదా, బాక్రానంగల్, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు దశాబ్దాలు కట్టారని గుర్తు చేశారు. కానీ అద్భుతం చేసిన కేసీఆర్‌కు కమిషన్లు, నోటీసులు, విచారణ పేరుతో వేధింపులు లభిస్తున్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి తనకు పిల్లను ఇచ్చిన మామ దగ్గర కూర్చొని నేర్చుకుంటే మంచిదన్నారు కేటీఆర్. ఐదు నిమిషాలు కూర్చొని బుద్దీ జ్ఞానం తెచ్చుకుంటే బెటర్ అన్నారు. 94వేల కోట్ల ఖర్చుతో నిర్మించిన ప్రాజెక్టులో లక్ష కోట్ల అవినీతి అని తెలివితక్కువోడే అంటారనే మాటలు గుర్తు చేశారు. ఆ తెలివి తక్కువ వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు. వంద కంపోనెంట్స్ ఈ ప్రాజెక్టులో ఉంటే కేవలం మేడిగడ్డ వద్ద జరిగిన రెండు పిల్లర్లు పగుళ్లు వచ్చిందన్నారు. ఇది కూడా కాంగ్రెస్ నాయకుల ఏదో చిల్లర పని చేసి ఉంటారని సంచలన ఆరోపణలు చేశారు. ఇలాంటి వాటికి భయపడేది లేదన్నారు కేటీఆర్. కచ్చితంగా న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్టు వెల్లడించారు. రేపు ప్రజాకోర్టుల్లో ఈ పార్టీలకు శిక్ష పడుతుందని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి లాంటి చిల్లరగాడి వల్ల తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు. కేసీఆర్ వెంట్రుక కడా పీకలేరని ఘాటుగా మాట్లాడారు. రేవంత్ గురువునే రాష్ట్రం నుంచి తరిమేసిన చరిత్ర కేసీఆర్‌ది అని చంద్రబాబు అంశాన్ని ప్రస్తావించారు. కచ్చితంగా రేవంత్ రెడ్డికి అలాంటి గతే పడుతుందని హెచ్చరించారు.

## డ్యాన్సతో దుమ్ము రేపారు

హైదరాబాద్, జూన్ 11 దివ్వెల మాధురి పెద్ద కుమార్తె వాణి ఫంక్షన్ హైదరాబాదులో అట్టహాసంగా జరిగింది. ఆదివారం జరిగిన ఈ ఫంక్షన్ లో ఓఉఅ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి జంట తెగ సందడి చేసింది. స్టెప్పులతో ఈ జంట చేసిన స్టేజ్ పెర్ఫార్మెన్స్ అందరినీ ఆకట్టుకుంది. మిరిమిట్లు గొలిపే లైటింగ్, కలర్ ఫుల్ బ్యాక్ గ్రౌండ్, భారీ డెకరేషన్ తో పెద్ద స్టేజ్ నే ఏర్పాటు చేశారు. అందుకు తగ్గట్టు కాస్ట్లీ కాస్ట్యూమ్స్ తో ఓల్డ్ సాంగ్స్ కి తగ్గ స్టెప్స్ వేసి స్టేజ్ ను షేక్ చేశారు దువ్వాడ, దివ్వెల జంట.దువ్వాడ, దివ్వెల జంట స్వస్థలం శ్రీకాకుళం జిల్లా అయినప్పటికీ వకుళ సిల్క్స్ పేరిట ఈ జంట హైదరాబాద్ లో వస్త్ర వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. దీంతో ఇటీవల ఎక్కువగా ఈ జంట హైదరాబాద్ లో ఉంటుంది. ఈ నేపథ్యంలోనే మాధురి తన కుమార్తె ఆఫ్ శారి ఫంక్షన్ ను హైదరాబాద్ లోనే జరిపించారు.

# కొత్త రికార్డులను రాస్తున్న వైట్ మెటల్



ముంబై, జూన్ 11, (న్యూస్ పల్స్) వెండి ధరలు ఇటీవల కాలంలో పెట్టుబడిదారులను ఇన్వెస్టర్లను బాగా ఆకర్షిస్తున్నాయి. రోజురోజుకూ రికార్డులను తిరగరాస్తున్న వెండి ధరలు ఇప్పుడు కొత్త శిఖరాలను చేరుకుంటున్నాయి. నిపుణుల అంచనా ప్రకారం.. ఈ దీపావళి నాటికి వెండి ధరలు కిలోకు రూ.1.30 లక్షలు దాటే అవకాశం ఉంది. ఈ అంచనా కేవలం ఇన్వెస్టర్లకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఒక పెద్ద సంకేతం. మరి వెండి ధరలు ఎందుకు పెరుగుతున్నాయి? భవిష్యత్తులో ఎలా ఉండబోతున్నాయి? అనేది ఇప్పుడు వివరంగా చూద్దాం.కేడియా అడ్వైజరీ డైరెక్టర్ అజయ్ సురేష్ కేడియా ప్రకారం.. దీపావళి నాటికి వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉంది. వెండి ధర కిలోకు రూ.1.25 లక్షల నుండి రూ.1.30 లక్షల వరకు వెళ్లవచ్చని ఆయన అంచనా వేశారు. దీనికి అతి పెద్ద కారణం ప్రపంచ మార్కెట్‌లో సాంకేతిక బ్రేకౌట్ అని ఆయన తెలిపారు. ఇటీవల వెండి అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్‌కు 37 డాలర్ల స్థాయిని తాకింది. ఇది ఒక ముఖ్యమైన మైలురాయి. అమెరికా, చైనా మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు తగ్గడం వల్ల పారిశ్రామిక డిమాండ్ పెరిగింది. వెండి దాదాపు 53-56శాతం వరకు పారిశ్రామిక రంగాల్లో ఉపయోగించబడుతుంది. ముఖ్యంగా క్లీన్ ఎనర్జీ, 5ఉ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ వాహనాలు వంటి వాటిల్లో దీనికి డిమాండ్ నిరంతరం పెరుగుతోంది.అజయ్ కేడియా చెప్పినట్లుగా.. ప్రస్తుతం గోల్డ్-సిల్వర్ నిష్పత్తి 91 దగ్గర ఉంది. దీని అర్థం ఏంటంటే.. బంగారంతో పోలిస్తే వెండి ఇంకా పెట్టుబడికి ఆకర్షణీయంగా ఉంది. చరిత్రలో ఈ నిష్పత్తి 90 కంటే ఎక్కువ ఉన్నప్పుడు, అది తగ్గినప్పుడు వెండి ధరలు వేగంగా పెరిగేవి. సిల్వర్ ఇన్‌స్టిట్యూట్ తాజా నివేదిక ప్రకారం.. వెండి సరఫరాలో కొరత, డిమాండ్ పెరుగుదల కారణంగా.. ఇది వరుసగా ఐదవ సంవత్సరం కూడా లోటులో ఉంది. ఈ లోటు ధరలను మరింత పెంచుతోంది.వెండిలో పెట్టుబడులను పెంచడంలో ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ పాత్ర చాలా కీలకమైనది. గతంలో ధనతేరస్ లేదా అక్షయ తృతీయ వంటి పండుగలకు మాత్రమే వెండిని కొనేవారు. కానీ ఇప్పుడు ప్రజలు దీనిని ఒక పెట్టుబడి ఎంపికగా చూస్తున్నారు. డిజిటల్ వెండి, ఈటీఎఫ్‌ల ద్వారా చిన్న ఇన్వెస్టర్లు కూడా ఇందులో పాల్గొంటున్నారు. మ్యూచువల్ ఫండ్స్ కూడా మల్టీ-అసెట్ ఫండ్స్‌లో వెండిని చేర్చడం ప్రారంభించాయి. దీనివల్ల దీని ప్రజాదరణ మరింత పెరిగిందికేడియా అంచనా ప్రకారం.. వెండి ధరలు ఈ సంవత్సరం చివరి నాటికి ముఖ్యంగా దీపావళి నాటికి రూ. 1.30 లక్షలకు చేరుకోవచ్చు. గత 60 రోజుల్లో వెండి 24శాతం రాబడిని ఇచ్చింది. ఇది ఇతర పెట్టుబడి ఎంపికల కంటే చాలా ఎక్కువ. పారిశ్రామిక డిమాండ్, సరఫరాలో కొరత, పెట్టుబడిదారుల ఆసక్తి పెరుగుదల కారణంగా వెండి ఈ జోరు కొనసాగించే అవకాశం ఉంది.బంగారంతో పోలిస్తే వెండిని రాబడి కోసం ఒక మంచి ఎంపికగా పరిగణిస్తున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. లాంగ్ టర్మ్ పెట్టుబడికి ఇది ఒక సువర్ణావకాశం. ఈ దీపావళికి మీరు పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తున్నట్లయితే వెండిపై ఒక కన్ను వేసి ఉంచండి. వెండి ధరలు తమ రికార్డులను బద్దలు కొట్టి, కొత్త రికార్డులను సృష్టించవచ్చు.

## కొత్త టోల్ విధానం.. ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్

కొత్త విధానం ప్రకారం... అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇప్పుడు వాహనదారులు తాము ప్రయాణించిన దూరాన్ని బట్టి మాత్రమే టోల్ రుసుము చెల్లించాలి.కేంద్ర ప్రభుత్వం త్వరలో దేశవ్యాప్తంగా కొత్త టోల్ విధానాన్ని అమలు చేయనుంది. దీని ద్వారా జాతీయ రహదారులపై ప్రయాణించే వారికి భారీ ఉపశమనం లభించనుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ కొత్త టోల్ విధానం వచ్చే వారం లేదా పది రోజుల్లో అమలులోకి రావచ్చు. టోల్ వసూలుకు సంబంధించిన ప్రస్తుత వ్యవస్థను మరింత పారదర్శకంగా, సౌకర్యవంతంగా, సరసమైనదిగా మార్చడమే దీని ప్రధాన లక్ష్యం.కొత్త విధానం ప్రకారం? అత్యంత ముఖ్యమైన మార్పు ఏమిటంటే, ఇప్పుడు వాహనదారులు తాము ప్రయాణించిన దూరాన్ని బట్టి మాత్రమే టోల్ రుసుము చెల్లించాలి. అంటే, ఒక వాహనం కేవలం 10 కిలోమీటర్ల దూరం మాత్రమే ఎక్స్‌ప్రెస్‌వే లేదా జాతీయ రహదారిని ఉపయోగించినట్లయితే, దానికి అనుగుణంగానే టోల్ చెల్లించాల్సి ఉంటుంది. దీనివల్ల తక్కువ దూరం ప్రయాణించే వారికి కూడా పూర్తి టోల్ స్లాబ్‌ను చెల్లించాల్సిన పరిస్థితి నుంచి ఉపశమనం లభిస్తుంది. ప్రస్తుతం ఒక టోల్ ప్లాజాను దాటితే, ఎంత దూరం ప్రయాణించినా నిర్దిష్ట రుసుము చెల్లించాల్సి వస్తుంది. కొత్త విధానంతో ఈ సమస్య పరిష్కారమవుతుంది.కొత్త వ్యవస్థలో ప్రతి టోల్ బూత్ వద్ద అత్యాధునిక కెమెరాలను ఏర్పాటు చేస్తారు. ఈ కెమెరాలు వాహనాల నంబర్ ప్లేట్‌లను స్కాన్ చేస్తాయి. అదే సమయంలో, ఫాస్టాగ్ ద్వారా వాహనదారుల బ్యాంకు ఖాతా నుండి టోల్ మొత్తం ఆటోమేటిక్‌గా కట్ అవుతుంది. ఈ సాంకేతికత ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్, ఫాస్టాగ్‌లను కలిపి పనిచేస్తుంది. దీనివల్ల టోల్ ప్లాజాల వద్ద ఏర్పడే పొడవైన క్యూలు, ట్రాఫిక్ జామ్‌ల నుండి విముక్తి లభిస్తుంది. అంతేకాకుండా, టోల్ దొంగతనం, మోసాలపై కూడా అడ్డుకట్ట పడుతుంది. ప్రయాణికులు టోల్ ప్లాజాల వద్ద ఆగి డబ్బులు చెల్లించాల్సిన అవసరం ఉండదు, ఇది సమయాన్ని ఆదా చేస్తుంది.ఈ కొత్త టోల్ విధానం ప్రస్తుత వ్యవస్థతో పోలిస్తే మరింత పారదర్శకంగా, వినియోగదారునికి అనుకూలంగా ఉంటుంది. టోల్ మొత్తం నేరుగా వాహన యజమాని ఖాతా నుండి కట్ అవుతుంది. కాబట్టి నగదు లావాదేవీలు, వివాదాలకు అవకాశం ఉండదు. ప్రయాణికులు పదే పదే ఆగాల్సిన అవసరం ఉండదు.ప్రభుత్వం ఈ కొత్త చొరవ ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా, ట్రాఫిక్ జామ్‌లు, ఇంధన వృధా, సమయం వృధాను కూడా తగ్గిస్తుంది. కొత్త టోల్ విధానం అమలులోకి వచ్చిన తర్వాత దేశవ్యాప్తంగా రహదారులపై ప్రయాణించడం గతంలో కంటే మరింత చౌకగా, వేగంగా, సౌకర్యవంతంగా ఉంటుందని ఆశిస్తున్నారు. ఇది దేశ ఆర్థిక వ్యవస్థకు కూడా సానుకూల ప్రభావం చూపుతుంది. ఎందుకంటే వస్తువుల రవాణా ఖర్చులు తగ్గే అవకాశం ఉంది.

## కరోనా వైరస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

న్యూ డిల్లీ జూన్ 11: దేశంలో కరోనా వైరస్ కలకలం రేపుతోంది. గత కొన్నిరోజులుగా అన్ని రాష్ట్రాల్లోనూ కొత్త కేసులు వెలుగు చూస్తున్నాయి. తాజాగా దేశంలో క్రియాశీల కేసుల సంఖ్య 7వేలు దాటింది. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందు జాగ్రత్త చర్యలు చేపడుతోంది. ఇందులో భాగంగానే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తో భేటీకి ముందు మంత్రులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ టెస్టు చేయించుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిసింది. ఈ మేరకు సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ ప్రముఖ జాతీయ మీడియా ఇండియా టుడే నివేదిస్తోంది.కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ డేటా ప్రకారం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి బుధవారం ఉదయం 8 గంటల వరకూ 306 మందికి పాజిటివ్‌గా తేలింది. కేరళలో అత్యధికంగా నిన్న ఒక్కరోజే 170 కేసులు బయటపడ్డాయి. ఆ తర్వాత గుజరాత్‌లో 114 కేసులు వెలుగు చూశాయి. తాజా కేసులతో కలిపి దేశంలో మొత్తం యాక్టివ్ కేసుల సంఖ్య 7,121కు పెరిగింది. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ 8,573 మంది మహమ్మారిబారి నుంచి కోలుకున్నారు. 24 గంటల్లో ఆరు మరణాలు సంభవించాయి. మహారాష్ట్రలో ఒకరు, కర్ణాటకలో ఇద్దరు, కేరళలో ముగ్గురు కొవిడ్ కారణంగా ప్రాణాలు కోల్పోయారు. దీంతో ఈ ఏడాది ఇప్పటి వరకూ కరోనా కారణంగా మరణించిన వారి సంఖ్య 74కి ఎగబాకింది.

# మస్క్ కు పుతిన్ పిలుపు



మాస్కో, జూన్ 11, (న్యూస్ పల్స్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ మధ్య సంబంధాలు గత కొంతకాలంగా ఒడిదొడుకులకు లోనవుతున్నాయి. మే నెలలో రిపబ్లికన్ పార్టీ ప్రవేశపెట్టిన ట్యాక్స్ బిల్లును మస్క్ వ్యతిరేకించడం ఈ వివాదానికి ప్రధాన కారణంగా మారింది. ఇరువురూ ఒకరిపై ఒకరు తీవ్ర విమర్శలు చేసుకున్నారు. ట్రంప్ సన్నిహితుడు, గతంలో శ్వేతసౌధం సలహాదారుడిగా పనిచేసిన స్టీవ్ బెనాన్, మస్క్‌ను 'అక్రమ వలసదారు'గా అభివర్ణించి, అతన్ని దేశం నుంచి బహిష్కరించాలని, అలాగే స్పేస్‌ఎక్స్ సంస్థను సీజ్ చేయాలని అమెరికా ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఘటనలు మస్క్‌పై రాజకీయ ఒత్తిడిని మరింత పెంచాయి.ఈ వివాదం నడుస్తున్న తరుణంలో రష్యా నుంచి మస్క్‌కు ఊహించని ఆఫర్ వచ్చింది. రష్యాకు చెందిన స్టేట్ డూమా ఫెడరేషన్ కమిటీ ఛైర్మన్ దిమిత్రి నోవికోవ్, మస్క్‌కు రాజకీయ శరణార్థిగా ఆశ్రయం కల్పించేందుకు రష్యా సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఎడ్వర్డ్ స్నోడెన్‌కు రష్యా ఆశ్రయం కల్పించిన విధంగానే మస్క్‌కు కూడా అవకాశం ఇవ్వవచ్చని ఆయన సూచించారు. అయితే, మస్క్‌కు రాజకీయ శరణార్థిగా ఉండాల్సిన అవసరం లేదని, అతను తనదైన రాజకీయ వ్యూహంతో ముందుకెళ్తున్నాడని నోవికోవ్ అభిప్రాయపడ్డారు. ఈ ప్రతిపాదన మస్క్ రాజకీయ భవిష్యత్తుపై అంతర్జాతీయ చర్చను రేకెత్తించింది.ట్రంప్‌తో విభేదాల నేపథ్యంలో మస్క్ కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి ఆలోచిస్తున్నట్లు సూచనలు ఇచ్చారు. ఎక్స్ ప్లాట్‌ఫామ్‌లో తన ఫాలోవర్లను ఉద్దేశించి, 80 శాతం అమెరికన్లకు ప్రాతినిధ్యం వహించే కొత్త రాజకీయ పార్టీ స్థాపనకు ఇది సరైన సమయమా అని ప్రశ్నించారు. ఈ వ్యాఖ్యలు అమెరికా రాజకీయ వ్యవస్థలో మస్క్ ప్రభావాన్ని మరింత పెంచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, డెమోక్రట్లు తిరిగి అధికారంలోకి రావడాన్ని మస్క్ కోరుకోవడం లేదని దిమిత్రి నోవికోవ్ అభిప్రాయపడ్డారు, ఇది మస్క్ రాజకీయ ధోరణిని సూచిస్తుంది.ట్రంప్?మస్క్ వివాదంపై రష్యా క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ జోక్యం చేసుకోవడానికి నిరాకరించారు. ఈ సమస్యను అమెరికా అంతర్గత వ్యవహారంగా పేర్కొంటూ, దీనిని ట్రంప్ స్వయంగా పరిష్కరించుకుంటారని ఆయన అభిప్రాయపడ్డారు. రష్యా ఈ విషయంలో తటస్థ వైఖరిని కొనసాగిస్తున్నప్పటికీ, మస్క్‌కు రాజకీయ ఆశ్రయం కల్పించే ప్రతిపాదన అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చకు దారితీసింది.ఎలాన్ మస్క్‌కు రష్యా రాజకీయ ఆశ్రయం ప్రతిపాదించడం ఒక వైపు ఆశ్చర్యకరమైన పరిణామం కాగా, మరోవైపు ట్రంప్‌తో అతని విభేదాల కారణంగా ఆశ్రయం కల్పించడం రాజకీయ ఒత్తిడి వల్లనే జరిగినట్లు తెలుస్తోంది. మస్క్ రాజకీయ ఆలోచనలు, కొత్త పార్టీ ఏర్పాటు గురించిన ప్రస్తావన అతని రాజకీయ ఆసక్తిని సూచిస్తున్నాయి. అయితే, రష్యా ప్రతిపాదనను మస్క్ స్వీకరించే అవకాశం తక్కువగా కనిపిస్తున్నప్పటికీ, ఈ ఆఫర్ అతని అంతర్జాతీయ ప్రభావాన్ని హైలైట్ చేస్తుంది. ఈ ఘటనలు మస్క్ రాజకీయ, వ్యాపార జీవితంలో కీలకమైన మలుపును సూచిస్తున్నాయి, అలాగే అమెరికా రాజకీయ వ్యవస్థలో అతని పాత్రను మరింత బలపరుస్తున్నాయి.

# జేఎన్టీయూ విద్యార్థులకు షాక్..

## ఆ కోర్సు ఎత్తివేస్తూ సంచలన నిర్ణయం!

హైదరాబాద్, జూన్ 11, జేఎన్టీయూలో బీబీఏ చదవాలనుకుంటున్న విద్యార్థులకు వర్సిటీ షాక్ ఇచ్చింది. జేఎన్‌టీయూ వర్సిటీ కోర్సుల్లోంచి బీబీఏ కోర్సును రద్దు చేస్తున్నట్టు ప్రకటించింది. విద్యార్థులకు బోధించేందుకు లెక్చరర్లు లేని కారణంగా బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (బీబీఏ) కోర్సును రద్దు చేస్తున్నట్టు వర్సిటీ యాజమాన్యం ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తీసివేయాలని ఉన్నత విద్యా మండలిని జేఎన్టీయూ కోరింది.దేశంలోనే మొట్టమొదటి టెక్నాలజీ యూనివర్సిటీగా పేరొందింది యూనివర్సిటీ హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటి. అంతటి ప్రతిష్టాత్మక జేఎన్టీయూను సమస్యలు వీడటం లేదు. ముఖ్యంగా ప్రొఫెసర్ల కొరత ఈ వర్సిటీని పట్టిపీడిస్తోంది. మూడేళ్ళ, క్రితం కొత్తగా ప్రవేశ పెట్టిన బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ మేనేజ్ మెంట్ (బీబీఏ) కోర్సు బోధించేందుకు అధ్యాపకులు అందుబాటులో లేకపోవడంతో ఈ కోర్సును జేఎన్టీయూ రద్దు చేస్తున్నట్టు సంచలన నిర్ణయాన్ని ప్రకటించింది. 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలను నిలిపివేస్తూ 'దోస్త్' పోర్టల్ నుంచి బీబీఏ కోర్సును తొలగించాలని ఉన్నత విద్యా మండలిని కోరింది.మేనేజ్ మెంట్ కోర్సుల్లో భాగంగా మార్కెటింగ్, ఫైనాన్స్, మానవ వనరుల నిర్వహణ, ప్రొడక్షన్, ఆపరేషన్‌లో భాగంగా మూడేళ్ల క్రితం బీబీఏ కోర్సును జేఎన్టీయూ ప్రవేశపెట్టింది. ఇందులో భాగంగా ఒక్కో కోర్సులో 60 మందికి ప్రవేశం కల్పించారు. జేఎన్టీయూలో బీబీఏ కోర్సు పూర్తి చేస్తే క్యాంపస్ ఇంటర్వ్యూలతో పాటు ఎంబీఏ చదివేందుకు అవకాశాలు ఈజీగా లభించే అవకాశాలు ఉండడంతో ఈ కోర్సుకు భారీగా డిమాండ్ పెరిగింది. దీంతో భారీ సంఖ్యలో విద్యార్థులు ఈ కోర్సుల్లో చేరారు. అయితే, తాజాగా ఈ కోర్సు బోధించే లెక్చరర్లు రిటైర్ కావడంతో వర్సిటీలో స్టాఫ్ కొరత ఏర్పడినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో అఖిల భారత సాంకేతిక విద్యామండలి నిబంధనల మేరకు.. వర్సిటీలో బీబీఏ కోర్సును భోదించేందుకు రెగ్యులర్ లెక్చరర్లు లేకపోవడంతో కోర్సును రద్దు చేయాల్సి వచ్చిందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు.అయితే యూనివర్సిటీ అధికారుల నిర్ణయంపై విద్యార్థులు, విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్టు తెలుస్తోంది. టీచింగ్ స్టాఫ్ రిక్రూట్‌మెంట్ పై సరైన అవగాహన లేకుండా కోర్సును ప్రవేశపెట్టమే కాకుండా.. ఇప్పుడు అంతే అనాలోచితంగా కోర్సును రద్దు చేస్తున్నారని మండిపడుతున్నారు. నార్త్, సౌత్ ఇండియాలో బీబీఏ కోర్సు ఫుల్ డిమాండ్ ఉందని.. అలాంటి కోర్సును తొలగించడమేంటని ప్రశ్నిస్తున్నారు. బీబీఏ కోర్సులను భోదించే లెక్చరర్లు రిక్రూట్ చేసుకోవాలని.. కోర్సును తొలగించకుండా కొనసాగించాలని విద్యార్థి సంఘ నాయకులు అంటున్నారు.

# హైడ్రా చేతుల్లోకి గ్రేటర్...

## మాన్ సూన్ పనులు అప్పగింత

హైదరాబాద్, జూన్ 11, జీహెచ్ ఎంసీ నుంచి మరిన్ని అధికారాలు హైడ్రా అధీనంలోకి వెళ్లాయి. లేటెస్ట్‌గా మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను జీహెచ్ ఎంసీ నుంచి బదిలీ చేసి హైడ్రా పరిధిలోకి తెస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచి వానాకాల విపత్తు నిర్వహణ పనులను కూడా చేపడుతోంది హైడ్రా.ఇటీవల జీహెచ్ ఎంసీ రూ.11 కోట్లతో మాన్‌సూన్ ఎమర్జెన్సీ, ఇన్‌స్టంట్ రిపేర్స్ టీమ్ టెండర్లలో గోల్‌మాల్ వ్యవహారం పెద్ద దుమారం లేపింది. ఈ ఇష్యూపై ఎమ్మెల్సీ కవిత లేఖ రాయడంతో ఈ అంశంపై ఫోకస్ పెట్టింది ప్రభుత్వం. టెండర్ల అవకతవలకు ఇష్యూకు చెక్ పెట్టేలా నుంచి బదిలీ చేస్తూ హైడ్రాకు మాన్‌సూన్ ఎమర్జెన్సీ పనులను అప్పగించింది రేవంత్ సర్కార్.వర్షాకాలంలో గ్రేటర్ డిస్కం, జీహెచ్ ఎంసీ , పోలీస్, జలమండలి, హైడ్రా శాఖలు అత్యంత కీలకం.

అయితే ఇప్పటికే వర్షాలు పడుతుండటంతో మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ సరిగా లేక లోతట్టు ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితి. వాస్తవానికి ప్రతి ఏటా మే చివరి వారం నాటికల్లా మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ అమలుకు పూర్తి స్థాయిలో సిద్ధం చేయాలి.ఏరియాల వారీగా 140 బృందాలు, ప్రత్యేక వాహనాలు, స్టాటిక్ లేబర్స్, మినీ మొబైల్ మాన్‌సూన్ ఎమర్జెన్సీ టీమ్‌లను ఏర్పాటు చేసి వరద నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం ఇప్పటికే టెండర్లు పిలవాల్సిన అధికారులు ఆలస్యం చేశారు. లేటెస్ట్‌గా మాన్‌సూన్ బాధ్యతలను హైడ్రాకు అప్పగించడం, టెండర్ ద్వారా ఈ పనులు చేపట్టడంతో, తక్కువ సమయంలో ఇతర శాఖల సమన్వయం ఎంతవరకు సాధ్యమవుతుందో హైడ్రాకు సవాల్‌గా మారిందన్న చర్చ జరుగుతున్నది. జీహెచ్ ఎంసీ లోని ఒక కార్పొరేటర్ వార్డ్ పరిధిలో ఉండే వర్షాకాలం ఎమర్జెన్సీ టీమును వర్క్ ఇన్స్పెక్టర్ నుంచి మొదలు పెడితే జోనల్ కమిషనర్ వరకు ఆరుగురు ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తుంటారు. క్షేత్రస్థాయిలో ఉండే వర్క్ ఇన్స్పెక్టర్, ఏఈ, డీఈ, ఈఈ వంటి అధికారులందరూ డిప్యూటీ కమిషనర్, జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో పనిచేస్తారు. ఇప్పుడు హైడ్రాకు ఇంతస్థాయిలో వార్డు, సర్కిల్, జోనల్ వారీగా సిబ్బంది లేరు.అక్రమ నిర్మాణాలు, చెరువులు, నాళాల కబ్జాల ఫిర్యాదులను పరిశీలించి వాటిపై చర్యలు తీసుకోవడానికే హైడ్రాకు ఉన్న సిబ్బంది సరిపోవటం లేదు. దీంతో మాన్‌సూన్ టీమ్‌ల నిర్వహణ కోసం బాధ్యత హైడ్రాదే అయినా..వాళ్లు కూడా జీహెచ్ ఎంసీ సపోర్ట్ తీసుకోవాల్సిందే. అయితే హైడ్రా ఆర్డర్స్‌ను జీహెచ్ ఎంసీ సిబ్బంది సరిగ్గా అమలు చేస్తే ఇబ్బంది ఉండదు. కోఆర్డినేషన్ మిస్ అయితే జనాలకు ఇబ్బందులు తప్పవు. మాన్ సూన్ సిబ్బంది హైడ్రా కమిషనర్ చెప్పినట్టు వినాలంటూ ఆదేశాలు వస్తే బల్దియాకు హైడ్రా కమిషనర్ షాడో బాస్‌గా వ్యవహరించే పరిస్థితిలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే స్వతంత్రంగా వ్యవహరించాల్సిన నెమ్మదిగా హైడ్రా చేతుల్లోకి వెళ్తుందా అన్నా డౌట్స్ వ్యక్తం అవుతున్నాయి. ఇప్పటికే జీహెచ్ ఎంసీ పరిధిలో ఉన్న ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్, డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ డీఆర్ ఎఫ్ హైడ్రా చేతుల్లోకి వెళ్లిపోయింది.

సిబ్బంది అయితే ఇప్పటికీ జీహెచ్ ఎంసీ నుంచి జీతాలు తీసుకుంటూ హైడ్రాలో పనిచేస్తున్నారు.హైదరాబాద్‌లో వర్షం దంచికొడితే కాలనీలు, బస్తీలు నీటిలో మునిగిపోతున్నాయి. గంటల తరబడి వరద రోడ్లపై పారుతుంది.

ఇలాంటి సందర్భాల్లో హైడ్రా, జీహెచ్ ఎంసీ ఏ విధంగా కోఆర్డినేట్ చేసుకుంటాయనేది ప్రశ్నార్థకంగా మారింది. ఎమర్జెన్సీ పరిస్థితుల్లో హైడ్రా కమిషనర్ నేరుగాజీహెచ్ ఎంసీ అధికారులందరికీ బాస్‌గా వ్యవహరిస్తే తప్ప పనుల్లో వేగం పెరగదు.జీహెచ్ ఎంసీ కమిషనర్, జోనల్ కమిషన్, డిప్యూటీ కమిషన్ ఉండగా అదేలా సాధ్య పడుతుందనేదే డిస్కషన్ పాయింట్. ప్రభుత్వం ఆదేశిస్తే బల్దియాకు హైడ్రా కమిషనర్ ఇంకో బాస్‌గా ఉండటం పక్కా. మాన్సూన్ ఎమర్జెన్సీ వాహనాల టెండర్ ప్రక్రియలోజీహెచ్ ఎంసీ అధికారుల కక్కుర్తే హైడ్రా సూపర్ పవర్ గా మారేందుకు కారణమైందనే టాక్ నడుస్తోంది

.అయితే బల్దియాకు చెందిన ఒక్కొక్క అంశాన్ని హైడ్రాకు కట్టబెడుతూ..ఓఆర్ఆర్ వరకు ఉన్న లోకల్ బాడీలన్నీ హైడ్రా సూపర్ పవర్ కిందకు తీసుకెళ్తుందా అనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# ఎవరికి ఏ శాఖ... ఏంటో....

హైదరాబాద్, జూన్ 11, తెలంగాణ క్యాబినెట్ విస్తరణ నేపథ్యంలో శాఖల కేటాయింపు చర్చనీయాంశంగా మారింది. మంత్రుల శాఖల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజులు హస్తినలో మకాం వేసి పార్టీ అధిష్టానంతో చర్చలు జరిపారు. కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు సందర్భంగా పాత మంత్రుల శాఖల్లోనూ మార్పులు చేర్పులు చేయాలని చూస్తున్నారట. కేసీ వేణుగోపాల్, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అయిన సీఎం రేవంత్..కొత్త మంత్రులకు శాఖల కేటాయింపుతో పాటు పాత మంత్రుల శాఖల పనితీరుపై కూడా అధిష్టానంతో చర్చించారట.ఏడాదిన్నర క్రితం మంత్రులుగా బాధ్యతలు చేపట్టిన మంత్రుల్లో కొందరి పనితీరు సరిగ్గా లేదనే చర్చ జరిగిందట. సిట్టింగ్ మంత్రుల పనితీరు, అవినీతి ఆరోపణలపై ఆరా తీసిన రాహుల్ గాంధీ.. శాఖల మార్పులు, చేర్పులపై కీలక నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. నేరుగా రాహుల్ గాంధీ మంత్రుల ప్రోగ్రెస్ రిపోర్ట్, వాళ్ల మీద వచ్చిన అలిగేషన్స్ మీద ఫోకస్ పెట్టడంతో శాఖల పునః ప్రక్షాళన ఖాయమన్న టాక్ వినిపిస్తోంది. ఇక మరికొందరు మంత్రులకు రెండు, మూడు కీలకమైన శాఖలు కూడా ఉన్నాయి. వీటి విషయంలో సమీక్ష చేయాలని నిర్ణయించారట.ఇక సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర కూడా కొన్ని కీలక శాఖలున్నాయి. ముఖ్యమంత్రి దగ్గర హోంశాఖ, మున్సిపల్ అర్బన్ డెవలప్మెంట్, విద్యాశాఖ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, గనులశాఖ, స్పోర్ట్స్, యువజన సర్వీసులు, కార్మికశాఖ, న్యాయశాఖ, పశు సంవర్ధకశాఖలు ఉన్నాయి. వీటిలో విద్యాశాఖ విషయంలో సీఎం గతంలోనే క్లారిటీ ఇచ్చారు. విద్యాశాఖను పూర్తిగా తన దగ్గరే పెట్టుకొని ప్రక్షాళన చేస్తానని స్పష్టం చేశారు.ఇక మూసీ ప్రక్షాళన, ఆక్రమణల తొలగింపు కోసం ఏర్పాటు చేసిన హైడ్రా వంటి వాటినీ తానే పర్యవేక్షించాలని కూడా సీఎం అనుకుంటున్నారట. ఈ నేపథ్యంలో తన దగ్గరున్న మున్సిపల్ శాఖను కూడా సీఎం ఎవరికి ఇచ్చే అవకాశం లేదంటున్నారు. ఇక మిగతా శాఖలను కొత్త మంత్రులకు ఇచ్చే అవకాశం ఉంది.అలాగే పాత మంత్రుల దగ్గరున్న శాఖల్లో కూడా కోత విధించి కొత్త వారికి ఇస్తారని చెబుతున్నారు. ఈ క్రమంలో మంత్రులు శాఖల మార్పులు పెద్ద చర్చకు దారి తీసే అవకాశం ఉంది. సీయంతో పాటు డిప్యూటీ సీయం భట్టి, కీలక శాఖలు పర్యవేక్షిస్తున్న మంత్రులు ఉత్తమ్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోధర రాజనర్సింహల శాఖలు కూడా మారనున్నాయనే టాక్ నడుస్తోంది. అటు రెండు శాఖలను పర్యవేక్షిస్తున్న కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, జూపల్లి శాఖల్లోనూ మార్పులు తప్పవని తెలుస్తోంది.

మొత్తానికి మంత్రుల శాఖల కేటాయింపు తెలంగాణ పాలిటిక్స్‌లో ఆసక్తికరంగా మారింది. పాత మంత్రుల శాఖల్లో ఎవరెరికి కోతలు పడుతాయనేది.. కొత్త వారికి కేటాయించే శాఖలు ఏమిటనేది మరికొన్ని గంటల్లో తేలిపోనుంది. అయితే సీయం రేవంత్ తో రాహుల్, ఖర్గే, కేసీ వేణుగోపాల్ లు శాఖల్లో మార్పులు చేర్పులపై కీలక చర్చలు జరిపిన తర్వాత? మంత్రి ఉత్తమ్ ను డిల్లీకి అధిష్టానం పిలవడం ఆసక్తిరేపుతోంది. ఒకరిద్దరు మంత్రుల శాఖలు మినహా దాదాపు అందరి శాఖల్లోనూ మార్పులు తప్పకపోవచ్చని తెలుస్తోంది.

# అమ్మకానికి బీ కేటగిరి సీట్లు

హైదరాబాద్, జూన్ 11,తెలంగాణలో ఇంటర్ పూర్తి చేసి ఇంజినీరింగ్ ప్రవేశాల కోసం ఎదురుచూస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యామండలి గుడ్ న్యూస్ చెప్పింది. జులై మొదటి వారంలో ఎప్ సెట్/ఇంజినీరింగ్ కౌన్సిలింగ్ నిర్వహించనున్నట్లు హైయర్ ఎడ్యూకేషన్ చైర్మన్ బాలకిష్టారెడ్డి తెలిపారు. ఏఐసీటీయూ సూచనల మేరకు ఆగస్టు 14 నుంచి ఇంజినీరింగ్ క్లాసులు ప్రారంభం కావాల్సి ఉన్నందున జులైలో కౌన్సిలింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని భావిస్తున్నట్లు ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి చెప్పారు. జేఈఈ కౌన్సిలింగ్ కాకుండా రాష్ట్రంలో ఎప్ సెట్ కౌన్సిలింగ్ ప్రారంభించలేమని తెలిపారు.ఇంజినీరింగ్ చదవాలనుకునే విద్యార్థుల కోసం కౌన్సిలింగ్ పై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకంటున్నట్లు ఉన్నత విద్య మండలి చెప్పింది. టెలికాల్ సౌకర్యం ఎర్పాటు చేసి విద్యార్థుల అనుమానాలు నివృత్తి చేయనున్నట్లు చైర్మన వెల్లడించారు. అంతేకాకుండా రెండురోజుల పాటు మాక్ కౌన్సిలింగ్ కూడా నిర్వహించి ఎక్కడా విద్యార్థులకు వారి ర్యాంకుల ఆధారంగా సీటు దొరికే అవకాశం ఉందో అవగాహన కల్పిస్తామన్నారు.ఎప్ సెట్ రిజల్ట్స్ వచ్చినప్పటి నుంచే పలువురు విద్యార్థులు ఇంజినీరింగ్ సీట్ల కోసం ప్రైవేటు కాలేజీలకు క్యూ కట్టారు. బీ-కేటగిరి సీట్ల భర్తీ ప్రక్రియ కూడా ప్రారంభం కాలేదని.. ఉన్నత విద్యామండలి నోటిఫికేషన్ ఇచ్చే వరకు కూడా బీ-కేటగిరీ సీట్ల తీసుకొవద్దని పేరేంట్స్, స్టూడెంట్స్ కు హైయర్ ఎడ్యూకేషన్ సూచించింది. కానీ కొంతమంది సీట్లు దొరకవని లక్షలు పోసీ ముందే బుక్ చేసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చినా అథెంటింక్ ఇన్ఫర్మేషన్ కాకపోవడంతో చర్యలు తీసుకోలేని పరిస్థితి ఉందన్నారు. బీ-కేటగిరీ సీట్లపై ప్రభుత్వం నుంచి నిర్ణయం వెలువడాల్సి ఉందని చైర్మన్ బాలకిష్టా రెడ్డి చెప్పారు.నిబంధనలకు విరుద్ధంగా ఉన్న ఇన్ స్టిట్యూషన్స్ కు నోటీసులు; ఎలాంటి అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఇన్ స్టిట్యూట్ లు అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు అందాయని ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకిష్టా రెడ్డి తెలిపారు. ఫిర్యాదులు వచ్చిన నాలుగు విద్యాసంస్థలకు నోటీసులు జారీ చేసి జూన్ 13 నాటికి వివరణ ఇవ్వాలని కోరినట్లు ఆయన చెప్పారు. ఆ 4 ఇన్స్టిట్యూషన్స్ ల అనుమతులు, తరగతుల నిర్వహణ అర్హతపై వివరణ అడిగారు. డీమ్డ్ వర్శిటీలతో టైఅప్ అయ్యి ఇంజనీరింగ్ కోర్స్ లు అందిస్తామని విద్యార్థుల నుంచి ఫీజులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదు అందాయని.. సరైన వివరణ ఇవ్వకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని చైర్మన్ హెచ్చరించారు.




# రాజీవ్ వికాసం.. మరింత ఆలస్యం

మెదక్, జూన్ 11 నిరుద్యోగ యువతకు వివిధ రంగాల్లో పెట్టుబడిసాయం అందించే దిశగా ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. వ్యవసాయ రంగంతో పాటు చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటుతో యువత ఆర్థిక పురోగతి పొందేలా కార్యాచరణ చేసింది. అర్హులైన యువకుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. అనంతరం రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో లబ్దిదారులకు సాయం అందించాల్సి ఉండగా పలు ఆరోపణల నేపథ్యంలో కార్యక్రమం వాయిదా పడింది. జిల్లాలోని మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లోని ఆయా మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో మొత్తంగా సుమారు 65వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు తెలుస్తోంది. మెదక్ జిల్లాలో 20వేలకు పైగా, సంగారెడ్డి జిల్లాలో 25వేల వరకు, సిద్దిపేట జిల్లాలో మరో 20వేల వరకు దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. రాజీవ్ యువ వికాసంలో భాగంగా ఎస్టీ, ఎస్సీ బీసీ, మైనార్టీ సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు ఆహ్వానించగా ఆయా సామాజిక వర్గాల నుంచి దరఖాస్తులు పోటెత్తాయి. ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం యూనిట్ల పంపిణీని వాయిదా వేయడంతో ఆయా కేటగిరీలకు దరఖాస్తులు చేసు కున్న లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. మొదటగా ప్రభుత్వం దరఖాస్తుదారులకు మండల పరిషత్ కార్యాలయాల్లో ఇంటర్వ్యూలు నిర్వహించి, అర్హులైన వారికి యూనిట్ విలువ ప్రకారం అయిదు విడతల్లో అక్టోబర్ వరకు మంజూరు పత్రాలు ఇవ్వాలని సర్కారు నిర్ణయించింది.దీనిలో భాగంగా మొదటి విడతలో కేటగిరీ-1లో రూ.50 వేలు, కేటగిరీ-2 లో రూ.1లక్ష వరకు ఎంపికైన లబ్దిదారులకు జూన్ 9 వరకు మంజూరు పత్రాలు పంపిణీ చేసి 15 లోపు శిక్షణ ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే నెలాఖరులోపు రాయితీ విడుదల చేసి గ్రౌండింగ్ పూర్తి చేయాలని తొలుత భావించారు. కానీ ఈ పంపిణీ ప్రక్రియ వాయిదా పడటంతో లబ్దిదారులు తీవ్ర నిరాశకు లోనవుతున్నారు. అయితే ఈ నెల 5న జరిగిన మంత్రివర్గ సమావేశంలో సైతం స్పష్టమైన సంకేతాలు ప్రభుత్వం ఇవ్వలేక పోయింది. ఈ విషయంపై సంబంధిత అధికారులను అడగగా ప్రభుత్వం నుంచి తదుపరి వచ్చే మార్గదర్శకాల మేరకు నడుచుకుంటామని చెబుతున్నారు. ఉమ్మడి జిల్లాలో 1, 2 కేటగిరీల్లో వేలాది మంది దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో అర్హులైన వారిని గుర్తించి రాష్ట్ర ఆవిర్భావం రోజున లాంఛనంగా కార్యక్రమాన్ని ప్రారంభించాలని అధికారులు భావించారు. కానీ పెద్ద సంఖ్యలో దరఖాస్తులు రావడం, అర్హుల ఎంపికలో పొరపాట్లు జరిగాయనే ఆరోపణల నేపథ్యంలో పూర్తిస్థాయిలో పరిశీలన తర్వాతే లబ్దిదారుల జాబితాను ప్రకటించాలన్న డిమాండ్లు వ్యక్తమయ్యాయి. మరింత లోతుగా విచారణ చేసి నిజమైన లబ్దిదారులకు మాత్రమే సాయం అందించాలన్న వినతులతో జూన్ 2న ప్రారంభం కావాల్సిన కార్యక్రమం వాయిదా పడింది. తిరిగి ఈ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభమవుతుందో అనే విషయంపై స్పష్టత లేకపోవడంతో లబ్దిదారులు ఆందోళన చెందుతున్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల నిరసన




హైదరాబాద్ పదేళ్లు పరిపాలించిన బీఆర్ఎస్ గత ప్రభుత్వంలో తెలంగాణ ఉద్యమకారులకు ఎలాంటి న్యాయం జరగలేదని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల మహిళా వేదిక రాష్ట్ర అధ్యక్షురాలు కోతి మాధవిరెడ్డి ధ్వజమెత్తారు.

హైదరాబాద్ నాంపల్లి లోని గన్ పార్క్ వద్ద తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద పూలమాలవేసి నివాళు లర్పించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ఇచ్చిన హామీల మేరకు ఉద్యమకారులకు మోసం చేశారని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు గడుస్తున్నా మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రకారం రం ఉద్యమకారులను పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు.

రాహుల్, సోనియా గాంధీ ఇచ్చిన హామీలు మేరకే రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పి మొండి చేయి చూపించారని మండిపడ్డారు. నాటి తెలంగాణ ఉద్యమంలో మహిళల పాత్ర ఎంతో కీలకమని కొనియాడారు. ఇప్పటికైనా రేవంత్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఉద్యమకారులకు 250 గజాల స్థలాన్ని, అలాగే సంక్షేమ సంఘంను ఏర్పాటు చేయాలని కోరారు. లేని పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు

# భారీ బహిరంగసభకు సిద్ధం...

విజయవాడ, జూన్ 11సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ సభను నిర్వహించేందుకు ఉవ్విళ్లూరుతోంది కూటమి సర్కార్. గత అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రక విజయం సాధించి సంవత్సరం పూర్తవుతుండటంతో.. ఎంతో వినూత్నంగా సభను ప్లాన్ చేస్తోంది. సాధారణ వార్షికోత్సవ సభలా నేతల ప్రసంగాలకే పరిమితం కాకుండా అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభ వేడుకగా ఓ పెద్దపండుగలా మలచాలని ఏపీ సర్కార్ భావిస్తోంది. ఇప్పటికే వివిధ శాఖల కింద రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాజెక్టులు ప్రారంభించే ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఒక గ్రామం, నియోజకవర్గం కాకుండా, మొత్తం రాష్ట్రానికే అభివృద్ధి సంకేతాలు ప్రసరించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ విషయంలో ఇప్పటికే సంబంధిత అధికారులకు సీఎం కార్యాలయం స్పష్టమైన దిశానిర్దేశం చేసినట్లు తెలుస్తోంది.ప్రజల చైతన్యం, పాలకుల నిబద్ధత, ప్రభుత్వ కార్యక్రమాల సమన్వయంలాంటి అంశాలు జూన్ 12నాటి వేడుకను ప్రత్యేకంగా నిలుపనున్నాయని భావిస్తున్నారు కూటమి ప్రభుత్వ పెద్దలు. అంతేకాదు.. సంవత్సరకాలంలో ఏం చేశారో ప్రజలకు చెప్పనున్నారు. ఏడాది పాలనలో రూ.9.5 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకురావడం.. దాదాపు 8.5 లక్షల ఉద్యోగ అవకాశాల కల్పనను ఏపీ సర్కారు తన సామర్థ్యంగా ప్రదర్శించాలని యోచిస్తోంది. పాలన అంటే అభివృద్ధి అని ప్రజలకు గుర్తుచేసే ప్రయత్నంగా ఈ సంబరాలు ఉండబోతున్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి.

ఇక సభావేదికపై సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ వివరించనున్నారు. ఈ మేరకు కూటమి ఎమ్మెల్యేలతో చంద్రబాబు ఇప్పటికే సమావేశం నిర్వహించారు. అలాగే.. రాబోవు నాలుగేళ్లలో ఎలాంటి కార్యక్రమాలు చేయబోతున్నారు..! ప్రణాళికలు ఏంటి, నాలుగేళ్ల పాలన ఏ విధంగా కొనసాగనుంది అనే దానిపై చంద్రబాబు ఓ క్లారిటీ ఇవ్వనున్నారు.స్వర్ణాంధ్ర-2047 అంటూ ఇప్పటికే ఓ యాక్షన్ ప్లాన్‌తో ముందుకెళ్తోంది కూటమి ప్రభుత్వం. 175 నియోజకవర్గాల్లోనూ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ కార్యాలయాలను ప్రారంభించింది. అంతేకాదు.. ఓ టాస్క్‌ఫోర్స్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేసి, అభివృద్ధే అజెండాగా ముందుకు సాగుతోంది. ఆ స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్‌ను సుపరిపాలన-స్వర్ణాంధ్రప్రదేశ్ వేడుకలో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేస్తోంది కూటమి సర్కార్. మొత్తంగా.. రాష్ట్రంలోని మారుమూల గ్రామాలకు సైతం తెలిసేలా సభను నిర్వహించి విజయవంతం చేయాలని భావిస్తోంది

# అక్షరాలు దిద్దించిన దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ శిరివెళ్ల నాగ మల్లేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసానికి విశేష స్పందన.

సిరివెళ్ల మండల పరిధిోని కోటపాడు గ్రామంలో గల శ్రీ వీరభద్ర చెన్నకేశవ శివాలయంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం అత్యంత ఆధ్యాత్మిక వైభవంగా బుదవారం నాడు నిర్వహించారు.వేద పండితులు అర్చకులు గ్రామ పెద్దలు స్త్రీ శిశు సంక్షేమ శాఖ గ్రామీణ సిబ్బంది మహిళా పోలీసులు తదితరుల ఆధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి చిన్నారులు సుమారు 60 మంది హాజరయ్యారు.అభం శుభం తెలియని అక్షరాలు నేర్పించుకోవాలన్న సదుద్దేశంతో తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ చిన్నారులను సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి తీసుకొని వచ్చి ఆధ్యాత్మిక వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.

హిందూ ధర్మంతగ్గి నైతిక విలువలు అంతరించిపోతూ ఆధ్యాత్మికతను మరిచిపోతున్న నేటి సమాజంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారు నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను శిరివెళ్ల మండలం కోటపాడు గ్రామంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ మండల ధర్మ ప్రచారక్ అన్నెం నాగమల్లేశ్వర రెడ్డి నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమానికి విశేష స్పందన లభించింది.తమ చిన్నారులు విద్యాబుద్ధులు నేర్చుకొని ప్రయోజకులు కావాలని దేశం గర్వించదగ్గ పౌరులుగా ఎదగాలని జీవితాంతం మంచి తెలివితేటలతో జ్ఞానోదయంతో ఉత్తమ పౌరులుగా వర్ధిల్లాలని అర్చకులు ప్రసాద శర్మ ఆశీర్వదించారు.

సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో దానధర్మా చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో అన్నెం నాగమల్లేశ్వరరెడ్డి చిన్నారులకు పలకలు బలపాలు ఇతర విద్యా సామాగ్రి అందించి అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆంగ్ల మాద్యమంలో విద్యాబోధన జరూపుతూనప్పటికీ దేశ సంస్కృతి, సంప్రదాయాలను విద్యార్థులకు అందించడం అభినందనీయమన్నారు. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో చదువుల తల్లి సరస్వతీ దేవికి విశేష పూజా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిష్ గోపాల్, రామసుబ్బారెడ్డి, రమణ, సుబ్బరాయుడు స్వామి, అన్నెం సుధాకర్ రెడ్డి, అన్నెం నాగేశ్వర్ రెడ్డి, పూజారి ప్రసాద్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి

వనపర్తి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందుతుందని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి అన్నారు. ఈరోజు వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి మున్సిపాలిటీ మరియు వనపర్తి మండలం లబ్ధిదారులకు పట్టణంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి పాల్గొని ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు.×బి ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి మాట్లాడుతూ.గత పాలకులు పేద ప్రజల సమస్యలను పట్టించుకోలేదని ఈ ప్రజా పాలనలో పేద ప్రజల సమస్యలే పరిష్కారం దిశగా ముందుకు వెళుతుందని అన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పేద ప్రజలకు ఇల్లా పట్టాల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.ఇల్లు నిర్మించిన అనంతరం ఇందిరమ్మ ఇళ్లలోనే మీ ఆహ్వానం మేరకు మన ప్రభుత్వం ఇచ్చే సన్న బియ్యంతో మీ ఇంట్లోనే భోజనం చేసి వస్తానని హామీ ఇచ్చారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తానని పేద ప్రజలను మోసం చేశారు ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ ఇల్లు లేని ప్రతి బీద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందజేస్తామని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారులు ఇందిరమ్మ లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# ప్రమాదంలో స్వేచ్ఛా ప్రజాస్వామ్యం

**టి డబ్ల్యూ జె ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య**
**ప్రశ్నార్థకంగా మారిన జర్నలిస్టుల ఐక్యత**
**టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ**
**విజయవంతంగా ముగిసిన జిల్లా మూడవ మహాసభలు**

దేశంలో, రాష్ట్రంలో జర్నలిస్టుల స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందని, అందులోనూ జర్నలిస్టుల ఐక్యత ప్రశ్నార్థకంగా మారుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ కృష్ణ అన్నారు.

వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక టీఎన్జీవో సమావేశ భవనంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ జిల్లా మూడవ మహాసభలు అక్రిడిటేషన్ కమిటీ మెంబర్ అశోక్ అధ్యక్షతన మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య, తాటికొండ కృష్ణ మాట్లాడుతూ గత ఏపీడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోకపోవడంతో ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏర్పడిందని గుర్తు చేశారు. సంఘం ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు అక్రిడిటేషన్లు, హెల్త్ కార్డులు, జర్నలిస్టులకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాల కోసం ఎన్నో పోరాటాలు చేశామని తెలిపారు. గతంలో పనిచేసిన, ప్రస్తుతం కొనసాగుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పట్టించుకోకపోవడం దుర్మార్గమని, జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఎంతోమంది జర్నలిస్టులు పాతిక, 30 సంవత్సరాలకు పైగా పని చేసినా నేటికీ ఇందిరమ్మ ఇండ్లు గాని, ఇండ్ల స్థలాలు గాని కేటాయించకపోవడం అన్యాయమన్నారు. సామాన్యులకు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ ప్రభుత్వానికి అనుసంధానంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రత్యేక సంక్షేమ పథకాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత కొన్నేళ్లుగా జర్నలిస్టులపై అధికార, విపక్ష నాయకులు దాడులకు పాల్పడటం విచారకరమని తెలిపారు. ప్రజల సంక్షేమం కోరే జర్నలిస్టు మిత్రులు వారి కుటుంబాల యోగక్షేమాలను పట్టించుకోవాల్సిన అవసరం కూడా ఉందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమాన్ని ముందిండి నడిపించిన జర్నలిస్టులకు గత సీఎం కేసీఆర్ ఏమాత్రం న్యాయం చేయలేకపో యారని ఘాటుగా విమర్శించారు. జర్నలిస్టులంతా పారదర్శకంగా, నీతి నిజాయితీగా ప్రజా సమస్యలపై గలమెత్తుతూ సామాన్యులకు న్యాయం చేసే విధంగా కథనాలను ప్రచురించాలని ఈ సందర్భంగా సూచించారు. జర్నలిస్టులను ఆయా సంస్థలు గుర్తించి వార్త కథనాలు రాయించుకుంటూ ఇచ్చే గుర్తింపు కార్డులను అధికార యంత్రాంగం పరిగణలోకి తీసుకోవాలని తెలిపారు. అక్రిడేషన్ కార్డుల కాల పరిమితి అయిపోయినప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పొడిగించడం దారుణమని, ఇప్పటికైనా కొత్త అక్రిడిటేషన్ కార్డులను, రైల్వే పాసుల రాయితీని వెంటనే జర్నలిస్టులందరికీ ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో ఉన్న ప్రెస్ అకాడమీ జర్నలిస్టులను విచ్ఛిన్నం చేయకుండా, వివక్ష చూపకుండా ప్రతి జర్నలిస్టుకు శిక్షణ, నైపుణ్య తరగతులు నిర్వహించాలని వృత్తిపరమైన ఇబ్బందులు లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం వంటి సంక్షేమ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని అందుకోసం స్థానిక ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు బాధ్యత తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.

ఉమ్మడి జిల్లాలో ఎక్కడా లేని అక్రిడేషన్ కార్డుల కంటే వనపర్తి జిల్లాలో జర్నలిస్టుల సంఖ్య అధికంగా ఉందని, ఈ జర్నలిస్టులంతా ఐక్యమత్యంగా సమస్యలపై పోరాడి సాధించుకోవాలని గుర్తు చేశారు. గత 30 ఏళ్ల క్రితమే వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెబ్బేరు మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఏర్పడి ఐక్యంగా ఉండి దాదాపు 50 మంది విలేకరులు ఇండ్ల స్థలాలు, ఇండ్లను సాధించుకున్నారని, ఈ సందర్భంగా వారిని అభినందిస్తున్నామని తెలిపారు. సుదీర్ఘకాలంగా జర్నలిస్టుల సమస్యలు పెండింగ్లో ఉంటున్నాయని వాటిపైన ఐక్యంగా పోరాడేందుకు కనీసం వందమంది కలిసి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఉమ్మడిగా ఉంటూ ఐక్యంగా సమస్యల సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. ఈడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఉమ్మడి కార్యాచరణ రూపొందించుకొని కార్యాచరణ అమలు కోసం కలసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులు రామకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు మాణిక్ ప్రభు, రాష్ట్ర కమిటీ సభ్యులు పరిపూర్ణం, నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు రామచందర్, సీనియర్ జర్నలిస్టులు రమేష్, పూరి సురేష్ శెట్టి, పత్రికల విలేకరులు, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో నూతన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం

కోరుట్ల, పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో నూతనంగా నిర్మించిన తరగతి గదుల భవనం ప్రారంభోత్సవం విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి చేతుల మీదుగా జరిగింది.ముందుగా ఉదయం పాఠశాలలో గాయత్రి యజ్ఞ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాభారతీ దక్షిణ మధ్య క్షేత్ర సంఘటనా కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మన సంస్కృతి సంప్రదాయాలతో పాటు దేశభక్తి మిళితం చేసి విద్యాబోధన జరుగుతుందని ఇలాంటి శిశు మందిరం పాఠశాల లను ఎక్కడ ఉన్నా సమాజంలో అందరూ ఆదరించాలని, వాటి అభివృద్ధిలో అందరూ పాలుపంచుకోవాలని కోరారు.ఆనంతరం ప్రముఖ వ్యాపారవేత్త ఆదర్శ ఆటో మోటివ్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బూరుగు సత్యనారాయణ గౌడ్, మాట్లాడుతూ తను కూడా గతంలో కోరుట్ల శిశు మందిరం పాఠశాలలో చదివానని,పూర్వ విద్యార్థి గా తనవంతుగా సామాజిక బాధ్యతగా తను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి గాను భవన నిర్మాణం కొరకు 10 లక్షల రూపాయలు విరాళం ప్రకటించినట్లు ఆయన తెలిపారు.ఆనంతరం శ్రీ సరస్వతి విద్యాపీఠం ప్రాంత సంఘటనా కార్యదర్శి పతాకమూరి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ శిశు మందిరం పాఠశాల దిన దినాభివృద్ధి చెందడంలో పూర్వ విద్యార్థుల తోపాటు సమాజంలో ఎంతో మంది కృషి ఉందని వీటిని మరింత అభివృద్ధి చేయాలని, పిల్లలకు మంచి విద్యాబుద్ధులు నేర్పించాలని చెప్పారు.ఈ సంధర్భంగా పాఠశాల నూతన భవన నిర్మాణం కొసం ప్రముఖ వ్యాపారవేత్తలు కొత్త సురేష్,వనతడుపుల రవికుమార్,బండారు రాజేశ్వర్,రేగుంట రాజేంద్ర ప్రసాద్,ఇందూరి సత్యం లు నాలుగు లక్షల యాభై వేలు రూపాయలు విరాళంగా సమర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు వేముల ప్రభాకర్, ప్రముఖ న్యాయవాది బొడ్ల శ్రీనివాస్ , పూర్వ ప్రధానాచార్యులు బండారి కమలాకర్, పాఠశాల ప్రబంధ కారిణి, సమితి సభ్యులు డాక్టర్ వేముల రవికిరణ్, వడ్లకొండ రాజ గంగాధర్, చెట్పల్లి శంకర్, వనపర్తి చంద్ర మోహన్,ఎలిమిల్ల మనోజ్ కుమార్, అందె శివ ప్రసాద్,నీలి శ్రీనివాస్ ,ముదిగొండ రాజేశం, బీమనాతి రాజ గంగారాం, పిస్క రమేష్, కొండ బత్తిని అమర్ నాథ్, కొత్త సందీప్, తాటికొండ విశాల్, పుర ప్రముఖులు,పూర్వ ఆచార్యులు, విద్యార్థులు, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్,ఆచార్య బృందం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీజీఎస్ పనితీరు ఆదర్శప్రాయం
## హిమాచల్ ప్రదేశ్ ప్రధాన కార్యదర్శి కితాబు

అమరావతి: రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) పనితీరు ఆదర్శప్రాయంగా ఉందని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేనా కొనియాడారు. బుధవారం ఆయన సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ కేంద్రాన్ని సందర్శించారు. ఆర్టీజీఎస్ సీఈఓ ప్రఖర్ జైన్ ఆయనకు సాదర స్వాగతం పలికి ఆర్టీజీఎస్ పనిచేస్తున్న తీరు గురించి వివరించారు. విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనల నుంచి ఆర్టీజీఎస్ అనే వ్యవస్థ ఏర్పాటు అయిందన్నారు. దేశంలో ఇలాంటి వ్యవస్థను కలిగిన మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య ఒక చక్కటి వారధిలా ఆర్టీజీఎస్ పనిచేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాల అమలు తీరు, ప్రభుత్వ కార్యక్రమాల ఫలాలు ప్రజలకు ఎలాంటి అంతరాయం లేకుండా అందేలా ఆర్టీజీఎస్ ప్రభుత్వ శాఖలకు అందిస్తున్న సాంకేతిక తోడ్పాటు గురించి తెలియజేశారు. అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న డాటను అనుసంధానం చేసి ఒక పెద్ద డేటా లేక్‌ను ఆర్టీజీఎస రూపొందింస్తోందని, దీనివల్ల ప్రభుత్వ కార్యకలాపాలు సజావుగా సాగడానికి, రియల్ టైమ్ డేటా అందుబాటులో ఉంటుందన్నారు. అవేర్ విభాగం ద్వారా ప్రజలకు వాతావరణం గురించిన సమాచారాన్ని రియల్ టైమ్‌లో అందజేస్తున్నామన్నారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులను పరిష్కరించే తీరును రియల్ టైమ్‌లో తమ సంస్థ పర్యవేక్షిస్తోందని తెలిపారు.

# ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ప్రతి పేదవాడికి ఇల్లు నిర్మించి ఇవ్వడమే.

**తల తాకట్టు పెట్టిన అప్పులు తీర్చుకుంటూనే సంక్షేమ ఫలాల అమలు.**

**జిల్లాకు మరో వెయ్యి ఇండ్ల మంజూరు చేస్తామన్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టిక హారం అందించడమే ప్రభుత్వ లక్ష్యం.**

**అర్హులందరికీ దశలవారీగా ఇల్లు మంజూరు, త్వరితగతిన ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేయాలి. మంత్రి దనసరి అనసూయ సీతక్క.**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా బలం) జూన్ 11** : ఇందిరమ్మ రాజ్యమంటే రాష్ట్రంలోని ప్రతి పేదవారికి ఇల్లు నిర్మించడమే లక్ష్యం అని,
గత పాలకులు చేసిన అప్పులను తీర్చుకుంటునే తల తాకట్టు పెట్టయినా అప్పులను తీర్చుతూ సంక్షేమ ఫలాలను అమలు చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు.
ప్రతి పేద కుటుంబానికి గూడుతో పాటు పౌష్టిక హారం అందించడమే ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తున్నదని, అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.
బుధవారం ములుగు జిల్లా పర్యాటన లో భాగంగా జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో హెలికాప్టర్ ద్వారా చేరుకున్న రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్ లకు
భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్
రవి చందర్ తదితరులు పూల మొక్కలు అందజేసి సాదర స్వాగతం పలికారు.
అనంతరం ఇంచర్ల గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నిర్మాణ పనులను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి
శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు బలరాం నాయక్,
స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ డాక్టర్ శబరీష్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి
చందర్ లతో కలసి 23 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేయడమే కాకుండా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.
అనంతరం ఇంచర్ల ఎం. ఆర్. ఫంక్షన్ హాలు లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో జిల్లా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 22 వేల 500 కోట్ల రూపాయలతో 4 లక్షల 50 వేల ఇందిరమ్మ ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, గతంలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు పూర్తి చేసిందని అన్నారు. గత పది సంవత్సరాలుగా గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ లో నిర్మించి ఇస్తామని పేదలకు సాకులు చెప్పి 10 సంవత్సరాల కాలంలో కేవలం 93 వేల ఇండ్లకు టెండర్లను పిలిచి 60 వేల ఇండ్లను మాత్రమే పూర్తి చేసిందని, గత ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అందమైన బొమ్మలు చూపుతూ రెండుసార్లు ఓట్లను దండుకొని అధికారంలోకి వచ్చారని తెలిపారు. రాష్ట్రంలోని ఇందిరమ్మ ప్రభుత్వం సంవత్సర కాలంలోనే నాలుగున్నర లక్షల ఇండ్లను నిర్మించాలని లక్ష్యంతో ముందుకు సాగుతుందని, ములుగు నియోజకవర్గానికి
3 వేల ఇండ్లు మంజూరు కాగా ఐటీడీఏ కు మరో 1500 ఇండ్లు మంజూరయ్యాయని, తాను మరో వెయ్యి ఇండ్లను మంజూరు చేస్తున్నానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో విడతల వారీగా ఇండ్లను మంజూరు చేయడం జరుగుతుందని, మొదటి దశలో ఇండ్లు మంజూరు కాని వారు నిరాశ చెంద వద్దని సూచించారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు వెంటనే ఉచితంగా ఇసుక కోసం కూపన్లను అందజేయాలని రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అటవీ శాఖ అధికారులు సైతం ఇండ్ల నిర్మాణ పనులను అడ్డుకోవద్దని అన్నారు. ఇండ్ల నిర్మాణ పనులు చేపట్టిన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని పనుల పురోగతిని బట్టి ప్రతి సోమవారం చెక్కులను అందించడం జరుగుతుందని అన్నారు. రానున్న రోజులలో జరగనున్న ఎన్నికలలో ప్రజలు తమకు అండగా ఉండాలని కోరారు.
మంత్రి సీతక్క మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి పేదలకు డబల్ బెడ్ రూమ్ లు అందిస్తామని మోసం చేశారని, నేడు ఇందిరమ్మ ప్రభుత్వం ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడంతో దానిని ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు దృష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి పేదవాడికి
నీడని అందించడంతోపాటు కడుపునిండా తిండి తినడానికి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం, ఇచ్చిన హామీలన్నిటిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నామని వివరించారు. జిల్లాను పూర్తిస్థాయిలో పర్యాటక ప్రాంతంగా మార్చడానికి నిధులు కేటాయించడం జరిగిందని, 70 కోట్ల రూపాయలతో రామప్పలో పనులు చేపట్టడమే కాకుండా
30 కోట్ల రూపాయలతో ఐలాండ్ అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి మహిళ మహిళా సంఘాలలో చేరి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని పొంది పలు రకాల వ్యాపారాలు చేస్తూ ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఇక్కడి ప్రాంతంలోని మహిళలకు ఇతర ప్రాంతాలలో ఎంతో ప్రాచుర్యం పొందిన బొంగు చికెన్ పై శిక్షణ శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, పేదల గూర్చి ఆలోచించే ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని కోరారు.
భద్రాచలం శాసనసభ సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ మంత్రి అనసూయ సీతక్క ములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లడం ములుగు జిల్లాలోనే మా నియోజకవర్గంలోని రెండు మండలాలు కూడా జిల్లాతో పాటు అభివృద్ధి చెందుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇంతవరకు ఏ మంత్రి వెళ్ళని తెలంగాణ రాష్ట్రానికి మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లాలోని టేకులగూడెం అనే చిన్న ప్రాంతంలో కూడా స్వయంగా మంత్రుల ద్వారా ఇందిరమ్మ గృహాల శంకుస్థాపన జరగడం ప్రజల్లో ప్రభుత్వం పట్ల ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని అన్నారు.
గృహాలు అంటేనే ఇందిరమ్మ ప్రభుత్వమని ముఖ్యమంత్రి ఆశీస్సులతో ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంతో ఇక్కడి ప్రజలకు భూములకు పట్టాలు లేకపోవడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని అదే విధంగా కనీస అవసరాలు కూడు గుడ్డ నీరు అందించాలని దీనిలో భాగంగానే ప్రతి పేదవాడికి కడుపునిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం కూడా చేపట్టామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని , త్రాగునీటికి కోసం కష్టపడి ఏజెన్సీ ప్రజలను దృష్టిలో ఉంచుకొని కేవలం నూట నలభై గృహాలు ఉన్న చిన్న గ్రామానికి కూడా ప్రత్యేక వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేసి ఆ గ్రామానికి నీరు అందించిన ఈ ఘనత రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికే దక్కుతుందన్నారు. తాను కూడా ఇందిరమ్మ గృహంలోనే విద్యను అభ్యసించానని , అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ప్రతి పేదవారకి ఇందిరమ్మ గృహాలు అందుతున్నాయని తెలిపారు. భద్రాచలం నియోజకవర్గలో 4500 గృహాలు మంజూరు అయ్యాయని ప్రతి పేదవాడికి పక్కా గృహం ఉండాలని ఉద్దేశంతో మరో అదనంగా 1000 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసిందని రాబోయే కాలంలో ప్రజలు మళ్ళీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని అన్నారు.
జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ మెడికల్ కాలేజ్ మంజూరు, ఆయిల్ ఫాం ఫ్యాక్టరీ మంజూరు చేయడం, వీటితో పాటుగా ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం లో భాగంగా ములుగు జిల్లాకు అత్యధికంగా ఇందిరమ్మ గృహాలు మంజూరు చేసిన మంత్రి సీతక్కకు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జిల్లా ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ములుగు జిల్లాకు దాదాపు 4,900 వరకు ఇందిరమ్మ గృహాలు మంజూరు అయ్యాయని , జిల్లాలోని ప్రతి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి మంజూరు ఇవ్వడం జరిగిందని, ఎలాంటి అవకతవకలకు చోటు లేకుండా ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రజల ముందు ఉంచామని కలెక్టర్ వివరించారు. 720 ఇందిరమ్మ గృహాలను పైలెట్ గ్రామాలలో నిర్మాణం మొదలు పెట్టామని, వాటిలో 613 గృహాలకు గ్రౌండింగ్ కూడా పూర్తయిందని, 400 గృహాలు బేస్మెంట్ స్టేజ్ పూర్తయిందని , వాటిలో 300 గృహాలకు బేస్మెంట్ బిల్ లక్ష రూపాయలు కూడా అందించడం జరిగిందని పేర్కొన్నారు.
చాలామంది లబ్ధిదారులకు ఇందిరమ్మ గృహాల విషయంలో అనేక సందేహాలు ఉన్నాయని వాటి నివృత్తి కోసం గ్రామాలలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని ముఖ్యంగా బిల్లుల విషయంలో ఆందోళన కూడా ఉండేదని మొదటి విడతలో బేస్మెంట్ లక్ష రూపాయల బిల్ మంజూరు అవడంతో లబ్ధిదారులు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.
ఇందిరమ్మ గృహాల విషయంలో జిల్లా యంత్రాంగం అత్యంత ప్రతిష్టాత్మకంగా పనిచేయడం జరుగుతుందని ప్రభుత్వం రూపొందించిన విధివిధానాలను పాటిస్తూ లబ్ధిదారుల విషయంలో అర్హతల మేరకే ఎంపిక చేశామని చెప్పారు. లబ్ధిదారులకు కేవలం మూడు లేదా నాలుగు నెలల లోపే గృహ నిర్మాణం పూర్తవుతుందని, ఐదు లక్షల రూపాయల లోపు గృహ నిర్మాణం ఏ విధంగా చేయాలి అనే అంశాలపై కూడా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.
అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రులు అందచేశారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మహేందర్ జి, సంపత్ రావు, ఆర్డీవో వెంకటేష్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు



ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం రాఘవపట్నం గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలగడ్డ అనే చిన్న గ్రామానికి చెందిన ఇందిరమ్మ గృహ లబ్ధిదారురాలు పోలే బోయిన ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ గృహాల పథకంలో భాగంగా మాకు ఇల్లు మంజూరు చేసినందుకు మంత్రి సీతక్క, హౌసింగ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మా గ్రామంలోని పేదవారిని గుర్తించి మాకు 97 ఇండ్లను మంజూరు చేశారని, మా ఆత్మీయ మంత్రి సీతక్క చేతుల మీదుగానే భూమి పూజ చేయడం మా గ్రామ ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని బేస్మెంట్ వరకు పూర్తి ఐనా ఇండ్ల యజమానులకు లక్ష రూపాయలు బిల్లు కూడా రావడం జరిగిందని అన్నారు. పక్కా గృహం ప్రతి ఒక్క పేదవాడికి ఒక కలగా ఉంటుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం హయాంలో ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇల్లు అందించడం మాకెంతో సంతోషంగా ఉందన్నారు. మేము గ్రామాలలో ఉంటూ చిన్న చిన్న



కూలి పనులకు వెళ్తూ జీవనం కొనసాగిస్తామని మా పూరి గుడిసెలు గాలి వాన బీభత్సానికి చింద్రంగా మారేవని ఎన్నో అవస్థలు పడ్డామని కానీ రాష్ట్ర ప్రభుత్వం అందించే ఇందిరమ్మ పక్కా గృహం ద్వారా మా సమస్యలు తీరిపోయాయని ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

## ఆటోనగర్ ను పరిశుభ్రంగా ఉంచండి.
## కమిషనర్ ఎన్.మౌర్య

ఆటోనగర్ లోని వాహనాలు మరమ్మత్తులు చేసే ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య దుకాణదారులను ఆదేశించారు. బుధవారం ఉదయం ఆటోనగర్ లోని వాహనాలు మరమ్మత్తులు నిర్వహించే ప్రాంతాలను నగరపాలక సంస్థ, ఐలా అధికారులతో కమిషనర్ పరిశీలించారు. పలు చోట్ల ఎక్కడపడితే టైర్లు, వాహనాల విడి భాగాలు పడేసి అపరిశుభ్రంగా ఉండడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ప్రధాన ప్రాంతం అయిన ఆటో నగర్ అపరిశుభ్రంగా ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేసినా, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాల్లోని దుకాణదారులకు అపరాధ రుసుము విధించాలని అధికారులను ఆదేశించారు. చెత్త కాల్చడం వంటివి చేయకుండా చూడాలని అన్నారు. ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలను తొలగించాలని అన్నారు. స్థానికులు, దుకాణదారుల కోరిక మేరకు డ్రైనేజీ కాలువలు నిర్మాణం, రోడ్ల ఏర్పాటుకు పరిశీలన చేస్తామని అన్నారు. కమిషనర్ వెంట ఐలా కమిషనర్ రాంబాబు, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ యువ అన్వేష్, ఏసీపీ బాలాజీ, డి.ఈ.లు రమణ,శిల్ప తదితరులు ఉన్నారు.

## ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 11 :** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ పత్తిపల్లి మరియు ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ మదనపల్లి సెంటర్లలో తనఖీ ని నిర్వహించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే సిబ్బందిపై శాఖా పరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయని సిబ్బందికి తెలిపారు. వర్షాకాలంలో వచ్చే మలేరియా డెంగ్యూ వ్యాధుల నియంత్రణలో ఆరోగ్య సిబ్బంది ముఖ్యపాత్ర పోషించాలని గ్రామపంచాయతీ సిబ్బందితో సమన్వయపరచుకొని మురికి కాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని నీటి గుంటలలో నీరు నిలువ ఉన్నట్లయితే వాటిలో ఆయిల్ బాల్ వేయాలని, త్రాగు నీటిని క్లోరినేషన్ చేయాలని, మురికి కాలువలపై టీనోపాస్ను స్ప్రే చెయ్యాలని సిబ్బందికి తెలియజేశారు అటు తర్వాత సిబ్బందితో గ్రామంలో ఇంటింటి సందర్శన కావించి లార్వా కంటైనర్లను తొలగించారు. శుక్రవారం లే కాకుండా ప్రతిరోజు గృహ సందర్శన చేసి లార్వాలను తొలగించాలని ఆశా కార్యకర్తలకు సూచించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లలో మూడు నెలల మందుల నిల్వలు ఉండేటట్లు చూసుకోవాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని పర్యవేక్షించి సకాలంలో షెడ్యూల్ ప్రకారము చిన్నపిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేయించే బాధ్యత ఆశా కార్యకర్తలేదని ఒకరోజు ముందస్తు టీకాలు వేయించుకునే పిల్లల డు లిస్టును తయారు చేసుకోవాలని టీకాలు వేసే కేంద్రాన్ని తెలియజేసి టీకాలు వేయించుకునేటట్లు చూడాలని ఆశ కార్యకర్తలకు మరియు ఆరోగ్య కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెమో సంపత్ ఆయుష్మాన్ ఆరోగ్యం మందిర్ హెల్త్ ప్రొవైడర్స్ రవళి దీప్తి ఆరోగ్య కార్యకర్తలు ఉపేంద్ర కల్పనా భాస్కర్ మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయములో రాష్ట్రీయ బాల స్వస్తియా కార్యక్రమం లో పనిచేసే డాక్టర్లకు ఫార్మసి ఆఫీసర్లకు సమీక్ష సమావేశాన్ని నిర్వహించి , వారిని ఉద్దేశించి మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధులను నియంత్రణలో ఆరోగ్య శిబిరాలు నిర్వహణ పాఠశాల ఆశ్రమ ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలల్లో వైద్య శిబిరాలతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పోషకాహారం ప్రాముఖ్యత విద్యార్థులు విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రాలలోని పిల్లల ఐస్క్రీం ఈనెల లోపు పూర్తి చేయాలని రాష్ట్ర కిషోర స్వస్థ్య కార్యక్రమం కార్యక్రమంలోని 11 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలకు ఆరోగ్య సమస్యల గుర్తింపు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లాఉప ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విపిన్ కుమార్ ఆర్ బి ఎస్ కే జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ రణధీర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు ఆర్ బి ఎస్ కే వైద్యాధికారులు మరియు ఫార్మసీ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## పాఠశాల పారిశుధ్య సహాయకులకు శిక్షణ తరగతులు

కోరుట్ల, :పట్టణంలోనిజిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో మండల స్థాయి ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ప్రధానోపాధ్యాయులకు, తోపాటు పాఠశాల పారిశుధ్య సహాయకులకు (స్కావేంజర్) శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి గంగుల నరేశం హాజరై మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు,బాల ,బాలికల మూత్రశాలలు,తరగతి గదులు,చెట్లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు.ఆనంతరం అల్లమయ్య గుట్ట ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యులు డాక్టర్. అనిల్ మాట్లాడుతూ వర్ష కాలం దృష్ట్యా వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, కాబట్టి నీటి నిల్వలు పాఠశాల ఆవరణలో ఉండకుండా చూడాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.ఆనందరావు,ఎ.శ్రీనివాస్,నల్ల భూమయ్య,సీహెచ్.కృష్ణ మోహన్ రావు,ఆర్.పి శ్రావణ్ ,సిఆర్పీలు పి.గంగాధర్,జ్యోతి,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రాజన్న కోడెలను పక్కదారి పట్టిస్తే చర్యలు తీసుకుంటాం. కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

## వ్యవసాయ అవసరాలకు మాత్రమే కోడెలను వినియోగించాలి.

## తిప్పాపూర్ గోశాలలో 200 జతల కోడెల పంపిణీ.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** గోశాలలో పంపిణీ చేసే కోడెలను పక్కదారి పట్టిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని, కోడెలను వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తెలిపారు.

బుధవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి సంబంధించిన తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల కోసం దరఖాస్తు చేసుకున్న రైతుల వివరాలను పరిశీలించి, అర్హులైన రైతులకు 190 జతల కోడెలను 380 జీవాలను అధికారులు రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోశాల నుంచి పంపిణీ చేసే కోడెలను కేవలం వ్యవసాయ అవసరాలకు మాత్రమే ఉపయోగించాలని స్పష్టం చేశారు. వాటిని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కోడెల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, కోడెలను పొందిన రైతులు వాటి సంరక్షణ బాధ్యతను పక్కగా చూడాలని సూచించారు. వాటిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి సంరక్షించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, గోశాల కమిటీ సభ్యులు రాధా కిషన్ రెడ్డి, పశు వైద్యాధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదికి మంత్రి పదవికి ఇవ్వాలి. వేములవాడ మున్నూరు కాపు సంఘం డిమాండ్.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** మున్నూరు కాపు సామాజిక వర్గం నుండి వేములవాడ శాసనసభ్యులుగా ఎన్నికైన ఆది శ్రీనివాస్ కు మంత్రివర్గంలో చోటు ఇవ్వాలని వేములవాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తులు అధికంగా ఉన్నారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆది శ్రీనివాస్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆలోచన చేసి మంత్రివర్గంలో చోటు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుకా రమేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్తులను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ఆయన ధ్వజమెత్తారు. దేశానికి అన్నం పెట్టే కాపు కులస్తుల నుండి ఆది శ్రీనివాస్ ఎన్నికైనప్పటికీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తింపు ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్ గౌరవాధ్యక్షులు నామాల పోశెట్టి, బింగి శ్రీనివాస్, వారాల దేవయ్య, ఉపాధ్యక్షులు నామాల రాజేశం, మర్రిపల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, కోశాధికారి రామతీర్థం వెంకటేష్, ఇప్ప పూల వినోద్, నామాల శేఖర్, శ్రీధర్, మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్, చిలుక దేవరాజ్, బింగి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలి.



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాబలం) జూన్ 11 : అంగన్వాడీ కేంద్రాలు పిల్లలతో కళకళలాడాలని, ఎలాంటి ఒత్తిడిలేని ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న అమ్మ మాట – అంగన్వాడీ బాట ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని

బుధవారం ములుగు %×జణూ% ప్రాజెక్టు పరిధిలోని వెంకటాపూర్ మండలంలోని నల్లగుంట గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రం లో జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారి తుల రవి అధ్యక్షతన నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., తో కలసి జిల్లాలో అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమంను ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ సామాన్యుడికి విద్య అందని ద్రాక్షలా ఉండకూడదని, రాష్ట్రం లో 3 సం.లు నిండిన ప్రతీ బిడ్డ ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలనే గొప్ప లక్ష్యం తో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇట్టి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, అందులో భాగంగానే ఈ రోజు ఈ "అమ్మ మాట – అంగన్వాడీ బాట" కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని అన్నారు.

చదువంటే బరువులు మోసే యంత్రాల్లా పిల్లలను మార్చడం కాదని, బాధ్యత కల్గిన పౌరులుగా ఎదిగేలా వారిని తీర్చిదిద్దడమని అన్నారు. నేటి సమాజంలో చదువుల పేరు మీద పిల్లలపై ఎన్నో విధాలుగా ఒత్తిడి పెరుగుతుందని, దాని కారణంగా వారు ఎన్నో ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులకు దూరంగా పిల్లకు ఆహ్లాదకరం గా ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

తల్లి ఒడిలో నుండి అంగన్వాడీ బడి లోకి వస్తున్న పిల్లలందరికీ నాణ్యం విద్యను అందించడం కోసం అదే తల్లి ప్రేమతో వారికి సరైన విద్యా బుద్ధులు నేర్పేలా అంగన్వాడీ టీచర్లకు ఇదివరకే ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగిందని, అంగన్వాడీ కేంద్రాలన్నీ ప్రీ స్కూల్స్ గా పని చేస్తాయని, ఈ ప్రీ స్కూల్స్ లలో పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లేని ఆట పాటలతో కూడిన విద్యాభ్యాసం, నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని రాష్ట్రం లో మొదటిసారిగా అంగన్వాడీ కేంద్రాల్లో ఎగ్ బిర్యానీ ని ఈ రోజు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. తద్వారా పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఎదుగుతారని ఆశా భావం వ్యక్తం చేశారు.

అనంతరం అంగన్వాడీ టీచర్లతో మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సంక్షేమానికి మన ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందులో భాగంగానే అంగన్వాడీ టీచర్లు, ఆయాల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ని పెంచడం జరిగిందని అన్నారు. నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు, లబ్ధిదారులు తీసుకుంటున్న సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు పంపించి నాణ్యమైన సరుకులను మాత్రమే పొందాలని, వాటినే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. అమ్మ మాట – అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ తల్లితండ్రులు 3 నుండి 5 సం.లోపు వయస్సున్న తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించి వారు పూర్వ ప్రాథమిక విద్యను పొందేలా చూడాలని జిల్లాలోని

తల్లి తండ్రులకు పిలుపునిచ్చారు.

అనంతరం నల్లగుంట అంగన్వాడీ కేంద్రం లో కొత్తగా ప్రీస్కూల్ (పూర్వ ప్రాథమిక విద్య) లో చేరిన చిన్నారులకు మంత్రి , జిల్లా కలెక్టర్, అధికార యంత్రాంగం తో కలిసి అక్షరాభ్యాసం చేయించారు.

అదేవిధంగా 5 సం.లు వయస్సు నిండి ప్రాథమిక పాఠశాలకు ప్రమోట్ అయిన పిల్లలు ప్రత్యేక వస్త్రధారణలో రాగా వారికి మంత్రి సర్టిఫికెట్లు ప్రధానం చేసి "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించారు.

అనంతరం జూన్ 12న ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ తో కలిసి ఆవిష్కరించారు. ములుగు జిల్లాను బాలకార్మికులు లేని జిల్లా గా తీర్చిదిద్దాలని సిబ్బందికి సూచించారు.

అనంతరం మంత్రి సీతక్క, కలెక్టర్ పిల్లతో

ఈ కార్యక్రమంలో ఆర్ జె డి ఝాన్సీ లక్ష్మీ, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, సి డి పి ఓ లు, శిరీష, ప్రేమలత, విజయ , జిల్లా బాలల పరిరక్షణ అధికారి (DCPO) J. ఓంకార్, జిల్లాలోని వివిధ ICDS ప్రాజెక్టుల పరిధిలోని సూపర్వైజర్లు, DWO కార్యాలయం, DCPU, CHL, dŸÏ & DHEW ల సిబ్బంది, ములుగు ICDS ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ప్రీ స్కూల్ లో చేరిన పిల్లల తల్లితండ్రులు, గ్రామస్థులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించండి

## కేంద్ర పౌర విమానయాన శాఖకు సీఎం చంద్రబాబు సూచన

## విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవనం డిజైన్లు విభిన్నంగా ఉండాలి

## విజయవాడ విమానాశ్రయ పనుల పురోగతిపై సీఎం చంద్రబాబు సమీక్ష

## నిర్దేశిత గడువులోగా టెర్మినల్ భవనం పూర్తి చేయాలని ఆదేశం



అమరావతి, జూన్ 11 : విశాఖలో సివిల్ ఏవియేషన్ యూనివర్సిటీ ఏర్పాటు పరిశీలించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు సూచించారు. విజయవాడ, విశాఖ సహా రాష్ట్రంలోని వివిధ విమానాశ్రయాల నుంచి దేశంలోని వివిధ నగరాలకు, అంతర్జాతీయ నగరాలకు కనెక్టివిటీ విషయంలోనూ శ్రద్ధ పెట్టాలని సీఎం సూచించారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ భవనాల నిర్మాణ పురోగతిపై బుధవారం సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షకు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు, ఆ శాఖ ఉన్నతాధికారులు, ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా చైర్మన్ వర్చువల్‌గా హాజరయ్యారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా, విభిన్నంగా ఉండాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. సమీక్షలో ఆయన ఈ అంశాలపై ఎయిర్ పోర్టు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టెర్మినల్ బిల్డింగ్ నిర్మాణం, జాతీయ రహదారిని అనుసంధానించేలా ర్యాంప్ నిర్మాణం తదితర అంశాలపై ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలిచ్చారు. టెర్మినల్ భవనం ఎలివేషన్, డిపార్చర్, అరైవల్ బ్లాక్ లు, ప్రయాణికుల లాంజ్‌లు ఇలా వేర్వేరు ప్రాంతాల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా డిజైన్లు ఉండాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మన సంప్రదాయ నృత్యకళ కూచిపూడి, కొండపల్లి బొమ్మలు, అమరావతి చిహ్నాలు, లేపాక్షి కళాకృతులతో డిజైన్లు రూపొందించాల్సిందిగా సీఎం చెప్పారు. మరోవైపు రాష్ట్రంలో కడప, రాజమహేంద్రవరం టెర్మినల్ భవన నిర్మాణాలకు సంబంధించిన పురోగతిని కూడా కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు సీఎంకు వివరించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం జిల్లా పలాస విమానాశ్రయాల టెక్నికల్ ఫీజిబిలిటి రిపోర్టు పై పనిచేస్తున్నామని తెలిపారు. అమరావతిలో విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూ పరిశీలన జరుగుతోందని.. దీనికి సంబంధించి రైట్స్ బృందం త్వరలో నివేదిక ఇస్తుందని కేంద్ర మంత్రి సీఎంకు వివరించారు. ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ పూర్తి చేస్తే రెండేళ్లలో ప్రాజెక్టును చేపడతామని రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ, విశాఖ విమానాశ్రయాల నుంచి 40 శాతం మేర ఆపరేషన్స్ పెరిగాయని వివరించారు. విజయవాడ , తిరుపతి, రాజమహేంద్రవరం, కర్నూలు విమానాశ్రయాల నుంచి దేశీయంగా వివిధ నగరాలకు కనెక్టివిటి పెంచేందుకు ఆపరేటర్లు ముందుకు వస్తున్నారని తెలిపారు. ట్రూజెట్ సంస్థ విశాఖ నుంచి వివిధ ప్రాంతాలకు అక్టోబరు నుంచి సర్వీసులు నడిపేందుకు ముందుకు వచ్చిందన్నారు. మరోవైపు విజయవాడ– సింగపూర్, తిరుపతి – మస్కట్ ల మధ్య కూడా త్వరలోనే ఫ్లైట్ సర్వీసు కూడా మొదలు కానున్నట్టు కేంద్ర మంత్రి వివరించారు. సెప్టెంబరు తర్వాత సీ ప్లేన్ ఆపరేషన్స్ కూడా ప్రారంభమవుతాయన్నారు. ఖతార్ ఏవియేషన్ ఫండ్... భోగాపురం విమానాశ్రయం వద్ద పెట్టుబడులకు ఆసక్తి కనపరుస్తోందని తెలిపారు.

# గాలి జనార్ధనరెడ్డికి ఊరట



హైదరాబాద్, జూన్ 11 గాలి జనార్ధన్‌రెడ్డికి తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు విధించిన శిక్షను తెలంగాణ హైకోర్టు నిలుపుదల చేసింది. అంతేకాకుండా గాలి జనార్ధన్‌రెడ్డికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెండు రూ.10 లక్షల షూరిటీలు సమర్పించాలని ఆదేశించింది. దీంతోపాటు భారతదేశం విడిచి ఎక్కడికీ వెళ్లిపోవడానికి వీలు లేదని.. పాస్ పోర్ట్ సరెండర్ చేయాలని గాలి జనార్ధన్‌రెడ్డికి హైకోర్టు ఆదేశించింది. కాగా.. సీబీఐ కేసు కూడా కొట్టి వేయాలంటూ గాలి జనార్ధన్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసు విచారణ పూర్తి అయ్యేంత వరకు సీబీఐ కోర్టు తీర్పుపై సస్పెన్షన్ విధించకపోతే తన నియోజకవర్గానికి ఎన్నికల నోటిఫికేషన్ వస్తుందని గాలి జనార్ధన్‌రెడ్డి తరపున న్యాయవాది వాదనలు వినిపించారు. సీబీఐ కోర్టు తీర్పు రాగనే జనార్ధన్‌రెడ్డిపై ఎమ్మెల్యేగా అనర్హత పడింది. బళ్లారి నుంచి ఆయన ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ అంశాన్ని కూడా ఆయన హైకోర్టు దృష్టికి తెచ్చారు. ఈ పిటిషన్ ను బుధవారం విచారించిన హైకోర్టు.. గాలి జనార్ధన్ రెడ్డి బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలిచ్చింది.దేశవ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టించిన ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టు 15 ఏళ్ల సుదీర్ఘ విచారణ అనంతరం మార్చి 6 తుది తీర్పు ఇచ్చింది. ఓఎంసీ ఆక్రమణలు, అక్రమ మైనింగ్‌పై 2009లో అప్పటి ఏపీ ప్రభుత్వ విజ్ఞప్తి మేరకు కేంద్రం ప్రభుత్వం సీబీఐ విచారణకు ఆదేశించింది. ఆతర్వాత సుదీర్ఘ విచారణ జరగగా.. సీబీఐ కోర్టు ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. గాలి జనార్ధన్‌రెడ్డితోపాటు బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్‌గా ఉన్న వీడీ రాజగోపాల్‌ను కూడా దోషులుగా ప్రకటిస్తూ.. శిక్షలు ఖరారు చేసింది. వీరికి 7 ఏళ్ల జైలు శిక్ష విధించింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంలను నిర్దోషిలుగా ప్రకటించింది. దీంతో గాలి జనార్ధన్ రెడ్డిని అరెస్టు చేసిన అధికారులు చర్లపల్లి జైలుకు తరలించారు. తాజాగా.. హైకోర్టు శిక్షను నిలుపుదల చేసి.. బెయిల్ మంజూరు చేయడంతో.. గాలి జనార్ధన్ రెడ్డి జైలు నుంచి విడుదల కానున్నారు.

# భారీగా పెరుగుతున్న కరోనా కేసులు

హైదరాబాద్, జూన్ 11 దేశంలో మరోసారి అడుగుపెట్టిన కరోనా రక్కసి.. అంతకంతకూ విజృంభిస్తోంది. పదులు, వందలుగా ఉన్న కేసులు.. ఇప్పుడు వేలకువేలుగా పెరిగిపోవడం చూస్తుంటే మళ్లీ పాతరోజులొస్తాయా అన్న భయాందోళన వ్యక్తమవుతోంది. భారతదేశంలో గత కొన్ని రోజులుగా కోవిడ్–19 కేసులు క్రమంగా పెరుగుతూనే ఉన్నాయి.. గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కేసులు నమోదయ్యాయి.. దీంతో యాక్టివ్ కేసుల సంఖ్య సంఖ్య 7,121 కు పెరిగిందని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ బుధవారం తెలిపింది. దీంతో పాటు కరోనావైరస్ తో ఆరుగురు మరణించారు. అధికారిక డేటా ప్రకారం.. మహారాష్ట్రలో ఒకటి, కేరళలో 3, కర్ణాటకలో 2 మరణాలు సంభవించాయి. జనవరి నుంచి 74 మంది మరణించారు.కేరళలో తాజాగా 170 కొత్త కోవిడ్ కేసులు నమోదయ్యాయి.. దీనితో రాష్ట్రంలో యాక్టివ్ కేసుల సంఖ్య 2,223 కు చేరుకుంది.. గుజరాత్‌లో 114 కేసులు నమోదు కాగా.. యాక్టివ్ కేసుల సంఖ్య 1,223 కి పెరిగింది. కర్ణాటకలో 100 కొత్త కేసులు నమోదై.. యాక్టివ్ కేసుల సంఖ్య 459కి పెరిగింది. గత 24 గంటల్లో ఢిల్లీలో 66 కేసులు నమోదయ్యాయని, నగరంలో మొత్తం కేసుల సంఖ్య 757 కు చేరుకుందని ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. ఏపీలో 72 కేసులు యాక్టివ్ గా ఉన్నాయి.. ఎలాంటి కేసులు నమోదు కాలేదు.. తెలంగాణలో ఒక కేసు నమోదు కాగా.. 11 యాక్టివ్ కేసులు ఉన్నాయి..కేరళలో కోవిడ్–19 కారణంగా 87 ఏళ్ల మహిళ, ఇద్దరు పురుషులు (69, 78) మరణించారు.. వీరందరూ ఇతర వ్యాధులతో పోరాడుతున్నారు. కర్ణాటకలో అధిక రక్తపోటు, టైప్ 2 డయాబెటిస్ ఉన్న 51 ఏళ్ల మహిళ, అధిక రక్తపోటు ఉన్న 79 ఏళ్ల వ్యక్తి ఇన్ఫెక్షన్ల కారణంగా మరణించారు. మహారాష్ట్రలో, కోవిడ్ కారణంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, కడుపు

# బి.ఆర్.కే భవన్ కు తరలిన బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ నాయకులు.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 11 జూన్ 2025**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి.ఆర్.ఎస్ పార్టీ అదినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కాళేశ్వరం పి.సి ఘోష్ కమిషన్ విచారణకు హాజరు కావడానికి సెక్రటేరియట్ ఎదురుగ గల %దీ=ఖ% భవన్ (బూర్గుల రామకృష్ణ రావు భవన్) సందర్భముగా రాజేంద్రనగర్ బి.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి యువ నాయకుడు కార్తీక్ రెడ్డి ఆదేశానుసారం బుధవారం రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ కుటుంబ సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకురాళ్ళు, పార్టీ అభిమానులు, కార్యకర్త లందరు కలసి కట్టుగా కాళేశ్వరం ప్రాజెక్టు యొక్క విశిష్టతను తెలియ జేసే ప్ల కార్డులను చేత బూని తండోప తండాలుగా తరలి వెళ్ళినారు.

## బస్సు పాస్ ల చార్జీలు తక్షణమే తగ్గించాలి ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు డిమాండ్



జియాగూడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ప్రజా ఏక్తా పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నర్సింగ్ రావు ఉలుకుందాకర్, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, బస్ పాస్ చార్జీలు పెంచిన విషయం తెలిసిందే బస్ పాస్ చార్జీలు తగ్గించకపోతే బస్ భవన్ ముందు,పార్టీ నాయకులతో కలిసి ధర్నా చేస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు, కార్యక్రమంలో శ్రేయాంశ్ చంద్ర , రాకేష్, కే నాగేష్, డి ఆకాష్, జియాగూడ మహిళా నాయకురాలు లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

# భవానిమాత సేవాలాల్ మహారాజ్ 20వ వార్షికోత్సవ జాతర మహోత్సవాలు





**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 11 ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా, అందోల్ నియోజకవర్గం లోని ఉమ్మడి పుల్కల్ మండల పరిధిలో గల బొమ్మ రెడ్డి గూడెంలో (11 6 2025) బుధవారం బొమ్మ రెడ్డి గూడెం, గ్రామం లో గల భవాని మాత, సేవాలాల్ మహారాజ్ ఆలయంలో, గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి, శ్రీ సంత్ తపస్వి,రామ్ రావు మహారాజ్, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం, మరియు బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం, శ్రీ జగదాంబ భవాని మాత, శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్, 20 వ,జాతర వార్షికోత్సవ మహోత్సవాలు, సంత్ తపస్వి రామ్ రావు ఆశీస్సులతో, ప్రతి ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని, భవానిమాత సేవలాల్ మహారాజ్, జాతరను, ఈరోజు బుధవారం ఘనంగా నిర్వహిస్తున్నారు, గిరిజనులు కొలిచే అమ్మ ఆరాధ్య దైవం శ్రీ జగదాంబ భవాని మాత, గిరిజనులలో చైతన్యం రగిలి నిరక్షరాశులను అక్షరాస్యులుగా మార్చి, మద్యానికి దూరంగా ఉండాలని, బంజారాల సమాజ అభివృద్ధికి కృషి చేసి, బంజారాలను చైతన్యపరిచి, దశ దిశ చూపి, హైందవ ధర్మం గొప్పతనం విశిష్టతను, తెలియజేసిన బంజారాల మార్గదర్శి,మతమార్పిడులు అరికట్టడం, క్షేత్ర ధర్మాన్ని రక్షించడం, బంజారాలను భక్తి మార్గంలో నడిపించిన శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్, ఎక్కడ గిరిజనులు ఉంటారో అక్కడ ఆలయాలు ఉంటాయని, ఆలయాలు ఉన్నచోట, ఏటా ఇద్దరికీ కలిపి జాతరలు నిర్వహించడం బంజారాలకు ఆనవాయితీ, 20 ఏళ్ల నుంచి తండాలో భవాని మాత ఆలయం చుట్టూ, రాళ్లతో నిర్మించిన గోడ లోపల ఉండేది, 2003లో గిరిజనులు ఆలయం నిర్మించుకోవాలని తలంపుతో, దేవాదయ శాఖ నుంచి, 16 లక్షలు, అప్పటి కార్మిక శాఖ మంత్రి బాబు మోహన్ మంజూరు చేయించారు, ఎవరికీ పనులు ఇవ్వకుండా, గిరిజనులే తాము స్వయంగా వచ్చిన నిధులతో, ఐదు మీటర్ల ఎత్తులో భవాని మాత, సేవాలాల్ మహారాజ్, ఆలయాలను నిర్మించుకున్నారు, అప్పటినుంచి ఏటా జాతర నిర్వహించుకుంటున్నారు, భవాని మాత,సేవాలాల్ మహారాజ్, జాతరను రెండు రోజులు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి నిర్వాహకులు తెలిపారు, ఈరోజు బుధవారం 11వ తేదీ నాడు, పౌర దేవి పీఠాధిపతి బాబు సింగ్ మహారాజ్, ఎమ్మెల్సీ కరకములచే అమ్మవారికి క్షీరాభిషేకం, నూతన వస్త్రాలంకరణ, సేవాలాల్ మహారాజ్ కు, అభిషేకం నూతన వస్త్రాలంకరణ, రామ్ రావు మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన, హెూమం, పూజ, జండా ఆవిష్కరణ, అన్న ప్రసాద కార్యక్రమం, ఏరువాక మిటో పోలి జోగ్, పూజ భజన కార్యక్రమాలు, 12 గురువారం, గిరిజన సాంప్రదాయాలతో, బోగు బండారు నిర్వహిస్తామనీ, గిరిజన సాంప్రదాయ పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు, మహిళల బోనాలు ఊరేగింపు, బక్ర పూజ, మహ బోగ్ బండారు నిర్వహిస్తామని తెలిపారు..

## ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

కర్నూలు ఆస్పరిలో ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు రవి డిమాండ్ చేశారుబుధవారం వారి ఏర్పాటు చేసుకున్న ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ఆస్పరిలో విజేత స్కూల్ నారాయణ ప్రైమ్ స్కూల్ నోబుల్ స్కూల్ విద్యోత స్కూల్ ముందస్తు అడ్మిషన్ చేస్తూ తల్లిదండ్రులు మాయమాటలు చెప్పి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని అటువంటి పాఠశాలలపై వెంటనే ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వారి పాఠశాలల యొక్క కరపత్రాలతో ప్రతి గ్రామంలో తిరుగుతూ ముందస్తు అడ్మిషన్ చేయడం సరి కాదన్నారు ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని నాయకులు శ్రీకాంత్ నవీన్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## సిఎస్ తో భేటీ అయిన హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేన

అమరావతి,11 జూన్: హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రబోధ్ సక్సేన బుధవారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయ్యారు.ఈసందర్భంగా ఇరువురు సిఎస్ లు పలు అంశాలకు సంబంధించి చర్చించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్థికశాఖ అదనపు కార్యదర్శి జె.నివాస్ పాల్గొన్నారు.

# మీసేవ కేంద్రాల్లో అధిక రెట్లు వసూలు చేయవద్దు అందోల్ జోగిపేట తహసిల్దార్ తెన్ మోలి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి (జూన్ 11 ప్రజాబలం )**సంగారెడ్డి జిల్లా జోగిపేట, మీసేవ కేంద్రాల్లో అధిక రేట్లు వసూలు చేయవద్దని, తహసిల్దార్ తెన్ మోలి, మీసేవ కేంద్రాల ఆపరేటర్లకు సూచించారు,మంగళవారం తన కార్యాలయంలో మీసేవ కేంద్రాల ఆపరేటర్లతో సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, మీ సేవ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలకు, ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం డబ్బులు వసూలు చేయాలని, అధిక రేట్లు వసూలు చేసినట్లు ఫిర్యాదు వచ్చిన, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు, తప్పనిసరిగా సైన్ బోర్డ్స్ సిటిజన్ చార్ట్ ఏర్పాటు చేయాలన్నారు,

# ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కలిసి తెలంగాణా ఉద్యోగులు



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఉద్యోగుల దీర్ఘ కాలిక సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని క్యాబినెట్ సబ్కమిటీ మరియు ఆఫీసర్స్ సబ్ కమిటీ లను నియమించి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి నందుకు బుధవారంనాడు TGEJAC సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాస్ రావు ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని కలిసి తెలంగాణా ఉద్యోగుల పక్షాన ధన్యవాదములు తెలిపినారు. ఉద్యోగులకు సంబంధించి క్యాబినెట్ లో తీసుకున్న నిర్ణయాలపై ఉత్తర్వులు వెంటనే ఇవ్వాలని కోరగా సానుకూలంగా స్పందించారు.



ఈ కార్యక్రమములో TGO ప్రధాన కార్యదర్శి ఏనుగుల సత్యనారాయణ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ రామారావు, లక్ష్మణ్ గౌడ్ , మోహన్, శ్రీరామ్ రెడ్డి, షౌకత్, శ్రీరామ్, సత్తయ్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందించిన టీపీసీసీ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్ యాదవ్



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** 2010 లో గన్ఫౌండ్రి డివిజన్ పుల్ బాగ్ లో అప్పటి మంత్రి ముఖేష్ గౌడ్ 608 ఇళ్లు పేదలకు కేటాయించారు దాంట్లో 579 మందికి మంజూరు పత్రాలను అందించారు..

మంజూరూ పత్రాలు అందించిన పేదలకు కబ్జాలకు గురి కాకుండా ఎలాంటి అన్యాయం జరగకుండా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని లబ్ధిదారులతో కలిసి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన శ్రీకాంత్ యాదవ్ సానుకూలంగా స్పందించిన కలెక్టర్ 2 నెలలలో తమ సమస్య పరిష్కరిస్తానని హామీ

# బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కలిసిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:** బుధవారంనాడు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులకు తోడ్పడాలని కోరిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో 126 డివిజన్ అధ్యక్షులు గణేష్, ఎన్ఎంసీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ అంజాద్ పాల్గొన్నారు.

# నూతన ఎ . ఎమ్ . ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ ప్రజాబలం ప్రతినిధి:**బుధవారంనాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం125 డివిజన్ గాజులరామారం పరిధిలో పీపీ నగర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సయ్యద్ రషీద్ కుమారుడు సయ్యద్ ఇమ్రాన్ నూతనంగా ఏర్పాటు చేసుకున్న ఎ . ఎమ్ . ఎస్ హై స్కూల్ ను ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి . ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మ రెడ్డి, జై రామ్, శ్రీ లక్ష్మి వెంకటేశ్వరా స్వామి ఆలయ చైర్మన్ నరేందర్ రెడ్డి, డైరెక్టర్ బుచ్చి రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఎం. డి లాయక్, గణేష్ మరియు గఫ్ఫార్, అజయ్, అమీర్ అలీ పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వసతులు కల్పించాలి: కమిషనర్ ఆర్.వి.కర్ణన్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి జూన్11:** భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా పూర్తి స్థాయిలో వసతులు కల్పించాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ అధికారులను ఆదేశించారు. బోనాలు, మొహరం పండుగల సందర్భంగా బుధవారం ఆయన డబీర్ పుర, లాల్ దర్వాజ ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లను పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పూర్తిస్థాయిలో వసతులు కల్పించాలని తెలిపారు. శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జోనల్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు. భక్తులు కూడా పరిశుభ్రతను పాటించాలని, వ్యర్థాలు నిర్దేశించిన ప్రదేశాలలో పారవేయాలని కమిషనర్ భక్తులను కోరారు.

కమీషనర్ వెంట జోనల్ కమీషనర్ వెంకన్న డి సి ఏ ఎం అండ్ హెచ్ ఓ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభం... డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి...!!!



**ఉప్పల్ ప్రజాబలం ప్రతినిధి:**హైదరాబాద్: ముందస్తు వర్షాకాల శానిటేషన్ ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమం తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయం వద్ద ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి మరియు టిటియుసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై శుభారంభం చేశారు.

డిప్యూటీ మేయర్ శానిటేషన్ వాహనాలకు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, “వర్షాకాలంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటానికి శానిటేషన్ కార్యక్రమాలు అత్యవసరం. మురికి నీరు నిలువకుండా చూడటం, దోమల నివారణ చర్యలు చేపట్టటం వంటి కీలక పనులు ఈ ప్రత్యేక డ్రైవ్ లో భాగం” అని పేర్కొన్నారు.

అదేవిధంగా, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ మోతే శోభన్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రతి పౌరుడు తన పరిసరాలను శుభ్రంగా ఉంచడం ద్వారా సామాజిక ఆరోగ్యానికి తోడ్పడాలి. మురుగు నీరు నిలువకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలి” అని సూచించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జిహెచ్ఎంసి అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పట్టణంలో విలీన ప్రాంతాలను అభివృద్ధిలో ముందు ఉంచుతాం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్





**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రజాబలం ప్రతినిధి జూన్ 11** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 100 రోజుల ప్రత్యేక ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కొత్తగా విలీనమైన ధర్మారం, రామన్నపల్లి, కొత్తపల్లి ప్రాంతాలతో పాటు అయ్యప్ప టెంపుల్ ఏరియా, జర్నలిస్టుల కాలనీ, మారుతీనగర్ ఏరియా ప్రాంతాలలో డ్రైనేజ్, పారిశుధ్య పనులను సర్వే చేయించి, ఆ చోట్ల అవసరమయ్యే రోడ్లు, డ్రైనేజ్ ఎస్టిమేట్ వేయించి సీడీఏంఏ దృష్టిలో పెట్టి నిధుల మంజూరు అయిన వెంటనే పనులు చేపించి పట్టణ అభివృద్ధికి పాటుపడుతామని తెలిపారు. మారుతీనగర్ సమీపంలో రోడ్లపై బుషలు, ముళ్ళ కంపల వల్ల డ్రైనేజ్ వాటర్ పోకుండా అడ్డుపడుతున్నాయని, బుధవారం జేసీబీ సహాయంతో వాటిని తీసివేసి నీరు సాఫీగా వెళ్ళే విధంగా చేసినట్లు ఆయన తెలిపారు. ఆస్తి పన్నులో, 5శాతం రిబేట్ లో మొదటి స్థానంలో నిలిచిన జమ్మికుంట పట్టణ ప్రజలకు వార్డులలో మౌలిక సదుపాయాలు సమకూర్చే విధంగా చూస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**శ్రీ రేణుకా ఎల్లమ్మ, శ్రీ నల్ల పోచమ్మ, శ్రీ ముత్యాలమ్మ దేవాలయం సి.కె. మూర్తి,ఆలయ చైర్మన్ ఆధ్వర్యంలో న్యూ ఉస్మాన్ గంజ్ సంగారెడ్డి ట్రాన్స్‌పోర్ట్ దగ్గర, అన్నప్రసాదం కార్యక్రమంలో బుధవారం నాడు మధ్యాహ్నం 12:30 గంటలకు బస్తీ వాసులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గోన్నారు.

# రుద్రంగి-2 అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడి బడిబాట కార్యక్రమం. ఐసిడిఎస్ సూపర్వైజర్ మమతా ఆధ్వర్యంలో ర్యాలీ కార్యక్రమం.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, రుద్రంగి,( ప్రజాబలం ),** అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా రుద్రంగి గ్రామ పరిధిలో భాగంగా, రుద్రంగి-2 అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మమత మాట్లాడుతూ మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలని తెలియజేశారు. అంగన్వాడి యొక్క సేవలను ఉపయోగించుకోవాలని అదేవిధంగా పిల్లల యొక్క ఐదు రకాల అభివృద్ధిలో అనగా శారీరక, మానసిక, సామాజిక, భావోద్వేగా, సృజనాత్మకత మరియు భాషాభివృద్ధులు జరుగుతాయని తెలియజేశారు. అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రత్యక్షంగా అనుభవాల ద్వారా పిల్లలు నేర్చుకుంటారని తెలియజేశారు. అదేవిధంగా పిల్లలకు పోషకాహారంతో కూడిన భోజనం మరియు ఫ్రీ స్కూల్ బుక్స్ ఇవ్వబడతాయి, యూనిఫామ్స్ కూడా ఇవ్వబడతాయని తెలియజేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో భాగంగా పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. రుద్రంగి మండలంలోని వివిధ గ్రామాలలో కూడా అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ మంజుల, జ్యోతి, శారద, అనసూయ, కవిత, సరిత, పద్మ నీల, వసంత, సునీత మరియు ప్రైమరీ స్కూల్ టీచర్స్ శ్యామల భార్గవి, పిల్లల తల్లులు పాల్గొనడం జరిగింది.

# భార్య వివాహేతర సంబంధం, భర్త ఆత్మహత్య.



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, బోయినపల్లి, ( ప్రజాబలం ),** నువ్వు నాకు వద్దు, చచ్చిపో అన్న భార్య మాటలతో అవమానంగా భావించి, మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్న భర్త.

బోయినపల్లి మండలం తడగొండ గ్రామంలో హరీష్(36) కు కరీంనగర్ జిల్లా బద్దిపల్లి గ్రామానికి చెందిన కావేరితో 2014 సంవత్సరంలో వివాహం జరగగా వీరికి కూతురు ఒక కుమారుడు ఉన్నారు.

హరీష్ ఉపాధి కోసం దుబాయ్ వెళ్ళగా అతడి భార్య వివాహేతర సంబంధం పెట్టుకోగా, ఇట్టి విషయంలో ఫోన్లో భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది.

దీంతో ఈనెల 8వ తేదీన హరీష్ దుబాయ్ నుంచి తడగొండకు వచ్చిన క్రమంలో నువ్వు నాకు వద్దు చచ్చిపో, నేను రక్షణ్ తోనే ఉంటా అని భర్తతో తేల్చి చెప్పిన కావేరి. దీంతో మనస్థాపన చెంది బయటకు వెళ్లి వస్తానని చెప్పి ఓ వ్యవసాయ బావిలో పడి ఆత్మహత్య చేసుకున్న భర్త హరీష్. హరీష్ తల్లి ఫిర్యాదు మేరకు కావేరి, రక్షణ్ పై కేసు నమోదు చేసిన బోయినపల్లి పోలీసులు.

# అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూన్ 11**ఇల్లందకుంట మండలం మల్యాల గ్రామంలో అంగన్వాడీ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడీ బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ జ్యోతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రానికి పిల్లలను పంపిస్తే పిల్లలకు పోషకాహారం అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇంగ్లీష్ బోధన అందిస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాధ్యాయనీలు సుజాత, లీల, పరమేశ్వరి, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారుల, కళాకారుల హామీలను పరిష్కరించాలని రాజన్నకు పూజలు.





**వేములవాడ టౌన్,( ప్రజాబలం ), తేదీ:-11-06-2025** బుధవారం రోజున తెలంగాణ ఉద్యమకారుల ఫోరం టీ యు ఎఫ్ కళాకారుల విభాగం పక్షాన దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ సన్నిధిలో ప్రత్యేక పూజలు చేసి కోడమొక్కులను చెల్లించడం జరిగింది. తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. ఉద్యమకారుల, ఉద్యమ కళాకారులకు ఇచ్చిన హామీల అంశాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు కల్పించాలని కోరుతూ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి మొక్కులు ఉద్యమకారులు చెల్లించనైనది అని అన్నారు. కళాకారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి రేవంత్ రెడ్డి కళా బంధువుగా మారాలని, ఈనెల 14,15 తేదీలలో జరుగు మహా చండీయాగం, కరీంనగర్ తపాలా లక్ష్మీనరసింహస్వామి ఆలయమునకు 33 జిల్లాల కళాకారులు, ప్రతినిధులు అందరు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బోర్డు రాములు, ఉద్యమ కళాకారుల జిల్లా ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, డాన్స్ మాస్టర్ గంగా శ్రీకాంత్, కళాకారులు మిద్దె వినీత్, వెదిరే రవి, మామిండ్ల సత్తయ్య, ఎర్ర రవిరాజు, బండ రాయమల్లు, వివిధ మండలాల అధ్యక్షులు పాల్గొన్నారు.

## రాజన్న క్షేత్రంలో బ్రాహ్మణుల వసతి గృహం ఏర్పాటు సంతోషకరం. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

## రాజన్న ఆలయ అభివృద్ధిలో నా సొంత ఎజెండా అంటూ ఏమీ లేదు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి కొలువై ఉన్న వేములవాడ పట్టణంలో శంకరమఠం వెనుక భాగంలో వేములవాడ అనువంశిక అర్చక ట్రస్ట్, బ్రాహ్మణ నిత్యాన్న సత్రం ఆధ్వర్యంలో అభినవ విద్య తీర్థ సదనం నిర్మాణానికి ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజన్న క్షేత్రంలో సామాజిక సేవలో బ్రాహ్మణుల కోసం ఒక వసతిగృహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. బ్రాహ్మణ వసతి గృహ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం తరఫున 10 లక్షల రూపాయలు మంజూరు చేస్తున్నానని ఆయన తెలిపారు. రాజన్న ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం కోసం అనేకమంది వివిధ కులాల వారిగా సత్రాలు నిర్మాణం చేసుకోవడం జరుగుతుందన్నరు.

రాజన్న ఆలయ అభివృద్ధిలో నా సొంత ఎజెండా అంటూ ఏమీ లేదని తెలిపారు. అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రాజన్న ఆలయ అభివృద్ధికి 150 కోట్ల రూపాయల కేటాయించడం జరిగిందన్నారు. రాజన్న ఆలయంలో పదివేల మంది వచ్చిన భోజనం చేసే విధంగా అధునాతన అన్నదాన సత్రం నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు. ఆలయ అభివృద్ధిపై త్వరలోనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అందరికీ వివరించడం జరుగుతుందని తెలిపారు. గతంలో రెండు సార్లు రాజన్న ఆలయ చైర్మన్ గా పని చేయడం, రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను అన్నారు.



రాజన్న ఆలయంలో అడుగు పెట్టగానే ఒక ఆధ్యాత్మిక వాతావరణం ఏర్పడేలా ఆలయ అభివృద్ధి నీ తీర్చిదిద్దుతామన్నారు. రాజకీయాలకతీతంగా అందరం కలిసి జట్టుగా రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, నామాల లక్ష్మీ రాజం, రామతీర్థపు రాజు, గడ్డం నరసయ్య, రేగుల మల్లికార్జున్, డాక్టర్ మధు రాధా కిషన్, ఈశ్వర గారి నరహరి శర్మ, బుడంగారి మహేష్, పురాణం రాము, మామిడిపల్లి వెంకటేశం, గర్వకుర్తి వెంకటేశం, చంద్రగిరి శరత్, గోపన్న గారి చందు, నమిలికొండ ఉమేష్, మధు రఘునందన్, బ్రాహ్మణ సంఘం నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఫుట్పాట్ ఆక్రమించుకొని టీ స్టాల్ డబ్బాను కిరాయికి ఇచ్చి రోజుకు 1500 కిరాయి వసులు

హైదరాబాద్ జూన్ 11 ;నల్లకుంటలో రైల్వే ట్రాక్ పక్కకు కమాన్ దగ్గర ఫుట్ పాత్ మీద టీ స్టాల్ పెట్టి కిరాయికి ఇచ్చినాడు ఆ పక్కకు ఉన్న ఇంటి ఓనర్ అక్షరాల రోజుకు 1500 రూపాయలు అంటే నెలకు 45000 కిరాయి తీసుకుంటున్నాడు ఈ టీ స్టాల్ అతని దగ్గర దారుణంగా కిరాయి వాసులు చేస్తున్నాడని శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి ఏ సుదర్శన్ ఆరోపించారు. ఏదో ఒక 200. 300 తీసుకుంటున్నాడు అంటే సరే పోనీలే పేదవాడు బతుకుతున్నాడు కదా అనుకుంటాం కానీ మరి ఇంత దారుణంగా దోచుకోవడము ఇంటి ఓనరు ఇది కరెక్ట్ కాదు ఏం చేస్తున్నారు జిహెచ్ఎంసి వాళ్లు ఫుట్పాట్ ఆక్రమించుకొని కిరాయికి ఇచ్చుకుంటే చోద్యం చూస్తున్నారా ఏది ఏమైనా కూడా ఆ ఫుట్పాత్ మీద ఉన్న టీ స్టాల్ డబ్బాను తీసివేయాలని ఏ సుదర్శన్ డిమాండ్ చేసారు.ఫుట్ పత్ కబ్జా చేసి ఈ విధంగా చేయడం ఓనర్ పై వెంటనే చర్య తీసుకోవాల్సిందిగా జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని ఆయన తెలిపారు.

# నిరుపేదలకు పక్కా ఇందిరమ్మ ఇళ్లు అదనపు కలెక్టరు రాధికాగుప్తా



**మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా ప్రజాబలం మండలం జూన్ 11:**ప్రభుత్వ భూములలో ఉంటున్న నిరుపేదలకు పక్కా ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇచ్చేందుకు గాను ప్రభుత్వ భూములలో స్లమ్స్ ను గుర్తించి నివేదికలు సమర్పించాలని జిల్లా అదనపు కలెక్టరు రాధికాగుప్తా తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశానికి అదనపు కలెక్టరు హాజరై మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో ఉన్న మురికివాడలలో ఉన్న ఇళ్లను ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద వాటిని తిరిగి నిర్మించేందుకుగాను స్థలాలను గుర్తించేందుకు తహాసీల్దార్లను, మున్సిపల్ కమీషనర్లు సమన్వయంతో పనిచేసి నివేదిక సమర్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద శిథిలావస్థలో, ఇరుకుగా ఉన్న ఇళ్లును పునరాభివృద్ధి చేసేందుకు గాను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ప్రతి మున్సిపాలిటిలలో వార్డులలో ఉన్న స్లమ్ ఏరియాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములలో మురికివాడలలో ఉన్న ఇళ్లను గుర్తించి, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఆ కుటుంబాల సమ్మతితో నివేదికలు తయారు చేసి ఈ నెల 13వ తేదిలోగా నివేదికలు అందించాలని తెలిపారు. సర్వేలో, ప్రజలను ఒప్పించడంలో స్థానిక నాయకులను భాగస్వాములను చేయాలన్నారు. భవిష్యత్తులో అన్ని మురికివాడల నివాసితులకు అన్ని సౌకర్యాలతో పాటు గౌరవప్రదమైన గృహాలను అందించడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ఈ సమావేశంలో మేడ్చల్ హౌజింగ్ ఈఈ రమణమూర్తి, తహాసీల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

### తనిఖీ చేసిన కేంద్ర బృందం అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ & టెక్నికల్ టీమ్ ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, జూన్ 11: (ప్రజాబలం ప్రతినిధి)** జిల్లాలో సాగు, తాగు నీటి సరఫరా వివరాలు వివరించిన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ కేంద్ర అధికారులతో కలిసి ప్రధానమంత్రి కృషి సంచాన్ యోజన, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టుల పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.మన జిల్లాలో పీ.ఎం.కే.ఎస్.వై క్రింద చేపట్టిన వివిధ ప్రాజెక్టు పనుల పురోగతి వివరాలు, మిషన్ భగీరథ, జల్ జీవన్ మిషన్ ప్రాజెక్టు వివరాలను రెండు రోజుల గ్రౌండ్ ఇన్స్పెక్షన్ పర్యటన నిమిత్తం విచ్చేసిన కేంద్ర అధికారులు సెంథిల్ రాజన్ జాయింట్ సెక్రెటరీ , టెక్నికల్ టీం లకుపవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, పాత ప్రాజెక్టుల చివరి ఆయకట్టు పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపట్టిందని కలెక్టర్ తెలిపారు. ఎస్సారెస్పీ ప్రాజెక్టు నుంచి ఇందిరమ్మ ఫ్లడ్ ఫ్లో కెనాల్ ద్వారా సిరిసిల్ల జిల్లాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు 85 శాతం ఆయకట్టు సృష్టించడం జరిగిందని అన్నారు. 333 కిలో మీటర్ల డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ నిర్మించాల్సి ఉండగా 280 కిలో మీటర్ల పనులు పూర్తి చేశామని అన్నారు.2008 రేట్ల ప్రకారం కాంట్రాక్టు ఉన్నందున పనులు చేపట్టెందుకు గుత్తేదార్లు ఆసక్తి చూపడం లేదని అన్నారు. పెండింగ్ ఉన్న 99 హెక్టార్ల భూ సేకరణ పూర్తి చేసేందుకు, పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు.ఎస్సారెస్పీ ప్రాజెక్టు తర్వాత జిల్లాలో రెండవ పంట కూడా వరి అధికంగా పండు తుందని, తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వమే మద్దతు ధర చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నందున రైతుకు పెద్ద ఎత్తున లబ్ధి చేకూరిందని అన్నారు.డిసెంబర్ 2026 నాటికి ఈ ప్రాజెక్ట చివరి ఆయకట్టు పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని, భూ సేకరణ, పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్ పనులకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ కోరారు.కాళేశ్వరం ప్రాజెక్టు క్రింద ప్యాకేజీ 9 క్రింద మిడ్ మానేరు రిజర్వాయర్ నుంచి టన్నెల్ , లిఫ్ట్ ద్వారా మలక్ పేట్ రిజర్వాయర్ నింపుతామని, వీటి కాల్వల క్రింద ఎల్లారెడిపేట, మరో 2 మండలాల సాగు నీరు అందుతుందని, ఇక్కడ పెండింగ్ డిస్ట్రిబ్యూషన్ కేనాల్స్ పనులకు కూడా కేంద్ర ప్రభుత్వం సహకారం అందించాలని అన్నారు.



సమావేశం పిదప జిల్లా కలెక్టర్, కేంద్ర అధికారుల బృందంతో కలిసి మిషన్ భగీరథ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్, నీటి పారుదల ప్రాజెక్టులు క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు

అనంతరం మిషన్ భగీరథ అధికారులతో జిల్లాలోని ముస్తాబాద్ మండలం కొండాపూర్, మోర్రాయిపల్లి గ్రామాలలో నీటి ట్యాంకులు, గ్రిడ్ ద్వారా నీటిని సరఫరా చేసే విధానాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మిషన్ భగీరథ అధికారులు నీటి సరఫరా విధానాన్ని క్లుప్తంగా వారికి వివరించారు. నీటి సరఫరా వివరాలు నమోదు చేసే రిజిస్టర్లను పరిశీలించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి, నీటి పారుదల శాఖ ఇంజనీర్లు , మిషన్ భగీరథ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com